PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA—Regd. No. H/HD 231—Licenced to post without prepayment - హైదరాబాద్ - సోమవారం - 18-8-1986 - సంపుటం: 73 - సంచిక 135 - పుటలు: 8 - వెల: 70 పైసలు - ★ HYDERABAD EDITION



ధవళేశ్వరం బరాజ్ రక్షణకు పోలవరం నిర్మాణమే శరణ్యం

కేంద్ర బృందానికి ఎన్. టి. ఆర్. స్పష్టీకరణ

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, ఆగస్టు 17

గోదావరి వరదలవల్ల వచ్చే నష్టాన్ని భవిష్యత్‌లో నివారించడానికి, ధవళేశ్వరం బరాజ్‌ను కాపాడుకోడానికి పోలవరం ప్రాజెక్టు నిర్మించవలసిన అవశ్యకతను కేంద్ర బృందానికి నొక్కి చెప్పినట్లు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు తెలియజేశారు.

భారీవర్షాలు, వరదల వల్ల ఏర్పడిన పరిస్థితి చూసేందుకు వచ్చిన కేంద్ర అధికారుల బృంద సభ్యులను ఈ ఉదయం విమానాశ్రయంలో కలుసుకొని పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాధాన్యతను వివరించి, ఆ ప్రాజెక్టుకు వెంటనే ఆమోదం ఇవ్వవలసిన అవసరం వివరించాడని ముఖ్యమంత్రి తెలిపాడు.

శ్రీ రామారావు ఆదివారం హెలికాప్టర్‌లో వరంగల్, ఖమ్మం, తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణాజిల్లాలలోని ఎటూరు నాగారం, పాల్వంచ, కొత్తగూడెం, మీనవరం, పోలవరం, రాజమండ్రి, ధవళేశ్వరం, నిడదవోలు, తణుకు, ఏలూరు మొదలైన ప్రాంతాలలో పర్యటించి ఆదివారం సాయంత్రానికి హైదరాబాదు చేరుకున్నాడు.

అనంతరం ముఖ్యమంత్రి పత్రికల వారితో మాట్లాడుతూ, ఇంతవరకు జరిగిన నష్టం జరిగిందనీ, పరిస్థితి అదుపులో ఉన్నదనీ, ఆందోళన చెందనవసరం లేదని చెప్పాడు.

వరద దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటించవలసిందిగా ప్రధానమంత్రి శ్రీ రాజీవ్ గాంధీని తాము కోరినట్లు శ్రీ రామారావు చెప్పాడు.

వరద సహాయ, పునరావాస కార్యక్రమాలకు నిధుల ఇబ్బంది లేదనీ, అవసరమైన నిధులను ఇచ్చు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చామని ఆయన చెప్పాడు.

ధవళేశ్వరం ఆనకట్టవద్ద (గోదావరి ఎడమవైపున) షెడ్ స్లూయిస్ వద్ద గత రాత్రి 7 గంటల ప్రాంతంలో 50 అడుగుల మేరగండి పడిందనీ, దానివల్ల తూర్పు డెల్టా జలమయమైందని ఆయన చెప్పాడు. ఈ గండి ఈ సాయంత్రం 5.30 గంటలకు 200 అడుగులకు పెరిగినట్లు ఆయన తెలిపాడు. దాని ఫలితంగా ధవళేశ్వరం వద్ద 10 అడుగుల ఎత్తున నీరు ప్రవహిస్తోందని ముఖ్యమంత్రి చెప్పాడు.

విజ్జేశ్వరం వద్ద పాతలాకు కొట్టుకు పోయిందని ఆయన చెప్పాడు.

ధవళేశ్వరం ఆనకట్ట వద్ద ఇరిగేషన్ సిస్టం మరమ్మతుపనులను పర్యవేక్షించేందుకు పూర్తి అధికారాలతో సీనియర్ ఇంజనీర్ శ్రీ కృష్ణస్వామిని ప్రత్యేక అధికారిగా నియమించినట్లు ఆయన తెలిపాడు. ఇంజనీర్లు సర్వశ్రీ రామారావు, హనుమంతరావు, రాజేంద్ర ప్రసాద్, కపూర్‌లు అక్కడే ఉన్నారు.

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో మూడు, ఖమ్మం జిల్లాలలో అయిదు హెలికాప్టర్లు సహాయ కార్యక్రమాలలో పనిచేస్తున్నాయి.

ఇంతవరకు 70 మంది వరకు చనిపోయారని, దాదాపు 50 వేల ఇళ్ళు దెబ్బతిన్నాయని, లక్షలాది ప్రజలను పునరావాస శిబిరాలలో ఉంచడం జరిగిందని ముఖ్యమంత్రి చెబుతూ, రాజమండ్రిలో ఒక శిబిరాన్ని తాను సందర్శించానన్నాడు. ముందుగా ప్రభుత్వం చేసిన హెచ్చరికల ఫలితంగా ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్ళినందున ప్రాణనష్టం చాలా వరకు నివారించ గలిగామన్నారు.

భద్రాచలంలో 4 అడుగులు, ధవళేశ్వరంలో 2 అడుగులు, నీటిమట్టం తగ్గిందన్నారు. పోలవరం, మూసవరం పట్టణాలు పూర్తిగా నీటిలోఉన్నాయి. రాజమండ్రిలో పల్లపు ప్రాంతాలు నీట మునిగిఉన్నాయి.

ఏలూరులో జిల్లా కలెక్టర్‌తో మాట్లాడానని, వారు అదనపుపడవలు పంపమని కోరారనీ, సమకూర్చేస్తామని హామీ ఇచ్చానని ముఖ్యమంత్రి చెప్పాడు.

అన్ని జిల్లాలలో సైనికులు, పోలీసులు జిల్లా అధికారులు సహాయ, పునరావాస కార్యక్రమాలను అతిసమర్థ వంతంగా నిర్వహిస్తున్నారని ముఖ్యమంత్రి ప్రశంసించాడు.

వరద పరిస్థితిని పరిశీలించేందుకు కేంద్ర అధికారుల బృందాన్ని పంపినందుకు ప్రధాన మంత్రికి శ్రీ రామారావు కృతజ్ఞతలు తెలిపాడు.

ప్రస్తుత పరిస్థితులనుబట్టి భద్రాచలంలో 3 రోజుల్లో, రాజమండ్రిలో 5 రోజుల్లో పోలవరం, మీనవరంలలో వారం రోజుల్లో వరద నీరు తగ్గగలదని భావిస్తున్నట్లు ఆయన చెప్పాడు.

వరద పరిస్థితిని ఈ రోజు ప్రతిపక్ష నాయకులకు వివరించానని, పూర్తి వివరాలతో వారికి ఒక నోటీసు ఇచ్చానని ముఖ్యమంత్రి చెప్పాడు.

వరద సహాయం కోసం ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. రామచంద్రన్ రు 20 లక్షలు సహాయం ప్రకటించినందుకు శ్రీ రామారావు ధన్యవాదాలు చెప్పాడు.



వరద గోదావరిలో మునిగిన కొవ్వూరు గోష్పాద క్షేత్రం. ప్రక్కన సత్రం భవనం

జనరల్ వైద్య హంతకుల గుర్తింపు

పూనె, ఆగస్టు 17 :

జనరల్ ఎ. ఎస్ వైద్య హత్యలో భయంకర టెర్రరిస్టుగా పేరొందినజింతాలో సహా నలుగురు టెర్రరిస్టుల ప్రమేయం వుందని విశ్వసించటానికి తగిన కారణాలు వున్నాయని సి.బి.ఐ. దర్యాప్తులో తేలింది.

జనరల్ వైద్య హంతకులని అనుమానించ బడుతున్న నలుగురి ఫోటోలను పోలీసులు పత్రికలవారికి అందజేశారు. దేశవ్యాప్తంగా వీటిని ప్రదర్శిస్తారు.

ఈ టెర్రరిస్టులలో ఒకడు సుఖ్ దేవ్ సుఖ్విందర్‌సింగ్, ఉరఫ్ విక్రమ్ గోయల్, ఉరఫ్ రణ్ జీందర్ సింగ్, ఇతడు జగ్‌జిత్‌సింగ్ కు మరుడు. రెండవ వ్యక్తి లోలా ఉరఫ్ సుఖీందర్ సింగ్ ఇతడు గోపాల్ సింగ్ రామ్ హరియా కుమారుడు.

మూడవ వ్యక్తి జింతా. నాల్గవవ్యక్తి పేరు యింకా తెలియరాలేదు.

బొంబాయి, పూనేలలో ఇటీవల జరిగిన బాంక్ దోపిడి కేసులో ఈముగురు సంబంధంవుందని అనుమానిస్తున్నాడు.

పూనేలోని యూనియన్ బాంక్ దోపిడి విఫల ప్రయత్నంచేసిన ముగ్గురు యువకులూ గిద్దాలు పెంచనివారే.

పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, ఢిల్లీలలో జరిగిన అనేక టెర్రరిస్టు కేసుల సందర్భంగా ఈనలుగురికొసం అన్వేషణ సాగుతున్నది.

పూనే బాంక్ దోపిడి సందర్భంగా ప్రయోగించబడిన తూటాలూ, జనరల్ వైద్య హత్యకు ఉపయోగించిన తూటాలూ విదేశంలో తయారైన 9 ఎం. ఎం. చోర్ పెమి ఆటోమేటిక్ పిస్టల్ నుంచి ప్రయోగించిన వేనని దర్యాప్తులో తేలింది.

అనుమానితుల ఫోటోలను జనరల్ వైద్య హత్యను ప్రత్యక్షంగా చూసిన సాక్షులకు చూపించారా అని ప్రశ్నించగా పోలీసు శాఖ ప్రతినిధి చూపించాము అని సమాధానం యిచ్చారు.

నవసంఘర్షణ సమితికి రాజకీయ నాయకుల మద్దతు: కేశవరావ్ ఆరోపణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 17

రాష్ట్రంలో రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనను కొనసాగిస్తున్న ఆంధ్రప్రదేశ్ నవసంఘర్షణసమితికి గుజరాత్‌కు చెందిన రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనకారుల రాష్ట్రంలో కొందరు రాజకీయ నాయకుల మద్దతు హెచ్చుగా లభిస్తున్నదని మాజీ విద్యాశాఖ మంత్రి శ్రీ కె. కేశవరావు ఆరోపించాడు.

గుజరాత్‌కు చెందిన ఆందోళనకారులు కొందరు ప్రస్తుతం నగరంలోనే వున్నారనీ రిజర్వేషన్ల పెంపుదల పట్ల ఏ రాజకీయ పార్టీ కూడ వ్యతిరేక వైఖరి కనబరచటం లేదని శ్రీ కేశవరావు ఇవాళ ఉదయం పత్రికా ప్రతినిధుల సమావేశంలో పేర్కొంటూ కొందరు రాజకీయనాయకులు ఈ ఆందోళనకు అజ్యం పోస్తున్నారనే విషయంలో ఎంత మాత్రం అనుమానం పడవలసిన అవసరం లేదన్నాడు.

పెనుకటడిన తరగతులవారికి ప్రభుత్వం రిజర్వేషన్లను పెంచుతూ నిర్ణయాన్ని తీసికోవటం వల్ల ఆయన హర్షాన్ని వ్యక్తం చేస్తూ మురళీధరరావు కమీషన్ నివేదికను తు.చ తప్పకుండా అమలు పరచాలని కోరాడు.

రిజర్వేషన్ల వ్యతిరేకోద్యమం గూర్చి

(6 వ పేజీ చూడుడు)

నెలాఖరుకు కేంద్ర బృందం నివేదిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17 :

రాష్ట్రంలో వరదల వల్ల సంభవించిన నష్టంపై నెలాఖరుకల్లా కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రావణ్ కుమార్ తెలిపారు.

తక్షణ సహాయక చర్యల కోసం అదనంగా ఆహారధాన్యాలు, మందులు, విత్తనాలు, ఎడ్లపుళ్ళు, స్వల్ప కాలం రుణాలు, 4హెలికాప్టర్‌లు, డ్రియిల్‌వంతెనలు, హైపవర్ డీపిల్‌నెట్లు, లెపిసిమెంటు పరపరా చేయాలని కేంద్రాన్ని కోరినట్లు కేంద్రబృందంతో చర్చల అనంతరం ఆయన విలేఖరులకు వివరించారు.

ప్రణాళికాసంఘం కార్యదర్శి శ్రీ బైజల్ అధ్వర్యంలో వరదప్రాంతాలలో పర్యటించివచ్చినతర్వాత కేంద్ర బృందం రాష్ట్రఅధికారులతో చర్చలు జరిపింది.

ముఖ్యమంత్రి అభ్యర్థన మేరకు తమ ప్రతినిధివర్గాన్ని ప్రధాని రాష్ట్రంలో పర్యటించేందుకు పంపారని శ్రీ బైజల్ తెలిపారు.

శ్రీ బైజల్‌తోపాటు ప్రతినిధివర్గంలో కేంద్ర ఇరిగేషన్ శాఖ కార్యదర్శి శ్రీ రామస్వామిఅయ్యర్, సహాయ పునరావాస కమీషనర్ శ్రీ బి. బి. మహాజన్, వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ సి. ఎస్. కాత్రి, వైద్య ఆరోగ్యశాఖ అదనపు డైరెక్టర్ జనరల్ డాక్టర్ సైగల్ ఆర్థిక శాఖకు చెందిన శ్రీ స్వామినాదన్, కేంద్ర జల సంఘం అధ్యక్షుడు శ్రీ బి తాత్రే, సభ్యులు శ్రీ రంగాచారి, శ్రీ మహాదేవన్ ఉన్నారు.

వరదల ఉధృతి హెచ్చుగా ఉందని విస్తృత ప్రాంతాలు, గ్రామాలు మునిగిపోయాయని శ్రీ బైజల్ చెప్పాడు. రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధతలోసహాయకచర్యలు కొనసాగిస్తుండడంపట్ల ఆయన హర్షం వ్యక్తంచేశారు. వాతావరణ హెచ్చరికలగాను కేంద్ర జలసంఘంచేసిన ఏర్పాటు వల్ల ఫలితం వచ్చిందని ప్రాణనష్టం తక్కువగా జరిగిందని ఎత్తయిన ప్రాంతాలలో పశువులను కూడా తాము చూశామని ఆయన తెలిపాడు.

వరదనీరు పూర్తిగాపోయేదాకా నష్టాన్ని అంచనా వేయడం కష్టమని తక్షణ సహాయక చర్యలు తీసుకోవడమే ప్రస్తుత ప్రధాన కర్తవ్యమని ఆయన అన్నాడు.

రాష్ట్ర ప్రభుత్వం నివేదిక అందగానే పూర్తి నష్టాన్ని అంచనా వేయడానికి మరొకసారి కేంద్ర బృందం వస్తుందని ఆయన చెప్పాడు.

పంటలకు తీవ్ర నష్టం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 17 :

గోదావరి వరదల కారణంగా ఇప్పటి వరకు ఆరుజిల్లల ఎకరాల్లో పంటకు తూర్పు, పశ్చిమ డెల్టాలో 8 లక్షల ఏకరాలకు సంబంధించిన ఇరిగేషన్ వ్యవస్థకు తీవ్రనష్టం వాటిల్లినట్లు ఇప్పటివరకు లభించిన సమాచారం ఆధారంగా అధికారుల అంచనావేశారు.

మొత్తం 79 మంది చనిపోయారు. 42రోడ్లకు, 28వంతెనలకు, 38 ఇరిగేషన్ వ్యవస్థలకు నష్టంజరిగింది. లక్ష 30 వేల మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాడు.

పరిస్థితిని సమీక్షించేందుకు ఉన్నతాధికారుల సమావేశం జరిగిన అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీశ్రావణ్ కుమార్ విలేఖరులకు ఈ విషయం తెలిపారు.

సెంటర్ డెల్టాలోఅక్కడక్కడ గండ్లు పడినప్పటికి ఇప్పటివరకు పనిచేస్తూనే ఉన్నదని ఇరిగేషన్ కార్యదర్శి శ్రీ టి. ఆర్. ప్రసాద్ తెలిపాడు.

వరద తగ్గుముఖం పట్టిందని భద్రాచలం వద్ద 70 పాయింట్ 8 అడుగులు ఉండగా రాజమండ్రి రైలు రోడ్డు వంతెన వద్ద 66 పాయింట్ 25 అడుగులు వుందని ఆయన చెప్పాడు.

506గ్రామాలు వరదలకుగురయ్యాయని 2,881 పశువులు చనిపోగా 16,456ఇండ్లు పూర్తిగాను, 5 వేల ఇండ్లు పాక్షికంగా ధ్వంసమయ్యాయనిచెప్పాడు. రాజమండ్రిలో పరిస్థితి బాగానే ఉందని చెప్పాడు. రాజమండ్రిలో మూడు హెలికాప్టర్‌ల, కొత్తగూడెంలో మరో 3 హెలికాప్టర్‌లు సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నామని తెలిపాడు.

ఏటూరు నాగారంలో వరద తగ్గుముఖం పట్టిందని, రోడ్లకు కొన్ని గండ్లు పడడం తప్ప అదిలాబాద్‌జిల్లా పరిస్థితి కూడా బాగానే ఉందని చెప్పాడు. ప్రస్తుతం మూడు సైనిక పడవలు, 57 పౌర పడవలు, 24 లాంచీలు, 90 దేశవాళీ పడవలు, 8 హెలికాప్టర్‌లు సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నాయని తెలిపాడు.

భద్రాచలంలో కలరా: ఒకని మృతి

భద్రాచలం, ఆగస్టు 17 :

ఈ పుణ్యక్షేత్రంలో భారీవర్షాల వలిగా గోదావరికి వరద వచ్చి 76 శాతం ప్రాంతాలు నీటిలో మునిగి పోయాయి. అస్తులకు, పంటలకు విపరీతమైన నష్టం ఏర్పడింది.

గోదావరి నీటిమట్టం గత మూడేళ్ళలో ఎన్నడూ లేనంత ఎక్కువ స్థాయిని చేరుకున్నది. వరద తగ్గుముఖం పట్టింది. అయితే చెట్లపైన, ఇళ్ళ కప్పుల పైన తల దాచుకున్నవారు నాటుపడవల కొరత తీవ్రంగా ఉండటంవల్ల మరక్షిత ప్రాంతాలకు వెళ్ళ లేకపోతున్నారు. ప్రభుత్వ పడవల కొరతవల్ల ప్రయివేటు పడవల యజమానులు ప్రజలను, సామానులను మరక్షిత ప్రాంతాలకు తరలించడానికి రేట్లు వివరీతంగా చెబుతున్నారు.

ఇదిలా ఉండగా గత మూడు రోజులలో పలువురికి కలరాసోకినట్లు తెలియవచ్చింది. శనివారంనాడు కలరాతో ఒక వ్యక్తి మరణించాడు.

వరద హెచ్చరిక కేంద్రం, సబ్ కలెక్టర్ కార్యాలయం కూడా వరద నీటిలో మునిగిపోయాయి. అందు వల్ల ప్రజలకు వరదప్రమాదంగురించి హెచ్చరిక చేయలేకపోయారు.

మోటారు లాంచీలు తక్కువగా ఉండటం వల్ల సహాయ కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడుతున్నది.

గోపాలపురం వశిష్ఠ పాయవద్ద 200 అడుగుల పొడవున గండిపడినట్లు కాకినాడ నుండి సమాచారం అందింది. గండి పరితంగా అనేక గ్రామాలు మునిగిపోయాయి. భారత ఆహార సంస్థ గిడ్డంగులలో భద్రపరచబడిన బియ్యం, గోధుమ స్టాకులు మునిగిపోయాయి. గండిని పూడ్చటానికి అధికారులు కృషి చేస్తున్నారు.

ఇంతవరకు 18 మంది మరణించినట్లు అమలాపురం, రాజమండ్రి, పెద్దాపురం డివిజన్స్ నుండి సమాచారం అందింది. 34 చెరువులకు గండిపడింది.

ఎన్ని సమస్య లెదురైనా ఎవరెట్లా విమర్శించినా. నాకు చీమకుట్టినట్టు కూడా అనిపించకుండా వుండేటట్టు మందు ఇవ్వు డాక్టరూ!

కరువుప్రాంతాల ప్రాజెక్టులకు అనుమతి: ప్రధాని హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 17 :

కరువు ప్రాంతాలలో రాష్ట్రప్రభుత్వం నెలకొల్పదలచిన నీటి పారుదల ప్రాజెక్టులకు కేంద్రం ఆర్థిక ప్రాధాన్యతను ఇచ్చి, వెంటనే ఆమోదం ఇవ్వగలదని ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధి హామీ ఇచ్చారు.

రాయలసీమకు చెందిన 12 మంది కాంగ్రెస్ శాసన సభ్యులు, ముగ్గురు మాజీ శాసనసభ్యులు శనివారం రాత్రి ఢిల్లీలో ప్రధానమంత్రిని కలుసుకొని రాయలసీమ ఎదుర్కొంటున్న విపత్కర సమస్యలను గూర్చి ఆయనకు వివరించారు.

రాష్ట్రంలో అనావృష్టి పీడిత ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు చట్టబద్ధమైన బోర్డును కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసి, రూ.100 కోటి. 800 కోట్లు ఆ బోర్డుకు ఇవ్వాలని శాసన సభ్యుల ప్రతినిధివర్గం ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేసింది.

ఈ విషయాన్ని పరిశీలించి, ఈ ప్రతిపాదనను ప్రణాళిక సంఘం ఎదుట ఉంచగలమని ప్రధాని హామీ ఇచ్చినట్లు ఆ ప్రతినిధి వర్గ సభ్యులు చెప్పారు.

రాయలసీమ జిల్లాలతోబాటు రాష్ట్రంలో తరచుగా కరువుకు గురయ్యే ప్రాంతాలకు ప్రయోజనం చేకూర్చే సేద్యపు నీటి పారుదల ప్రాజెక్టులను మిగులు జలాలతో కాకుండా, భరోసా నీటి ఆధారంగా నెలకొల్పాలని ఈ ప్రతినిధి వర్గం ప్రధానమంత్రిని కేంద్ర జల వనరుల శాఖ మంత్రి శ్రీ శంకరానంద్‌ను కోరారు.

రాయలసీమకు చెందిన శాసన సభ్యులు సర్వశ్రీ వై. ఎస్. రాజశేఖరరెడ్డి, ఎం. వి. మైసూరారెడ్డి, నాగిరెడ్డి, ఉలికొండప్ప, జె.పి. దివాకర రెడ్డి, జి. ప్రతాప రెడ్డి, రాంభూపాల్ చౌదరి, రాంహూపాల్ రెడ్డి, చెంగారెడ్డి, రామిరెడ్డి, శ్రీమతి కుతూహలమ్మ, మాజీ శాసనసభ్యులు శ్రీయుతులు వి. శివరామ కృష్ణారావు, వీరారెడ్డి, ఆర్. రాజగోపాలరెడ్డి ప్రధాన మంత్రిని, కేంద్రమంత్రులను కలిసిన వారిలో ఉన్నారు.

శ్రీశైలం ఎడమ గ్రాంచి కాలువకు 1981లో జరిగిన అఖిలపక్ష సమావేశంలో 27.5 శతకోటి ఘనపుటడుగుల నీరు కేటాయించడం జరిగిందనీ, కనుక భరోసా ఇచ్చిన నీటి ప్రాతిపదికపైనే తెలుగుగంగ ప్రాజెక్టుకు ఆమోదం ఇవ్వాలని వీరు ప్రధాన మంత్రికి, కేంద్ర జల వనరుల శాఖమంత్రికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ రాజశేఖరరెడ్డి: మైసూరారెడ్డి తదితరులు ఆదివారం ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ, తెలుగుగంగ ప్రాజెక్టు విషయంలో ఇప్పటి రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా మిగులు జలాలగూర్చి మాట్లాడుతూ గతంలో ఇచ్చిన భరోసా నీటిని గూర్చి ప్రస్తావించడం లేదని పేర్కొంటూ రాయలసీమలో సేద్యపు నీటి విషయాన్ని గూర్చి ఎన్. టి. ఆర్. ప్రభుత్వానికి శ్రద్ధలేదని ఆరోపించాడు.

రాయలసీమ ప్రాంతాన్ని గత 40 సంవత్సరాలుగా చారిత్రక, రాజకీయ కారణాలవల్ల నిర్లక్ష్యం చేయబడిన వివరాలను వీరు ప్రధానికి వివరించారు. గత 8 వేళ్ళుగా ఈ ప్రాంతంలో రివ్రిఅనావృష్టి పరిస్థితులు ఏర్పడ్డాయనీ, తత్ఫలితంగా వ్యవసాయం కార్మికులు ఇతర ప్రాంతాలకు వలసపోవడం జరిగిందనీ, 60 శాతం పశుసంపద నిరించి పోయిందనీ గొర్రెపుదాపులు గూడా ఎండిపోవడంలో త్రాగునీటి ఎద్దడి ఏర్పడిందని వారు ప్రధానికి వివరించారు.

కనుక రాయలసీమ జిల్లాలలో ఒకసారి విస్తృతంగా పర్యటించి ఈ ప్రాంతాన్ని ఆదుకొనేందుకు పెద్ద ఎత్తున సహాయ పడవలనిందిగా వారు ప్రధానిని కోరారు. అంతేగాకుండా ధారీవర్షాలు వరసపట్ల దెబ్బతిన్న కోస్తా ఆంధ్ర తెలంగాణా జిల్లాలలో గూడా పర్యటించవలసిందిగా వారు ప్రధానిని కోరగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని తెలుసుకొంటున్నామని కేంద్ర అధికారుల బృందాన్ని గూడా పంపామనీ అవసరమైతే తాను ఆ ప్రాంతాలలో పర్యటించగలనని ప్రధాని చెప్పినట్లు సైనాయకులు తెలిపారు.

భరోసా నీరు చూపిస్తే 24 గంటల్లో తెలుగుగంగకు ఆమోదం

తెలుగు గంగ ప్రాజెక్టుకు భరోసా నీరు రాష్ట్ర ప్రభుత్వం చూపిస్తే 24 గంటల్లో ఆ ప్రాజెక్టుకు ఆమోదం ఇస్తామని కేంద్ర జలవనరుల శాఖ మంత్రి శ్రీ శంకరానంద్ ఈ ప్రతినిధి వర్గానికి హామీ ఇచ్చారు.

ఇప్పుడు తెలుగుగంగగా పేరుపెట్టిన శ్రీశైలం ఎడమగ్రాంచి కాలువకు 1981లో జరిగిన అఖిలపక్ష సమావేశం 27.5 శ. కో. ఘ. అడుగులనీరు కేటాయిస్తూ తీర్మానించిన విషయాన్ని ప్రతినిధివర్గం కేంద్రమంత్రికి గుర్తు చేసింది.

ఈ శాసనసభ్యులు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీమతి మేనకాలో తగిని కలిసి, ముద్దనూరులో నెలకొల్పే రాయలసీమ థర్మల్ స్టేషన్‌కు ఆమోదం ఇవ్వవలసిందిగా కోరారు రాష్ట్ర కాలుష్య నివారణబోర్డు రాష్ట్ర అటవీ శాఖల నివేదికలు రాగానే ఆస్టేషన్‌కు ఆమోదం ఇవ్వగలమని ఆమంత్రి హామీ ఇచ్చారు.

కేంద్ర మంత్రి శ్రీమతి మెహాసినీ కిద్వాయ్‌ను కలుసుకుని గుంతకల్-రేణిగుంట రెండవ లైన్లే లైనుకు నిధులను పెంచాలనీ గుంతకల్-నీకిం ద్రాబాద్ బ్రాడ్‌గేజి లైను తిరుపతి-కాట్పాడి (చిత్తూరు మీదుగా) బ్రాడ్‌గేజిగా మార్చాలనీ, ఎర్రగుంట్ల-నంద్యాల మధ్య కొత్త లైను వేయాలనీ కోరారు.

చిత్తూరు-కర్నూలు, మద్రాసు-గుత్తి రాష్ట్ర హైవేలను జాతీయ రహదారులుగా తీసుకోవాలని కేంద్ర మంత్రి శ్రీ రాజేశ్ పైలట్‌కు వీరు విజ్ఞప్తి చేశారు.

సంజీవరెడ్డికి ఆర్.వి. పరామర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 17 :

ఉపరాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ మాజీ రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవ రెడ్డిని నేడిక్కడ ఆంధ్రభవన్‌లో కలుసుకుని పరామర్శించారు.

గ్లూకోన్-డి సూపర్‌హీరో.

అలుపు తెచ్చే వేనవి రోజుల మీ ఆబ్బాయికి కావలసింది గ్లూకోన్-డి: గ్లూకోజు, విటమిన్ డి, కాల్షియం ఫాస్ఫేట్లు గల తక్షణ శక్తినిచ్చే పానీయం.

గ్లూకోన్-డిని పళ్లరసం, పాలు, టీ, కాఫీ, లేదా నీళ్లలో కలిపారంటే తుటుంబం మొత్తానికీ ఒక చల్లని పానీయంగా తయారైపోతుంది. 100, 200, 500 గ్రాముల ప్యాకులలో లభిస్తుంది. గ్లాక్సో వారి గ్లూకోన్-డి.

గ్లూకోన్-డి ®

GLL-2389

ట్రాన్స్‌పోర్ట్, రోడ్స్ & బిల్డింగ్స్ (పోర్ట్) డిపార్ట్‌మెంట్

నోటిఫికేషన్

జి.వో.ఆర్.టి. నెం. 725 తేదీ: 28-7-86

ఫారం - 2

1923 చట్టం XXXVIII ద్వారా సవరించబడిన విధంగా వుండే 1894 చట్టం 1 యొక్క సెక్షన్ 4 క్రింద జారీ చేయబడిన నోటిఫికేషన్

ఈ దిగువ షెడ్యూలులో నిర్దేశించిన హైదరాబాద్ జిల్లా, సికిందరాబాద్ తాలూకా, బోలక్‌పూర్ గ్రామంలోని భూమి ప్రజాహిత కార్యాలకు అవసరమైనదని కమ్యూనికేషన్స్, హైదరాబాద్‌వారిచే సి.టి.వోకు భవనము నిర్మించుటకు అవసరమైవున్నదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందువల్ల 1923 యొక్క XXXVIII భూసేకరణ సవరణ చట్టం ద్వారా సవరించబడిన 1894 భూసేకరణ చట్టం యొక్క 4 (1) సెక్షన్‌లోని నిబంధనల మేరకు యీ విషయంలో యిందుకు సంబంధించిన వ్యక్తులందరికి ఎడుక విముక్తము యిందు మూలకంగా నోటీసులు జారీచేయడమైనది. సదరు చట్టంలోని 4వ విభాగపు (2) సెక్షన్ ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనడానికి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ (జనరల్) హైదరాబాదు జిల్లా గారిని, ఆయన సిబ్బంది మరియు సచివాలయానికి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఇందు మూలముగా అధికారమిచ్చి వున్నారు. సదరు చట్టంలోని 5 (ఎ) క్రింద గల కలెక్టరు విధులను నిర్వర్తించుటకుగాను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ, హైదరాబాద్ జిల్లా గారిని సదరు చట్టంలోని సెక్షన్ 3 (సి) క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగాడు నియమిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా: హైదరాబాదు మండలం: సికిందరాబాదు గ్రామం: బోలక్‌పూర్

క్రమ సంఖ్య	భూమి వివరణ పెట్ట లేదా హుగాణి సర్వే నెం.	యజమాని / అక్రమణ పేరు దారునిపేరు	సేకరణ క్రింద వున్న సుమారు విస్తీర్ణం ఉ. గజములు
	టి.ఎస్. నెం. 4. బ్లాక్ నెం. హెచ్. వార్డ్ నెం. 101.	1. రాజబహదూర్ గోవర్ధన్ లాల్ బన్సీలాల్ తండ్రి రాజబహదూర్ బన్సీలాల్	1136 చ. గజములు
		2. లక్ష్మీనారాయణదాస్ మహావీర్ స్టీల్స్ (ప్రై) లిమి రామ్‌నగర్, ముషీరాబాద్.	

ప్రభుత్వ సహాయ కార్యదర్శి,
టి.ఆర్. & బి. (పోర్ట్స్) డిపార్టుమెంట్ వి. వి.

తెలుగు సమాచారం CIPR No. 2592/Ad I/C2/86

భారతీయ ఖాద్య నిగమ FOOD CORPORATION OF INDIA

ఇంజనీరింగ్ డివిజన్ II, అరండల్ పేట,
మెయిన్ రోడ్డు, గుంటూరు-522 002

Tender ; Engg II (4) ARMO/GENL/86

ఇంజనీరింగ్ కంట్రాక్టర్ల నియామకం

ఈ దిగువ పేర్కొన్న పనులను నిర్వహించుటకు గడచిన ఐదు సంవత్సరాలలో కనీసం ఒక్కొక్కటి రు. 1 లక్ష విలువకు తగ్గని మూడు పనులను సంతృప్తికరంగా పూర్తిచేసియున్న సివిడబ్ల్యుడి రాష్ట్ర సివడబ్ల్యుడి/ఎంఇఎస్/రైల్వేలు/ సిఅండ్‌టి మరియు కేంద్రప్రభుత్వ/రాష్ట్ర ప్రభుత్వ పబ్లిక్ రంగ సంస్థలలో తగిన తరగతిలో గుర్తింపబడిన, రిజిస్టరు కాబడిన అమోదిత బిల్డింగ్ కంట్రాక్టర్ల నుండి చేర్వేరుగా సీల్డు టర్నంట్జి-రేటు టెండర్లు కోరబడుచున్నవి.

పని వివరము	టెండరు ఫారంవెల	అంచనా విలువ	ధరావతు సొమ్ము	పూర్తిచేయవలసిన కాలము
1986-87వ సంవత్సరమునకు ఫుడ్ స్టోరేజి డిపోకు వార్షిక మరమ్మత్తులు మరియు మెయింటెనెన్సు	రు	రు	రు.	
ఆపరేషన్సు				
1) కృష్ణ కెనాల్ వద్ద	105	26299	657	మూడు మాసములు
2) చిత్తూరు వద్ద	105	22498	562	-డిటో-
3) ఒంగోలు వద్ద	105	66266	1657	-డిటో-
4) బమ్మం వద్ద	105	16719	418	-డిటో-
5) పత్తెనవల్లి వద్ద	105	32910	823	-డిటో-
1986-87 సంవత్సరమునకు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా/ ఫుడ్ స్టోరేజ్ డిపోలకు ప్రత్యేక మరమ్మతులు				
6) ఒంగోలు వద్ద	105	63341	1584	-డిటో-
7) చిత్తూరు వద్ద	200	107039	2676	నాలుగు మాసములు
8) పెద్దపల్లి వద్ద	200	124927	3123	-డిటో-

పై తెలిపిన టెండరు ఫారముల (యితరులకు మార్చుకొనరాదు) ఖరీదును (తిరిగి యివ్వబడదు) "డిప్యూటి మేనేజరు (ఇంజనీరింగ్), ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, గుంటూరు" వారి పేర్న డిమాండు డ్రాఫ్టు ద్వారా చెల్లించి తేది 4-9-86 సాయంత్రం 4 గంటల వరకు అన్ని పని దినములలోనూ డిప్యూటి మేనేజరు (ఇంజనీరింగ్) II, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి నుండి పై అడ్రసులో పొందవచ్చును.

ఆసక్తి గల టెండర్లు (ఎ) కాము నిర్వహించిన పనుల వివరములను యిస్తూ అందుకు తగ్గ రుజువులు దాఖలు చేయవలెను. (బి) చెల్లుబాటులో గల యిటీవలి ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్ మరియు (సి) టెండర్లకు టెండరుఫారములు విక్రయించుటకు ముందుగా అర్హతను నిర్ణయించుటకు రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ కాపీని దాఖలు చేయవలెను.

ధరావతు సొమ్మును జతపర్చుట. పూర్తి చేయబడిన టెండర్లను తేదీ 6-9-86 మ 2-30 గంటలలోగా పై అడ్రసు వారికి అందునట్లు పంపవలెను. సదరు టెండర్లు అదే రోజు సా. 3 గంటలకు తెరువబడును. ధరావతు సొమ్ము జతపర్చని మరియు షరతులతో కూడిన టెండర్లు ఇచ్చితంగా తిరస్కరించబడును.

ఏ కారణం చూపకుండా ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను అంగీకరించుటకు లేదా నిరాకరించుటకు లేదా పనిని వలుపుడు టెండర్లను మధ్య విభజించి యిచ్చుటకు గల హక్కు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాచే రిజర్వు చేసుకోబడినది.

భారత్ చమురు నిక్షేపాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 17 :

సంవత్సరానికి 8 కోట్ల టన్నుల చొప్పున ఉత్పత్తి చేస్తే 17 సంవత్సరాలకు సరిపడే చమురు నిక్షేపాలు భారత్‌కు వున్నాయని అయితే చమురును పొదుపు చేసుకునే వ్యూహాన్ని శీఘ్రంగా రూపొందించుకోవాలని పెట్రోలు పొదుపు పరిశోధన సంఘం జనరల్ మేనేజరు శ్రీ పి.కె. గోయల్ అన్నాడు.

ఈ శతాబ్దం ఆఖరుకు దేశంలో పెట్రోలు వాడకం 930లక్షల టన్నులుగా వుంటుందని అంచనా వేశారని, ఉత్పత్తి మాత్రం 800 లక్షల టన్నులుగా మాత్రమే వుంటుందని ఆయన అన్నాడు.

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

మైలారం వద్ద ఫ్యాక్టరీ/ఇన్‌స్ట్రాక్ చుట్టూ పెరిమీటర్ కాంపౌండ్ గోడ/సెక్యూరిటీ పెన్సింగ్ ఏర్పాటుచేయుటకై చీఫ్ ఇంజనీర్ (ప్రాజెక్టు) ఫ్యాక్టరీ, పెరేడ్ గ్రౌండ్స్, సర్దార్ పటేల్ రోడ్, సికిందరాబాద్ – 500003 వారిచే 26-8-86నాటికి దరఖాస్తులు కోరబడుచున్నవి. అంచనా విలువ రు. 94లక్షలు దరావత్తు సొమ్ము రు. 70,000/- ఇతర వివరాలకు 20-8-86నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్లో చూడండి.

davp No. 683 (951) 86

డిపార్టుమెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్

రేవల్లి వద్ద 70 మీటర్ల ఎత్తు లైట్ వెయిట్ మైక్రోవేవ్ టవర్‌కు టవర్ పౌండేషన్ నిర్మాణంకు పి అండ్ టి. సివిల్ విభాగం, సి.పి.డబ్ల్యుడి, ఎంఇఎస్, రైల్వేలు మరియు రాష్ట్ర పిడబ్ల్యుడి నకు చెందిన అర్హుడైన మరియు అంగీకరించబడిన కాంట్రాక్టర్ల నుండి సీలువేసిన అయిటం రేటు టెండర్లు 29-8-86 నాడు మ. 3 గం.ల వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టెలికామ్ సివిల్ డివిజన్, వెంకటేశ్వరపురం, విజయవాడ వారిచే కోరబడుచున్నవి. అంచనా విలువ రు. 1,52,825/- దరావత్తు సొమ్ము రు. 3821/- సమయం ఆరు నెలలు.

షరతులు మరియు టెండరు ఫారములను రు. 100/- (తిరిగి యివ్వబడదు) చెల్లించి యిటీవలి ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు మరియు పైఏదేని శాఖలలోని బాకీలాలోనున్నట్లు నిదర్శనం దాఖలుపర్చి 28-8-86నాటి వరకు పై వారి కార్యాలయంనుండి పొందవచ్చును. గతఅయిదు ఏండ్లకాలంలో ఒక్కొక్కటి రెండు లక్షల రూపాయలకు తగ్గని విలువగల రెండు భవనాల పనులను సంతృప్తికరంగా నిర్వహించి వున్నట్లు తగిన అధికారుల నుండి డాక్యుమెంటరీ నిదర్శనం దాఖలుపర్చిన నాన్-సి.పి.డబ్ల్యుడి కాంట్రాక్టర్లకు జారీ చేయబడును. davp 711 (992) 86

డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్

సివిల్ ఇంజనీరింగు డివిజన్

టెండరు నోటీసు

నం. CED/CNE/ 37039/86

ఈ క్రింది పనులు చేయుటకై సివిడబ్ల్యుడి, ఎంఇఎస్, రైల్వేలు &రాష్ట్ర పిడబ్ల్యుడిలకు చెందిన సరియైన తరగతికాంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. పనిపేరు : షార్ (SHAR) వద్ద గల మెయిన్ ఎంట్రెన్స్‌గేటుకు అభివృద్ధిపనులు-దశ-II-ట్రాఫిక్ ఐలాండ్‌నిర్మాణం, చెయిన్ లింక్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయుట, వెయిటింగ్ ప్లాట్‌ఫారం మరియు ఎంఎస్ గేట్లు ఏర్పాటు మరియు పి ఎం పనులు అంచనాఖరీదు రు. 1.7 లక్షలు. పని పూర్తికిగడువు 8నెలలు. సరియైన తరగతి కాంట్రాక్టరుగా నమోదైనట్లు నిదర్శనం దాఖలుపర్చి రు.109/-+4.5శాతంఎస్‌టి చెల్లించి రన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, శ్రీహరికోట-524124 వారి నుండి 20-8-86 నుండి 29-8-86వరకు అన్ని పని రోజుల యందును ఉదయం 10గంటల నుండి సా. 4 గం.ల మధ్య నిబంధనలు మరియు టెండరు డాక్యుమెంట్లు పొందవచ్చును. పోస్టు ద్వారా టెండరు డాక్యుమెంట్లు జారీ చేయగోరే వంచే అభ్యర్థనతోపాటు అకౌంట్సు ఆఫీసర్, II, సి ఇడి శ్రీహరికోట వారి పేర్న మనియార్డరుగాని లేదా డిమాండు డ్రాఫ్టునుగాని పంపవలెను. తపాలా రవాణాలో టెండరు డాక్యుమెంట్లు అందకపోయిన ఆలస్యంగా అందినను ఈ డిపార్టుమెంటు బాధ్యత వహించదు. రన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్ శ్రీహరికోట వారిచే 8-9-86 నాడు మ. 3 గం.ల వరకు టెండర్లు అందుకోబడి అదేరోజు మ. 3 గం.ల తర్వాత హాజరైన టెండరుదారులు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షంలో తెరువబడును. ధరావతుసొమ్ము రు. 4350. లను టెండరు డాక్యుమెంటులో నిర్దేశించినట్లు టెండర్లతో పాటు జతపర్చి పంపవలెను. లేని పక్షంలో టెండర్లు తిరస్కరించబడును.

davb 643/173/86



గండిపడిన విజ్జేశ్వరం లాకుల వద్ద ఇసుక, రాళ్ళతో పూడ్చుతుండగా 16 ఉదయం ఈ లాకు ఛాంబరు పూర్తిగా తుడుచుకుపోయింది

చిట్యాల డైరీ మేనేజర్‌పై ఆరోపణలు

హైదరాబాదు, ఆగస్టు 17 :

నల్లగొండ జిల్లా చిట్యాల పాలశీతలీకరణకేంద్రం మేనేజర్ శ్రీవేంకటేశ్వర్లు పాల ఉత్పత్తి దారులవద్ద అసభ్యంగా వ్యవహరిస్తున్నారని దోతగూడెం ప్రాథమిక పాలఉత్పత్తి దారుల సహకార సంఘ ప్రతినిధి శ్రీ మాధవరెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించాడు.

గ్రామాల నుండి పాడిరైతులు పాల బిల్లుల కోసం వస్తే బిల్లులు యివ్వనని, ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండని దుర్భాషలాడాడని శ్రీ రెడ్డి ఆరోపించాడు.

తమ సంఘం నల్లగొండ జిల్లా యూనియన్ కోసం, పాల శీతలీకరణ కేంద్రం ఫర్నీచర్, టెలివిజన్‌ల కోసం రూ. 3000 వాటాలు, రూ. 800 చెల్లించామని, యీ చెల్లింపు 1983అక్టోబర్ 8వ తేదీనచేసిన యింతవరకూ రశీదులుయివ్వలేదనీ అయన ఆరోపించాడు.

తరువాత 1986 మే 7వ తేదీనఅయన జిల్లా యూనియన్ వాటా కింద రూ. 5005లు చెక్కు వ్రాసుకున్నారని, ఆ సొమ్ము యివ్వటానికితిరస్కరించగా చర్య తీసుకుంటామని తమ సంఘ అధ్యక్షునికి నోటీసు జారీచేశారని శ్రీ రెడ్డి ఆరోపించాడు.

అంతేకాక జులై 8న తేదీన తమ సంఘ వేతన కార్యదర్శి పాలతరుగుదల ఖనిజలవణాల శాతం తరుగుదల గురించి పరిశీలించటానికి వెళ్ళగా శ్రీ వేంకటేశ్వర్లు ఆయనను దుర్భాషలాడి, బయటకు నెట్టివేశారని శ్రీ మాధవరెడ్డి ఆరోపించాడు.

ఈ విషయాలను రాష్ట్ర పాడిపరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య అధ్యక్షుడు, మేనేజింగ్ డైరక్టర్, నల్లగొండ సంయుక్త సంచాలకులకు విన్నవించినా ఫలితంలేక పోయిందని శ్రీ మాధవరెడ్డి తెలిపాడు. సంబంధితఅధికారులు, క్రమశిక్షణ చిట్యాల పాలశీతలీకరణ కేంద్ర మేనేజరు శ్రీ వేంకటేశ్వర్లుపై తగిన చర్య తీసుకోవాలనిశ్రీమాధవరెడ్డివిజ్ఞప్తిచేశాడు.

పగిడాలలో ఉపాధ్యాయుల కొరత

నందికొట్కూరు, ఆగస్టు 17

నందికొట్కూరుకు 11 కి.మీ. దూరంలోని పగిడాల గ్రామం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు కొరతగావుంది.

180 మంది విద్యార్థులు. నలుగురు ఉపాధ్యాయులతో ప్రారంభమైన యీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 350కి పెరిగినా ఉపాధ్యాయుల సంఖ్య పెరగలేదు. 6,7 తరగతులలో 197 మంది విద్యార్థులున్నారు. వీరికి ఒకే ఒక సెక్షన్ పరిగ్రేడ్ ఉపాధ్యాయుడు చదువు గడుపుతున్నాడు.

పాఠశాల మొదలై అయిదేళ్లు గడచిన లెక్కలు. హిందీ బోధించేవారు లేరు. అందువల్ల ఒక్కొక్క ఉపాధ్యాయుడు నాలుగైదు సబ్జెక్టులు బోధించవలసి వస్తోంది.

పరిసర గ్రామాల విద్యార్థులు పాఠశాలకు రావటానికి సరైన రహదారిలేదు. ఈ పరిస్థితులలో ఉత్తీర్ణుల శాతం తగ్గిపోతోంది. అందువల్ల తగినంత మంది ఉపాధ్యాయులను నియమించాలని తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె. చెన్నారెడ్డి జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశాడు.

అభివృద్ధి కార్యక్రమాలు

నందికొట్కూరు మండలంలోని తలముడిపి గ్రామంలో గ్రామీణ క్రాంతి పథం పథకం క్రింద రూ. 70 వేలతో పాల ఉత్పత్తిదార్ల సహకార సంఘ భవనం నిర్మిస్తున్నారు.

సంద్యాల-నందికొట్కూరు రహదారి కోసం రూ. 2 లక్షలు వ్యయం చేయనున్నారు. తాలూకాలో శాశ్వత గృహ నిర్మాణ పథకంలో భాగంగా ఆలూరులో 84, దేవనూరులో 36, నుంకేసులలో 34 యిల్లు నిర్మించనున్నారు. బ్రాహ్మణ కొట్కూరు, ప్రాతకోట గ్రామాలలో హోమియోపతి చికిత్సాలయాలు నెలకొల్పనున్నారు.

కరెంటు లేదు

నందికొట్కూరు మండలంలోని కొత్తబావాపురంలో గత 7 రోజులుగా విద్యుత్సరఫరా నిలిచిపోయింది.

గిరిజన ప్రాంతమైన యీ గ్రామంలో విద్యుత్సరఫరా అంతరాయం వలన రక్షిత మంచినీటి సరఫరా కూడా ఆగిపోయింది. బ్రాహ్మణ కొట్కూరు, కొత్తబావాపురం, పూతూరు గ్రామాలకు సంబంధించినైట్ మస్ నందికొట్కూరులో వుండటం వలన సరైన సమయానికి విద్యుత్సరఫరా తిరిగి నెలకొల్పలేదని రఘు రామ్ యువజన సంఘాధ్యక్షుడు శ్రీ రఘురాముడు ఆరోపించాడు.



కొవ్వూరు రైలు-కం-రోడ్డు వంతెనను తాకుతున్న గోదావరి వరదనీరు.

సచివాలయోద్యోగులకు ఎన్ఆర్ హామీ

హైదరాబాదు, ఆగస్టు 17 :

ఆంధ్రప్రదేశ్ సచివాలయం ఉద్యోగుల సమన్వయ సంఘం వారు నేటి ఉదయం ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావును కలుసుకొని పనిపరమైన వినతి పత్రం సమర్పించారు. అందులో వేతనపు స్కేళ్ల పునర్నిర్ణయం, ఫిట్మెంటు సూత్రం, హెచ్.ఆర్.ఎ., సి.సి.ఎ., ఎల్. టి. సి. వగైరాల విషయంలోను, ఆటోమెటిక్ అడ్వాన్సుమెంట్ పథకం, కొందరు తక్కువ వేతనపు వర్గాల ఉద్యోగులకు ప్రత్యేక వేతనాన్ని పునర్నిర్ణయించి చెల్లించడం విషయంలో తమ కష్టనిష్ఠురాలను తీర్చాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. జి.ఎ.డి. జారీచేసిన 18వ నంబరు జి.వో.ను రద్దు చేయాలని కోరారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమక్షంలో ఈ కోర్కెలం విషయం చూస్తానని ముఖ్యమంత్రి హామీయిచ్చారు.

కొన్నిజిల్లాలలో వరదలవలన సంభవించిన ప్రాణనష్టం, ఆస్తినష్టం పట్ల ఈ సమన్వయ సంఘం ప్రగాఢ సంతాపమును వెల్లడించింది. బాధితులకు శక్తికొంది ఆర్థిక సహాయం చేసేందుకు నిర్ణయించింది.

సమన్వయ సంఘానికి క్రిందివారు ఏన్నికయ్యారు. అధ్యక్షులు శ్రీ పి. శంకర రావు, ఉపాధ్యక్షులు శ్రీ ఎల్.వి. సుబ్బయ్య, కన్వీనరు శ్రీ ఎ. సుధాకర్ చంద్ర, కార్యదర్శి శ్రీ పి.వి. వెంకట రావు, కోశాధికారి శ్రీ బి. భద్రయ్య.

నేడు టివిలో

మ. 12-45, 4-00 ఉన్నత విద్యా కార్యక్రమం
సా. 6-30 భక్తిగీతాలు
6.55 వ్యవసాయదారుల కార్యక్రమం
7-11 కూచిపూడి నాట్యం
7-19 ఆరోగ్యం, పౌష్టికాహారం
7-30 వార్తలు
7-40 డాబులు-జవాబులు
8-00 మూన్కో గుడ్‌విల్ గేమ్స్

జాతీయ కార్యక్రమాలు

8-40 సమాదాన్
9-00 రాష్ట్ర సేవ్వరాష్
9-30 ఆంగ్లంలో వార్తలు
9-50 బడికి వర్చాయిమా
10.20 పోలీస్ ఫైల్సే
10.45 జాతీయ నాట్య కార్యక్రమం-మణిపురి నాట్యం
11.25 ముఖ్యవార్తలు.

ప్రకటన

రు. 3000/-ల స్వల్ప పెట్టుబడితో కనీసం ముగ్గురు కార్మికులతో వైబర్ గ్లాస్ కుటీర పరిశ్రమను ప్రారంభించుకొనుటకు ఆసక్తిగల వ్యక్తులకు గొప్ప అవకాశం. ఇటువంటి అవకాశము ఇంతకుముందుగాని భవిష్యత్తులోగాని రాదు. వివరాలకు : వెర్సాటి వైబర్‌గ్లాస్ ఇండస్ట్రీస్ (ప్రై) లి., ఆశోక్ రోడ్, మైసూరు-570001. ఫోన్: 30022. (C/o వెర్సాటి ఆటో మొబైల్స్).

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

ఎస్ డబ్ల్యు ఎస్, విశాఖపట్నం వద్ద గం పి.టి.వో. నకు అనుబంధ సర్వీసులతో భవనము నిర్మించుటకై పెండరు జారీచేయుటకు రగిన తరగితికి చెందిన కాంట్రాక్టర్ల నుండి 27-8.86 నాటికి దరఖాస్తులు గారిసన్ ఇంజనీర్, నేవల్ డిపో, శ్రీ విజయనగర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ పోస్ట్ విశాఖపట్నం-530007 వారిచే కోరబడుచున్నవి అంచనా ఖరీదు రు. 7.50 లక్షలు ధరావత్తు సొమ్ము రు. 95.00/- ఇతర వివరాలకై 28-8-86నాటి ట్రేడ్‌జర్నల్ చూడండి.

davp 683 (949) 86

బాలల "బాలరంజని" తప్పక మాసపత్రిక, చదవండి

డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్

సివిల్ ఇంజనీరింగు డివిజన్

షార్ సెంటర్

టెండర్ నోటీసు నం. CED/CNE/370 37/86-87

ఈ క్రింది పనులుచేయుటకై సి.పి.డబ్ల్యుడి, ఎం, ఇ. ఎస్, రైల్వేలు & రాష్ట్ర పిడబ్ల్యుడి లకు చెందిన సరియైన తరగతి కాంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

పనిపేరు: షార్ (SHAR) నందు ఎస్. పి. ఆర్. వో. బి వద్ద భవనం నెం. 216 నకు తలపెట్టిన విస్తరణకు స్టీలు స్లయిడింగ్ ద్వారములను సరఫరా చేసి, ఫ్యాబ్రికేట్‌చేసి, బిగించి మరియు పనిచేయించుట. అంచనా ఖరీదు రూ. 1,50,100.00. పని పూర్తికి కాలం 2 నెలలు.

సరియైన తరగతి కాంట్రాక్టరుగా నమోదైనట్లు విదర్శనం దాఖలుపర్చి రు. 109/-+ఎస్ టి 4.5% చెల్లించి కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, సివిల్ ఇంజనీర్ డివిజన్, డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, శ్రీహరికోట – 524124 వారి నుండి 22-8-86 నుండి 28-8-86 వరకు పని రోజుల యందును ఉ. 10 గం.ల నుండి సా. 2 గం. మధ్య నిబంధనలు మరియు టెండరు డాక్యుమెంట్లు పొందవచ్చును. పోస్టుద్వారా టెండరు డాక్యుమెంట్లు జారీచేయ గోరేవంచే అభ్యర్థనతో పాటు అకౌంట్సు ఆఫీసర్-II సి. ఇ. డి. శ్రీహరికోట వారిపేర్న మనియార్డరు గాని లేదా డిమాండు డ్రాఫ్టునుగాని పంపవలెను. తపాలా రవాణాలో టెండరు డాక్యుమెంట్లు అందక పోయిన/ఆలస్యంగా అందినను యీ డిపార్టుమెంటు బాధ్యత వహించదు. కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, శ్రీహరికోట వారిచే 5-9-86 నాడు మ. 3గం.ల వరకు టెండర్లు అందుకోబడి అదేరోజు మ. 3 గం.ల తర్వాత హాజరైన టెండరుదారులు లేదా వారి అధికార ప్రతినిధులసమక్షంలో తెరువబడును, దరావత్తుసొమ్ము రూ 2100 లను టెండరు డాక్యుమెంట్లలో చూపిన రూపంలో టెండర్లతో పంపవలెను, లేని పక్షంలో టెండర్లు తిరస్కరించబడును.

davp 643(163)86

ఆంధ్ర సచిత్ర వారపత్రిక తప్పక చదవండి

సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్

[భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ]
రీజినల్ ఆఫీసు, హైదరాబాదు-1.

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ రీజియన్‌లో ఈ దిగువ సెంట్రల్ వేర్‌హౌసింగ్ వద్ద వివిధ డిపాజిట్‌లకు చెందిన ఆహారధాన్యములు/ఎరువుల నిల్వలు లేదా ఏదేని యితర తెలియజేయబడిన సరకులను రెండుసంవత్సరము కాలమునకు ఈ క్రింద వివరించిన విధముగా హ్యాండ్లింగ్ మరియు రవాణా పని చేయుటకుగాను కాంట్రాక్టర్లను నియమించుటకు సీల్డ్ టెండర్‌లను సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ (భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ) వారిచే కోరబడుచున్నవి.

వేర్ హౌస్ పేరు	టెండరు అమ్మకం నుండి	వరకు	టెండరు అంగీకరించు అవకాశం మ.3గం. వరకు	తెరువబడు తేదీ మ.3-30 గం.కు	ధరావత్తు సొమ్ము డిపాజిట్ రూ
చిట్యాల (నల్గొండజిల్లా)	21-8-86	4-9-86	6-9-86	6-9-86	2,000
కరీంనగర్ (పెద్దపల్లి రైల్ హెడ్ వద్ద హేండ్లింగ్& పిడబ్ల్యు కరీంనగర్‌కు రవాణా చేయుట లేదా వైసవర్సా (Vice Versa)	21-8-86	5-9-86	8-9-86	8-9-86	6,000

టెండరు ఫారములు మరియు వివరములకు ఒక్కొక్కదానికి రూ.30 (ముప్పది రూపాయలు మాత్రం) (తిరిగియివ్వబడదు) చెల్లించి మరియు ఇతర వివరములను వేర్‌హౌస్ మేనేజరు, సంబంధిత వేర్‌హౌస్ నుండి పొందవచ్చును. ఆసక్తిగలటెండరుదారులు టెండరు దాఖలు వరచుటకు ముందుగా తమ ప్రయోజనంకోసం పని స్వభావమును తెలిసికొనుటకు పనిచేయవలసిన స్థలమును సందర్శించవలసినదిగా సలహా యివ్వడమైనది. షరతులతో గల టెండర్లు మరియుధరావత్తు జతపర్చనిటెండర్లు ఖచ్చితంగాతిరస్కరించబడును

రిజిస్టర్డ్ లేబర్ కాంట్రాక్టు కోఆపరేటివ్ సొసైటీలు రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్‌సొసైటీగా లేదా తాలూకా కోఆపరేటివ్ ఆఫీసర్‌చే అటెస్టు చేయబడిన తమ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ మరియు బైలాస్ యొక్క కాపీని దాఖలు పర్చవలెను. వీటితోపాటు టెండరు ఎంక్వయిరీలో పాల్గొనుటకై సొసైటివారి తీర్మానమును జత చేయవలెను.

అన్ని విధాల భర్తీచేయబడిన టెండరులోపాటు ధరావత్తుసొమ్ముక్రింద రీజినల్ మేనేజరు, సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్, హైదరాబాదు పేర్న పొందిన డిమాండ్ డ్రాఫ్టును జరూరర్చి సీలువేసిన కవరుసందుంచి ఆ కవరు మీద పని పేరును స్పష్టంగావ్రాస్తు వీటితోపాటు తగిన అధికారిచే జారీ చేయబడిన సాల్వెన్సీ సర్టిఫికెట్ లేదా బ్యాంక్ రిఫరెన్సును దాఖలుపర్చవలెను. సదరు టెండరును రీజినల్ మేనేజర్, సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ వేర్ హౌసింగ్ సదన్, 1వ అంతస్తు గాంధీ భవన్ వెనుక, నాంపల్లి హైదరాబాద్ – 500 001 వారిచే పై తెలియజేయబడిన తేదీలలో మ. 3గంటల వరకు అందుకొనబడి, అదేరోజున మ.3-30 గంటలకు ప్రాంతీయ కార్యాలయంలో స్వంత బస్సు మీద హాజరుకాగోరు టెండరుదారులు సమక్షములో తెరువబడును.

హైదరాబాద్,
తేది : 16-8-86.

రీజినల్ మేనేజర్

శాంతి రక్షణసంఘం సభ్యులకు గుర్తింపుకార్డులు: డిసిపి మూర్తివెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 17

నగర దక్షిణమండలం శాంతి సంరక్షణ కమిటీ వందగంలో పరిమితం కాకుండా నాత పట్టణంలో ఇంకా కొంతకాలం కొనసాగుతుందని నగర డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ కె.ఎస్.యస్. మూర్తి వెల్లడించారు.

చాక్లోస్ ఫీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ లోనాల వందుగ ముందు ఏర్పాటు చేశామని ఆయన చెబుతూ, ఈ కమిటీ అధ్యక్షునిగా శ్రీ మనోహర్ రాజ్ కర్వేనా ఉపాధ్యక్షులుగా శ్రీ చౌదరి యస్. రహమాన్ ప్రధాన సలహాదారులుగా శ్రీ కేశవరావు జాదవ్, అడ్వైజేషన్ సెక్రటరిగా శ్రీ ఎస్.ఎ. మజీద్, కార్యదర్శిగా శ్రీ వి. బ్రహ్మానందచారి, సంయుక్త కార్యదర్శిగా శ్రీ శ్రీనివాస్ లాహోటి, ఎగ్జిక్యూటివ్ సెంబర్లుగా శ్రీయుతులు గుండి కృష్ణ, పండరీ (అడ్వకేట్), జి మహేశ్ గౌడ్, ఎం.డి. భాషా, ఎల్. సత్యనారాయణరెడ్డి, అంజనేయులు ఎం.ఎ. బుద్దూస్, దరనీదర్, ప్రసాద్, శిన్మ (అడ్వకేట్), డా॥ సిద్దిఖ్, సైయ్యద్ యూనుస్ హుసేని, విజయరాజ్ యాదవ్, కృష్ణ, ఏ.యస్, పి.వి. యస్, అహ్మద్ ఖాన్, వి. పాండురంగారెడ్డి, కె. రాజేశ్వర్ రావు, కరీం అలీ, శ్రీమతి యస్. పద్మావతి, డా॥ యస్. జయస్వామి కొనసాగుతాయని డి.సి.పి. శ్రీ మూర్తి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వీరి ఆధ్వర్యంలో ఎ.సి.పి. మరియు సర్కిల్ పోలీస్ స్టేషన్ల ఎరిధి శాంతి కమిటీ ఏర్పాటు చేస్తారని ఆయన స్పష్టం చేశారు.

శాంతి భద్రతలు పరిరక్షించుటకు ఈ కమిటీ పోలీసులకు సహాయకారిగా ఉంటారని, వీరికి కొన్ని సౌకర్యాలు కల్పిస్తూ గుర్తింపు కార్డులు కూడా ఇచ్చినట్లు శ్రీ మూర్తి వివరించారు. (కం)

ఎ.వి.ఎస్. రెడ్డి మద్దతు దార్ల విమర్శ: తె.దే. మహిళా విభాగం ఖండన

హైదరాబాద్, ఆగస్టు 17 :

సీనియర్ ఐ.ఏ.ఎస్, అధికారి ఏ.వి. ఎస్. రెడ్డికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇచ్చిన షోకాజ్ నోటీసుపై శ్రీ రెడ్డి మద్దతు దార్లు కొందరు ప్రశ్నించడాన్ని తెలుగు మహిళా విభాగం, తెలుగు విద్యార్థి ముషీరాబాద్ శాఖల నాయకులు తీవ్రంగా ఖండించారు.

మహిళాభాగం కో-ఆర్డినేటర్ శ్రీమతి వందన సుబ్బారావు, తెలుగు విద్యార్థి కార్యదర్శి శ్రీ కె. చంద్రమౌళిరెడ్డిలు సంయుక్తంగా విడుదల చేసిన ఒక ప్రకటనలో సాల్వేషన్ ఆర్మీకి చెందిన ఒక మేజర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ప్రశ్నించడమా ? అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

సైన్యంలో క్రమశిక్షణా రాహిత్యంగా ప్రవర్తించిన వ్యక్తిని సైనిక కోర్టుల్లో విచారించి నేరుగా జైలుకు పంపుకారనీ వాటిని సివిల్ కోర్టులు కూడా ప్రశ్నించలేవనీ, అలాంటిది ఏ.వి. ఎస్.రెడ్డిని అలాకాకుండా షోకాజ్ నోటీసుతో వదిలేశారనీ, సైన్యంలోలాగే శ్రీ ఏ.వి. ఎస్. రెడ్డి పట్ల వ్యవహరించిఉండాలని వారు పేర్కొన్నారు.

శ్రీ రెడ్డి ఐ.ఏ.ఎస్. పరీక్షను కూడా దొడ్డిదారినే రెండు పేపర్లు మాత్రమే రాసి పాసై సైన్యంకోటా క్రింద వచ్చారనీ వారు పేర్కొంటూ ఇలాంటి వ్యక్తి ఐ.ఏ.ఎస్, హోదాకు తగినవాడేనా ? అని ప్రశ్నించారు.

పి.టి.ఐ. టెలిప్రింటర్లకు టూవేచానల్ సదుపాయం

కరీంనగర్, ఆగస్టు 17 :

కరీంనగర్, విజయనగరం, విశాఖపట్టణం, అనంతపురం, కడప, వరంగల్లు జిల్లాలలోని పి.టి.ఐ టెలిప్రింటర్లకు టూవేచానల్‌ను ప్రవేశ పెడుతున్నట్లు ఎ.ఎ.ఎస్. ఐ.సి. డిప్యూటీ డైరెక్టరు ఆయాజిల్లాల పౌరసంబంధ శాఖాధికారులకు తెలిపారు.

చత్రినాక 521417, సూర్యాపేట ఐడి 522034 జిపంబో ద్రిడ్డి 42351, సుల్తాన్ బజార్ 42489. ప్రభాకర్ థియేటర్557281.

విద్యుత్ వినియోగదార్ల సర్వీసు కేంద్రాలు

హైదరాబాద్, ఆగస్టు 17 :

పాత బస్తీలో విద్యుత్ వినియోగదార్ల సౌకర్యానికి అరు సేవా కేంద్రాలు కొత్తగా నెలకొల్పామని సూపరింటెండింగు ఇంజనీరు శ్రీ జి.వి. రావు తెలిపారు. పాత బస్తీలో ఇదివరకే అరు కేంద్రాలు పనిచేస్తున్నాయి. ప్రతి ఒక కేంద్రంలో నెకను ఆఫీసరు ఉంటారు. వినియోగదార్లుతమ సమస్యలను టెలిఫోను ద్వారా తెలియ చేయవచ్చును. ప్రతి కేంద్రంలోను వాటి పరిధి క్రిందకు వచ్చే ప్రాంతాలు వాటి పేరు ప్రదర్శిస్తారు. కేంద్రాలు వాటి టెలిఫోను నెంబర్లు శాలిబండ: చంచల్‌గూడ 45024, సరోజినగర్ 557454, సంతోషనగర్ 239479, చాంద్రాయణకుట్ట 289411, చంచలాల్‌బరదారి 520286, రామాలయం 568163, బార్కినార్521106

మాడా పథకం క్రింద సూర్యాపేట కెనరా బాంకు బ్రాంచి రుణ పత్రాలను పంచుతున్న వరంగల్ డివిజనల్ మేనేజరు జి. వెంకట్రావు.

కెనరా బాంకు రుణాలు

సూర్యాపేట, ఆగస్టు 17

కెనరా బ్యాంకు స్థానిక శాఖవారు మాడా పథకం కింద సేద్యపు పంపులు, పంపునెట్లు, యితర వ్యవసాయావసరాలకు గాను ఏడు లక్షల 26వేల 500 రూపాయల రుణాలనువిడుదల చేశారు. డివిఆర్ పథకం కింద చేపల వలలు, కోళ్ళపారాలు కిరాణా, కటింగు దుకాణాలు, సైకిల్ షాపులు, హోటళ్లు, రిక్షాలుగాను మరో లక్ష 96వేల 600లు పంచారు. బ్యాంకు వరంగల్లు డివిజను మేనేజరు శ్రీ జి. వెంకట్రావు అధ్యక్షత వహించారు. స్థానిక శాఖ మేనేజరు శ్రీ ఎం. లక్ష్మీ నారాయణ రుణ వివరాలను తెలిపారు. గిరిజన సహకారసంస్థ చైర్మన్ శ్రీ ఎల్. సర్కింగ్‌నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

సహాయ కార్యక్రమాలకు రు. 2 కోట్లు : విశాఖ జిల్లా అధికారుల విజ్ఞప్తి

విశాఖపట్నం, ఆగస్టు 17 :

జిల్లాలో వివిధ సహాయ కార్యక్రమాలను అమలు జరిపేందుకు వెంటనే రు. 2 కోట్లు కేటాయించాలని విశాఖ జిల్లాఅధికారులురాష్ట్ర ప్రభుత్వాన్నికోరారు.

ఇటీవలి భారీవర్షాలకు జిల్లాలో రు. 603 లక్షల మేరకు నష్టం జరిగిందని ఒక్కమున్సిపల్ కార్పొరేషన్‌కే రు.300 లక్షల మేరకు నష్టం వాటిల్లిందనీ జిల్లాలో మొత్తం 600 ఇండ్లు, 381 చెరువులుదెబ్బతిన్నాయనిఅధికారులుచెప్పారు.

కువాయిట్ పెట్రోల్ ఉత్పత్తి తగింపు

కువాయిట్, ఆగస్టు 17

ఇటీవల కుదిరిన ఒపెక్ ఒప్పందం ప్రకారం తమ పెట్రోలియం ఉత్పత్తిని రోజుకు 9 లక్షల బేరల్స్‌కు కుదించాలని కువాయిట్ నిర్ణయించింది.

అమ్మకాలను కూడా విలిపి వేసినట్లు కువాయిట్ పెట్రోలియం సంస్థ తెలిపింది. ఉత్పత్తి తగ్గించినందున నూనె శుద్ధి కర్మాగారాల పని సామర్థ్యాన్ని తగ్గించే ఏర్పాట్లు కూడా చేశారు.

చర్మవ్యాధులు

(ఆస్త్మా, ఒళ్లు బలహీనతలకు)

నల్ల, దురద, బిళ్ళలుగా లేవటం, రంగు మచ్చలు, నల్ల రంగుమచ్చలు చేపంపొట్టు మాదిరిగా రోజూ రావటం, తిమ్మిరి, చుడుకు, ఇంకాఅన్ని చర్మ వ్యాధులకు ఆస్త్మా, దగ్గు, ఒళ్లు బలంలేనివారు జీవిత సుఖం లేని వాడు.

డా॥ఆర్.వి. రాజన్ గారు R.M.P. (ఇండియా)

ఈ క్రింది కేంద్రాలకు ప్రతి నెలా వస్తున్నారు. రోగము గలవాడు మా వైద్యుడిని వెంటనే సంప్రదించి, వారి సలహాతో మందువాడి నయము చేసుకొనడానికి ఈ సందర్భాన్ని వుపయోగించండి. సంప్రదించే ఫీజు 10రూపాయలు

సంప్రదించు వేళలు : ఉ. 10 నుండి సా. 4 వరకు.

19వ తేదీ	హైదరాబాదు	జాన్‌మహల్ హోటల్, అబిడ్స్ రోడ్.
20వ తేదీ	ఖమ్మం	కిన్నెర లాడ్జి, బస్ స్టాండ్ దగ్గర
21వ తేదీ	రాజమండ్రి	శాంతినివాస్ లాడ్జి, మెయిన్ రోడ్
22వ తేదీ	తాడేపల్లిగూడెం	తిరుమల గెస్ట్ హౌస్, రైల్వేస్టేషన్ ఎదుట.
23వ తేదీ	విజయవాడ	మోడర్న్ కేఫ్ సామారంగంచౌక్.
24వ తేదీ	గుంటూరు	ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్‌రోడ్
27వ తేదీ	తిరుపతి	భీమాస్ డీలక్స్, జి. కార్ వీధి,
28వ తేదీ	మద్రాస్	ఫుడ్‌ల్యాండ్స్ హోటల్, రాయపేట GH దగ్గర

KARTHIKEYA VAIDYASALAI-PALANI 624601 T N

మరో దశాబ్దానికి ఆసియాలో 'విశాఖ' పెద్దనగరం

కరీంనగర్, ఆగస్టు 17

రాష్ట్రంలో రెండు ప్రదేశాలు త్వరగా అభివృద్ధి చెందుతున్నాయని ప్రముఖ పత్రికా సంపాదకులు శ్రీ పొత్తూరి వేంకటేశ్వరరావు అన్నారు. కరీంనగర్ జిల్లా గోదావరి ఖనిలో ఈ పత్రికలో అనే పత్రికను ఆయన ప్రారంభించి ప్రసంగించారు.

రాష్ట్రంలో విశాఖ పట్టణం, గోదావరి ఖని త్వర త్వరగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం మరో పది సంవత్సరాలలో విశాఖపట్టణం ఆసియా పెద్దనగరంగా మారగలదని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో అక్షరాస్యత తక్కువ ఉందని. 1981 లెక్కల ప్రకారం సుమారు 30 శాతం అక్షరాస్యులే ఇక్కడ ఉన్నారని తెలిపారు.

పత్రికలు నిజం రాయాలని, లేకుంటే మనను మనం కించపర్చుకున్నట్లే కాక, సమాజాన్ని తప్పుడు మార్గం పట్టించినవారమౌతామని అన్నారు. రెండు రూపాయిలకు కిలో బియ్యం పథకం పరిశీలనది కాదని, దీనివల్ల ఆర్థిక పరిస్థితి కుంటుపడు తుందన్నారు.

ప్రముఖ జర్నలిస్టు శ్రీ బి. నాగేశ్వరావు మాట్లాడుతూ, కేరళ, తమిళనాడులలో పోలిస్తే మన రాష్ట్రంలో పత్రికలు కొద్దిగానే ఉన్నాయని, ఆ రాష్ట్రాల్లో అందరూ పత్రికా పఠనం చేస్తారని అన్నారు. ఆంధ్రపత్రిక స్వాతంత్ర్యోద్యమంలో తనవంతు కర్తవ్యాన్ని నెరవేర్చిందని శ్రీ కాశీనాథుని నాగేశ్వరావు సేవలను కొనియాడారు. ఆంధ్ర ప్రభ సేవలు కూడా మరువరానివి. ప్రజాజీవన పరిస్థితులు మెరుగవ టానికి పత్రికలు తోడ్పడాలని ఆయన అన్నారు. గోదావరి ఖని పారిశ్రామిక ప్రాంతంవల్ల చేకానికి కోటరూపాయల ఆదాయం వస్తున్నా ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదన్నారు.

జర్నలిస్టు శ్రీ స్వామి పత్రికలు ప్రజానుకూలంగా ఉండాలని కోరారు. సభకు కరీంనగర్ జిల్లా జర్నలిస్టు శ్రీజగన్ రావు అధ్యక్షత వహించగా స్థానిక లెక్చరర్ (శ్రీరామ సుధాకరర్ రాజు శాసన సభ్యులు శ్రీ మారెం మల్లేశం, జిల్లా వర్కింగు కర్నలిస్టుల యూనియన్ కోశాధికారి శ్రీ సరోజకుమార్ ప్రభృతులు పసంగించారు. (కం)

సాంకేతిక శిక్షణ కార్యక్రమం పునర్ వ్యవస్థీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 17

సాంకేతిక శిక్షణ కార్యక్రమాన్ని పునర్ వ్యవస్థీకరించడం అవసరమనే అభిప్రాయాన్ని కార్మిక శాఖ సమావేశం వెల్లడించింది.

దేశంలోని 1447 ఐ.టి.ఐలలో 823 మాత్రమే విస్తీర్ణ ప్రమాణాలను పాటిస్తున్నాయని సమావేశంలో తెలియ జేయబడింది.

కార్మిక మంత్రి శ్రీ సంగ్మా సమావేశానికి అధ్యక్షత వహించారు.

అనంతపురంలో రాష్ట్ర ఉత్పాదక మండలి

అనంతపూర్, ఆగస్టు 17

ఆంధ్రప్రదేశ్ ఉత్పాదకమండలి ఈ ఏడాదినుంచి రాయలసీమలో మధ్రోశాఖను ప్రారంభించింది. ఈ శాఖను అనంతపురంలో ఏర్పాటుచేశారు.

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయాల వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.ఎబెల్ ఈ శాఖలో పోస్టుగ్రాడ్యుయేట్ తరగతులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటయిన సమావేశానికి అనంతపురం కేంద్రంకోఆర్డినేటర్ ప్రొఫెసర్ టి.సుబ్బిరెడ్డి అధ్యక్షత వహించారు.

పాలిటెక్నిక్ పరీక్షలు వాయిదా

హైదరాబాద్, ఆగస్టు 17 :

ఈనెల 18వ తేదీ నుండి జరుగాల్సిన పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం పరీక్షలు, ఐదవ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేసినట్లు రాష్ట్ర పాలిటెక్నిక్ విద్యార్థుల బర్య కార్యాచరణ సమితి కన్వీనర్లు శ్రీయుతులు పి.రాణీ. పీ.వి. రమణారావు జితేంద్రనాథ్‌రెడ్డిలు సోమవారం ప్రకటనలో తెలిపారు.

బహిష్కరించిన పాలిటెక్నిక్ పరీక్షలు కూడా తిరిగి నిర్వహిస్తారని తమకు సాంకేతిక విద్యాశాఖ మంత్రి శ్రీ అయ్యన్న పాత్రుడు హామీ ఇచ్చారని వారు తెలిపారు.

పరిసమాప్త వగడుపై ఒక్కొక్కటి రూ. 1000లు విలువ గల 6,00,000లు 14% వెయ్యేళ్లు రిడీమబుల్, నాన్-కన్వర్టిబుల్ బాండులు, మొత్తం రూ. 60 కోట్ల విలువైన విడుదల

వెయ్యి లాభాలు

- సంవత్సరానికి 14% వడ్డీ
- వడ్డీ కూపన్లకి రెండు పర్యాయాలు
- ★ నాన్‌మ్యూచ్యులేటివ్ 6 నెలల కొకసారి వడ్డీ చెల్లింపు బాండులతో సహా ముందుగానే తారీఖు వ్రాసిన వడ్డీ వారంటులు
- ★ మ్యూచ్యులేటివ్ : సంవత్సరానికి లాభం 22.5% (7 సంవత్సరాలలో రూ. 1000లు రూ. 2578లు పెరుగుదల.
- మొదట రోజు నుండే వడ్డీ దరఖాస్తు తప్పును అందుకున్న రోజు నుండే చెల్లింపు.

పన్నులో-పోనంగా లాభాలు

- సెక్షన్ 80 ఎల్ అంతర్గతంగా ఆదాయం పన్ను మినహాయింపు.
- వడ్డీ మొత్తం మొదట మైనప్పుడికి మూలం నుండి పన్ను మినహాయింపు ఉండదు.
- పై పరిమితి ఎమీ లేకుండా సంవత్సరపన్ను మినహాయింపు.
- ఆదాయపుపన్ను చట్టం సెక్షన్ 11 క్రింద్రుగా వారిబుల్/రెసిడియల్ ట్రస్టులకు పన్నులో ప్రత్యేక లాభాలు.

తేలికగా సొమ్ము సేకరించడం

- బాంకు మీద సంతకంచెట్టి మరియు బాంకును బట్టికరి అందజేసి తేలికగా బదిలీ చేయవచ్చు.
- దేశంలోని పెద్ద స్టాక్ ఎక్స్ఛేంజిలలో అమోదన క్లిప్తి, బొంబాయి అహమ్మదాబాద్, కలకత్తా, మద్రాసు, కాన్పూరు బారియానా బెంగుళూరు.
- చిన్న పెట్టుబడిదారులకు తిరిగి కొనుక్కునే సదుపాయం మొదటి సంవత్సరం తర్వాత రు. 49,000 వరకు. అంతకు సంవత్సరానికి రు: 2 కోట్లకి లోబడి.
- 7వ సంవత్సరాంతానికి. బాండు విలువను పరిసమాప్త విలువపై విధించుకోవడం.

పూర్తి భద్రత

- కంపెనీ పూర్తి స్థిరాస్తులపై పూర్తి హక్కు.
- వేలంపాటల గ్యారంటీ/దరావతు సొమ్ములు/బ్యాంకు గ్యారంటీలకు బదులుగా ఎన్ హెచ్ పిసికి వెయ్యేళ్లకి అంగీకారం.

వెయ్యేళ్లెందుకు

- పబ్లిక్ ట్రస్టులకు పెట్టుబడులకుగాను మహారాష్ట్ర ప్రభుత్వ అనుమతి.
- బాండును పబ్లిక్ వెయ్యేళ్లకి అమోదించేందుకు గుజరాత్ ప్రభుత్వాన్ని కోరడమైనది.

NHPC BONDS

ఇష్యూ ఇవేళ ప్రారంభం అవుతూంది.

నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్

(భారత ప్రభుత్వ సంస్థ)

Sobhaya/482/86/TL

అనంతపురంలో ఆధ్యాత్మిక ప్రవచనాలు

అనంతపురం, ఆగస్టు 17

అనంతపురంలోని శ్రీ పడ్డపు రాజ్యలక్ష్మమ్మ ఆశ్రమంలో గతనెల రోజులుగా శ్రీ రామకోటి రామకృష్ణానందస్వామి చేసిన ఆధ్యాత్మికోపన్యాసాలు ముగిసిన సందర్భంగా భక్తులు ఆయనకు రూ 2000లు సమర్పించారు.

ఈ నెల రోజులు శ్రీ స్వామి ఉదయం సాధనాపద్ధతులను సాయంత్రం నిత్య జీవితంలో గీతా ప్రయోజనం గురించి వివరించారు. ముగింపు ప్రసంగంలో నెల రోజులుగా తాను చేసిన బోధనలను ఆసక్తిగా తరించాలని ఆయన ప్రజలను ఆశీర్వదించారు. శ్రీ ఎన్. రామారావు కృతజ్ఞతలు తెలిపారు. (వి)

నల్లగొండజిల్లా మేళ్ళచెరువు మండల కేంద్రములో శాఖా గ్రంథాలయమును ప్రారంభిస్తున్న రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి శ్రీ యం. నర్సింహులు. జిల్లా గ్రంథాలయసంస్థ అధ్యక్షుడు జె. మార్కండేయులు, శ్రీ చందర్ రావు ఎం.ఎల్.ఎ. గలరు.

హోం గార్డ్స్ పతకాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 17 :

ప్రతిభావంతమైన సేవలకు రాష్ట్రపతి ఈ స్వాతంత్ర్యదినాన రాష్ట్రానికి చెందిన నలుగురు అధికారులకు హోం గార్డ్స్, పౌరరక్షణ పతకాలు ప్రకటించారు.

వారిపేర్లు : శ్రీ పిట్లరాజ్ వెంకటేశ్వర్లు (కంపెనీ కమాండర్). శ్రీ గోవింద్ లాల్ పరాశర్ (కంపెనీ కమాండర్) శ్రీ ఎ. గుండూ రావు (ప్లాటూన్ కమాండర్), శ్రీ ఎ. నారాయణ (హోంగార్డ్).

వె. త. నాయకులో చీలిక: లచ్చన్నపై ఆరోపణ

విశాఖపట్నం, ఆగస్టు 17:

వెనుకబడిన తరగతుల నాయకుల మధ్య ఆపార్థం సృష్టించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని శ్రీ గొట్టు లచ్చన్న ఆరోపించారు. ఇటీవల రౌండ్ టేబుల్ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘం అధ్యక్షుడు శ్రీ బాలాగౌడ్ గాని, సీనియర్ నాయకుడు శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీని గాని ఆహ్వానించకుండా తన బాక్కుడినే ఆహ్వానించడంలో ప్రభుత్వ ఉద్దేశ్యం ఇదేనని ఆయన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

శాసనసభలో ప్రతిపక్ష కాంగ్రెస్(ఐ) నాయకుడినికూడా రౌండ్ టేబుల్ సమావేశానికి ఆహ్వానించక పోవడాన్ని ఈ సందర్భంగా శ్రీ లచ్చన్న ప్రస్తావించారు. ఇదంత ప్రశాస్త్రీయ సూత్రాలకు విరుద్ధమని ఆయన అన్నారు.

అధికారుల నిర్లక్ష్యమే బాలిక మృతికి కారణం

హైదరాబాద్, ఆగస్టు 17 :

స్థానిక ఆనంద్‌నగర్ కాలనీలో నాలుగేళ్ల బాలిక డ్రయిన్‌లో పడి మృతి చెందడానికి మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని నగర యువజన కాంగ్రెస్ (ఐ) సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. మదన్‌మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.

నగరంలో అనేక ప్రాంతాలలో మ్యాన్ హోల్‌లపై మూతలు లేకుండా వున్నాయని, అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ నిర్లక్ష్యాన్ని విడనాడి తగిన చర్యలు తీసుకోకపోతే మలక్‌పేట యువజన కాంగ్రెస్ రిలే నిరాహార దీక్షలు చేపట్టగలదని ఆయన హెచ్చరించారు.

జి. కె. రెడ్డికి రాజాలక్ష్మి అవార్డు

మద్రాసు, ఆగస్టు 17

ప్రముఖ జర్నలిస్టు శ్రీ జి.కె. రెడ్డికి 1986 రాజాలక్ష్మి అవార్డు బహూకరించడానికి నిర్ణయించినట్లు ప్రకటించారు.

నవంబరు 19వ తేదీన మద్రాసులో ఈ అవార్డును బహూకరిస్తారు. శ్రీ జి. కె. రెడ్డికి రు. 15 వేలు నగదు, సైటేషన్ ఇస్తారు. న్యూజెర్సీలోని తెలుగు అంతర్జాతీయ సమితి సహకారంతో డా॥ కె. వి. రావు, డా. జ్యోతిరావు ఆయనను అమెరికాకు ఆహ్వానిస్తారు.

శ్రీ రెడ్డి 'ది హిందూ' పత్రికకు ముఖ్య ప్రతినిధిగా వున్నారు. అయనకు గతంలో జర్నలిజంలో చూపిన ప్రతిభకు పురస్కారంగా అవార్డు, న్యూయార్క్ కౌన్సిల్ ఆఫ్ ఫారిన్ రిలేషన్స్ వారి సైటేషన్, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ గౌరవ డి. లిట్ లభించాయి.

మన దేశం
మన ప్రజ
మన చరిత్ర
మన సంస్కృతి
మాతృ దేశం పట్ల
మనకుగల గర్వం
ఆంగ్లేయులతో పోరాడి
స్వాతంత్ర్యాన్ని సంపాదించుకునే
శక్తిని ప్రసాదించాయి.

ఆ జ్వాలను మరల రగల్చండి.

ఆ గర్వంతోనే భారత దేశాన్ని
భారీ పారిశ్రామిక దేశాలలో ఒకటిగా
రూపొందించుకున్నాము
దేశవిచ్ఛిన్నతా శక్తులతో పోరాడి
భారత దేశ సమైక్యతా సంరక్షణ సాధనలో
అదే గర్వం నిరంతరం
బంధిస్తుంది మనలనందరను ఐకమత్యంతో.

ఆ పవిత్ర భావన.

davp 86/175

ఆంధ్రపత్రిక

శ్రీ పలెంకి శంభుప్రసాద్
సంపాదకుడు : 1938-1972.

ఒదులెయవి యొనరించిన నరవర యప్పియము తవ మనంబునకిగు దా
వాదులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

గంటల పంచాంగం

శ్రీ క్షయనామ సం. శ్రావణమాస శు. చతుర్థి : సోమవారం

1986వ సం. ఆగస్టు 18: సోమవారం శు. చతుర్థి. రా. 2-48. ఉ. షా. వ 10-17. వర్జ్యం : వ. 1.58 మొదలు 3-26 వరకు.

1986వ సం. ఆగస్టు 19: మంగళవారం శు. పూర్ణిమ : రా. 12-24. శ్రవణం:వ. 8.26. వర్జ్యం : వ. 12-11 మొదలు 1-41 వరకు.

శ్రీ క్షయనామ సం. శ్రావణమాస శు. చతుర్థి 18-8-1986 సోమవారం



క్షయ రోగం - 2

క్షయరోగ కారణాన్ని గురించి, రోగ విస్తరణ దానికి తోడ్పడే పరిస్థితులను గురించి గత వారం తెలియజేసాము.

వాతావరణంలో మనచుట్టూ ఎన్నో రకాల క్రిములు ఉంటాయి. వాతావరణం లోకి క్షయరోగ క్రిములను విసర్జించే రోగుల వల్లనే ఇతరులకి రోగం రావటం జరుగుతుంది. మామూలుగా రోగి దరిదాపులలో ఉన్నవారికి, రోగినుంచి అధికంగా క్రిములు విసర్జింప బడుతున్నప్పుడు రోగం వచ్చే అవకాశాలు ఎక్కువ.

ప్రైమరీ కాంప్లెక్స్

మొట్టమొదటి సారిగా క్షయరోగ క్రిమి శరీరంలో ప్రవేశించినప్పుడు శరీరంలో జరిగే మార్పులను ప్రైమరీ కాంప్లెక్స్ అని అంటారు.

క్షయరోగ క్రిమి ఊపిరితిత్తులలో చిక్కుకున్న భాగంలోను, ఆ భాగానికి సంబంధించిన లింఫ్ గ్రంథులలోను జరిగే మార్పులను ప్రైమరీ కాంప్లెక్స్ అని వ్యవహరించటం జరుగుతుంది. ఈ మార్పులు జరగటానికి దాదాపు నాలుగు వారాలు పట్ట వచ్చును. దీనివల్ల ఏ లక్షణమూ బయటకి కనబడక పోవచ్చును. కొన్నాళ్ళ తర్వాత ఆ భాగంలోని వాపు తగ్గటం, లింఫ్ గ్రంథులు యథా స్థితిని పొందటం జరుగుతుంది. ఇలా జరిగిన తర్వాత క్షయ రోగ నిరోధక శక్తి శరీరంలో పెంపొందుతుంది. ఈ సమయంలో "మాంటో టెస్టు" చేసినప్పుడు 'పాసిటివ్" అవుతుంది.

కానీ కొన్ని సందర్భాలలో పైవిధంగా రోగం సమసి పోకుండా మరి కొన్ని ఇతర మార్పులను కలిగించటం జరుగుతుంది. దీనిని "ప్రోగ్రెసివ్ ప్రైమరీ కాంప్లెక్స్" అని అంటారు.

చిన్న పిల్లలలో ఛాతీ మధ్య భాగంలోని లింఫ్ గ్రంథులు బాగా వాచి పోవటం వాటి వత్తిడివల్లగాలిగొట్టంమూసుకు పోవటం తద్వారా ఆ భాగానికి సంబంధించిన ఊపిరితిత్తుల భాగం కుచించుకు పోవటం జరిగే అవకాశం ఉంటుంది.

గాలిగొట్టాలు చివరిభాగాలు వాయటం వల్ల దగ్గు, కఫం రావటం, ఊపిరితిత్తుల పైపొరల మధ్య ద్రవం చేరటం, ఊపిరితిత్తులలో వాపు లేర్పడటం, శరీరం అంతటా రోగం ప్రాకటం, మెదడు పై పొరవాయటం (మెనింజైటిస్), మూత్రపిండాలకి, వెన్నెముక మొదలయిన శరీర భాగాలకి రోగం విస్తరించటం ప్రైమరీ కాంప్లెక్స్ విస్తరణ పొందటం వల్ల రాగల అవాంతరాలు.

రోగ విస్తరణ మార్గాలు

గాలిగొట్టాలద్వారా ఊపిరి తిత్తులలోని ఇతర భాగాలకి రోగం విస్తరించే అవకాశం ఎక్కువ.

కఫంద్వారా ఈ రోగకారక క్రిములు గొంతు భాగానికి, కఫాన్ని మింగటంవల్ల కడుపు, ప్రేవులు మొదలయిన వాటికి రోగం సంక్రమించే అవకాశం ఉంటుంది.

లింఫ్ నాళాలద్వారా రోగం లింఫ్ గ్రంథులకో తద్వారా రక్తానికో చివరికి అన్ని శరీరభాగాలకు ఈ రోగం వ్యాప్తి చెందవచ్చును.

ఊపిరితిత్తులనుంచి వెళ్ళే రక్తనాళాల ద్వారా పరాసం రక్తంలో ఈ క్రిములు కలసిపోయి, తద్వారా శరీరం అంతటా గాని, శరీరంలోని కొన్ని భాగాలకిగాని వ్యాపించే అవకాశం ఉంటుంది.

రోగ లక్షణాలు

చంటిపిల్లలలో ఎక్కువగా ప్రైమరీ కాంప్లెక్స్ ఉన్నప్పుడూ ఆకలి లేమి, కారణం లేకుండా అస్వస్థమనం ఏడుస్తూ ఉండటం, బరువుతగ్గటం మొదలయిన లక్షణాలు కనబడుతాయి. దగ్గు పెద్దగా లేకపోవటం ఒక విశేషం. అరుదుగా ఛాతీ భాగంలో పిల్లికూతలు వినిపించవచ్చును. మిగతా వివరాలు వచ్చేవారం తెలుసుకుందాము.

—డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

ఉత్తరకాండ

—యమిజల పద్మజాప్రసాదు—

23 వ సర్గ

తేతు సర్వేను విక్రాంతా దైత్యా బలబలాన్వితః
నానా ప్రహరణా స్తత్ర ప్రహృష్టా యుద్ధ దుర్మదాః 7

యుద్ధం అంటే వాళ్ళకి బాలా సరదాగానే ఉంది. అందరూ బాగా పర్యాలోచించే బలవంతులే. వివిధాయుధాలు ఉపయోగించే యోధులే. పరమానందంగా కావిఋణ్ణి ఎదుర్కొన్నారు.

శూలై స్త్రిశూలైః కరిభిః పట్టిశానీ పరశ్వధైః
అన్యోన్యం దిదిరుః క్రుద్ధాః రాక్షసా దానవా స్తథా 8

శూలాలూ త్రిశూలాలూ ఇనుప రోకళ్ళు, గునపాలూ పట్టాకత్తులూ, గొడ్డళ్ళు ఉపయోగించి ఆ దైత్యులూ యీ రాక్షసులూ పరస్పరం మోరంగా పోరాడి చితకకొట్టుకున్నారు.

లేషాంతు యుధ్యమానానాం సాగ్ర స్సంవత్సరో గతః
సబాస్య తరయో స్తత్ర విజయోవా క్షయోఽపివా

అలా ఉద్ధతంగా యుద్ధంచేస్తూ వారు పూర్తిగా ఒక సంవత్సరం మొత్తుకున్నారు. కానీ వీరు గెల్చారనిగాని, వారు ఓడిపోయారనిగాని అనడానికి సందు లేదు. [కయ్యం సమంగా సాగింది]

తతః పితామహ స్తత్ర త్రైలోక్య గతి రవ్యయః
అజగామ ద్రుతం దేవో విమాన వర మాస్థితః 10

అంతట తాత అక్కడకు విమానారూఢుడై దయచేశాడు. ఇటూ అటూ వరాలిచ్చినవాడు కదా! ఎక్కడికైనా రాగలడు... వచ్చాడు.

(సశేషం)

గ్రామాలలో భూముల లెక్కలతయారీ

ఎంతోకాలంనుండి పాతుకుపోయిన గ్రామాధికారుల వ్యవస్థ 1984 జనవరిలో రద్దయ్యింది. వ్యవస్థ రద్దు జేసినతరువాత ప్రజలకు అంతకన్నా మంచి వ్యవస్థను ఏర్పాటు చెయ్యవలసిన అవసరం ఏర్పడింది. కాని సుప్రీంకోర్టులో గ్రామాధికారులు దాఖలుచేసుకొన్న పిటీషను విచారణ వల్ల చాలా కాలహరణం జరిగిపోయింది. అందుచేత గ్రామాలలో భూములకు సంబంధించిన లెక్కలు అస్తవ్యస్థము కాకముందే, లెక్కల పరిష్కారానికి సులభమైన, శాస్త్రీయ పరిష్కారమార్గము వెతకవలసివున్నది ఈ విషయములో రైతుల పాస్ పుస్తకం ప్రధానపాత్ర వహిస్తుంది.

ఇదివరలో పట్టాదారు పాస్‌పుస్తకము ఇచ్చారు. కాని అది అందరికీ అందలేదు. కొయింటు పట్టాలు విడదీసి పాస్ పుస్తకములో నమోదు చేయనందున 1972 మే1వ తేదీన ఇచ్చిన భూమిలకు బదులాయింపు నిషేదపు ఆర్డినెన్సువల్ల పట్టాభ్రాన్సఫర్ జరగనందున అదుపరి 1984లో గ్రామాధికారుల వ్యవస్థ రద్దు వలన భూములకు సంబంధించిన వివరములు ప్రభుత్వము వద్ద లేవు. భూములకు సంబంధించి ప్రధానమైన : 10 (1) ఎకౌంటులో ఒకరికి గానిఅంతకంటే ఎక్కువ రైతులకు చెందిన మెరక లేక మాగాణి భూములు నమోదు అయివుండేవి. ఆ పట్టాదారు తన భూమిలో కొంతభాగము అమ్మినపుడు అమ్మినవారి పట్టాలో నుండి కొన్న వారి పట్టాలోనికి ఆ పట్టా నెంబరుతోనే మార్చిడి జరిగేది. అందువలన ఒక రైతుకుగల భూమి అనేక పట్టాలలోను, ఒక పట్టాలో అనేక మంది రైతులకు భూమి ఉండేది. దీనితో శిస్తులు చెల్లించేటపుడు ఒకడు చెల్లించిన శిస్తు మరొకరిపేర నమోదవుతుండేది.

ప్రస్తుతము గ్రామాలలో వున్న పట్టానెంబర్లు రద్దుచేసి గ్రామాలలోని ప్రతిరైతుకు పట్టాదారు నెంబరు ఇవ్వవలసివుంది. ఆ పట్టాలో ఒక రైతుకుచెందిన నెంబరుమాత్రమే నమోదు చేయవలసుంది. ఒకవేళ ఆ పట్టాదారు ఆ గ్రామంలోగల యావత్తు భూమిని అమ్ముకున్నట్లయితే ఆ పట్టాదారునికి వేరే పట్టా ఇవ్వాలి. సబ్‌డివిజనల్ అకౌంట్సు తయారుచేయుటకు సర్వేయరు ద్వారా సర్టిఫై చేయబడిన కాపీద్వారా ఎఫ్. ఎమ్. బి లో మార్పులు చేయాలి. ఈ మార్పులు అన్నీ చేయడానికి ముఖ్యంగా ప్రభుత్వంవద్ద భూములకు సంబంధించిన లెక్కలు సరిగా లేనందున భూమిగల రైతుకే డిక్లరేషన్ ద్వారా తనకు గల భూముల వివరములను, నిర్ణీత కాలములోగా దాఖలు చేయాలని కోరాడు.

డిక్లరేషన్ మూడు ప్రతులలో వుండాలి. దాఖలు చేసిన డిక్లరేషన్ కాపీలను నెల రోజుల పాటు గ్రామ పంచాయితీ కార్యాలయము లోపల వుంచాలి. ఏ విధమైన అభ్యంతరము వున్నట్లయితే నెల రోజుల లోగా మండల రెవిన్యూ అధికారి అభ్యంతరము తెలుపాలి. ఏ విధమైన వివాదము లేని భూములకు సంబంధించిన డాక్యుమెంటరీ సాక్ష్యం చూపిన తర్వాత మండల రెవిన్యూ అధికారి పట్టాదారు పాస్ పుస్తకములో నమోదు చేయాలి. వివాదాస్పదమైన డిక్లరేషన్లపై మండల రెవిన్యూ అధికారి సంబంధిత రైతులకు నోటీస్ ఇచ్చిన తరువాత గ్రామములో బహిరంగ విచారణ భూమిపై గల హక్కు నిర్ధారణ చేయాలి. మండల రెవిన్యూ అధికారి ఇచ్చిన తీర్పుపై రెవిన్యూ డివిజనల్ అధికారి, ఆపైన జిల్లా కలెక్టర్ గారికి అప్పీలు చేసుకొనుటకు అవకాశము కల్పించాలి. పాస్‌పుస్తకము రెండవ భాగములో భూమిశిస్తు చెల్లింపులగూర్చి మూడవ భాగములో భూముల బహుమతి, అమ్మకం, తాకట్టు, కవులు లావాదేవీల వివరములు వుండాలి.

డిక్లరేషన్‌లను రైతులనుండి తీసుకొనేముందు కొంతకాలంపాటు రిజిస్ట్రార్ కార్యాలయములలో కొనుగోలు అమ్మకములు మొదలగునవి నిలుపుచేయవలసి వుంటుంది.

పట్టాదారు పాస్‌పుస్తకమును అధికారయుతమైన పత్రముగా ప్రకటించాలి. దీనికి చట్టపరమైన హక్కు యివ్వాలి. దీనిపై మార్కెట్‌విలువలో 75 శాతం వరకు అప్పుపొందుటకు అర్హతగా ప్రకటించాలి. ఆ రైతులు అపరిమితిలోపు విచిదరకాల దుణాలు అనగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక దుణాలనుపొందవచ్చును. డిసెంబరు 31వ తేదీ నాటికి పట్టాదారు లందరికి కొత్త పాస్ పుస్తకాలు ఈ కాల పరిమితిలో వలె ఇచ్చుటకు దృఢమైన నిర్ణయము తీసుకొనాలి.

గ్రామాలలో భూములకు జననమరణ లెక్కలు నమోదు చేయుటకు పట్టుపుల సెన్సెస్ తీసుకొనుటకు 5,6 గ్రామములకు ఒకవిలేజ్ అసిస్టెంటును నియమించుట జరిగింది. ఇవన్నీ సక్రమంగా నిర్వహించుట అసాధ్యము. అందువలన 5,6 గ్రామాలకు రెవిన్యూ లెక్కలు, విధులు నిర్వహించుటకు గాను ఒక విలేజి అసిస్టెంట్, అభివృద్ధిపనులు నిర్వహించుటకుగాను ఒక విలేజి డవలెప్‌మెంట్ ఆఫీసరు, పెద్దపెద్దగ్రామాలలో పంచాయతీ గుమస్తాలు వుంటున్నారు. ప్రజలకు కావలసిన అస్తి సర్టిఫికేట్స్ అదాయమునకు సర్టిఫికెట్స్ పొందుటకు చాలా శ్రమ, కాల వ్యయం జరుగుతోంది. గ్రామాలలో ప్రభుత్వానికిచెందిన ఆస్తులు అనగా చెట్లువగైరా కావలాకుకూడా సరియైన వ్యక్తి లేనందున చెట్లను విచక్షణారహితముగా నరికివేస్తున్నారు. విలేజ్ డెవలప్‌మెంటు ఆఫీసర్లను, విలేజ్ అసిస్టెంట్స్‌ను, పంచాయతీ గుమస్తాలను ఒకే కేడరుక్రింద తీసుకువచ్చి గ్రామాలలో జరుగు రెవిన్యూ, పంచాయితీ అభివృద్ధి కార్యక్రమాలను చూచుటకుగాను ప్రతి గ్రామానికి ఒకరినినియమించినట్లయితే ప్రజలకు అందుబాటులో అన్ని సౌకర్యములు లభించే అవకాశము వుంటుంది. పై విషయములు అన్నీ క్షుణ్ణముగా పరిశీలించి తగు నిర్ణయం వెంటనే తీసుకుంటే రైతులకు ఉపయోగం కలుగుతుంది. లేనట్లయితే మన గ్రామీణ వ్యవస్థ చిన్నాభిన్నమయ్యే ప్రమాదమున్నది.

—యెర్నేని నాగేంద్రనాథ్

క్షయరోగ క్రిమి

క్షయరోగ క్రిమి విసర్జించిన ఉమ్మి ఎండిపోయి, ఆ ఉమ్మిలోని క్రిములు గాలిలో కలిసి, ఆ గాలి పీల్చిన వారికి రోగం వ్యాపించటం జరుగుతుంది. ఈ క్రిములు ఎండకు, వేడికి, చల్లదనానికి, తేమకు, పొడికి, వర్షానికి, గాలికి, ఆమ్లాలకు, క్షారాలకు, రసాయనాలకు, మందులకు, వాడిన కొద్దీ తట్టుకొని బతికి వుండగలవు. ఇవి ఎక్కువ కాలం బతికి వుండగలవు. ఇవి ఎక్కువ కాలం బతికి వుండటం వల్ల రోగం వ్యాప్తి చెందటానికి అవకాశం ఎక్కువ.

క్రికెట్ పిచ్చి

త్రేతాయుగం, ద్వాపర యుగం, రాతి యుగం మాదిరి, ప్రస్తుత కాలాన్ని 'క్రికెట్‌యుగం' అంటే బావుంటుందేమో!

క్రికెట్ ఆడబోతున్నారంటే చిన్న పిల్లవాడి దగ్గర నుండి ముసలి వాళ్ళ వరకు ఎంతో ఆసక్తిని, ఉత్సాహాన్ని కనపరుస్తాడు. మూలన పడివున్న పాత రేడియో కాస్తా 'రిపేరు' చేయిస్తాడు. ముఖ్య అవసరాలను సైతం అని బ్యాటరీలను తెచ్చి వేస్తాడు. ఎందుకంటే 'మంచిమాడ్'లో ఎక్కడ కరెంటు పోతుందోనని భయం. రేడియోలో ఎంత ముఖ్య విషయాలపై ప్రసారం వస్తున్నా, వార్తలు వస్తున్నా, చివరికి మూడవ ప్రపంచ యుద్ధం రాబోతుంది అని హెచ్చరిస్తున్నా, ఏ మాత్రం పట్టించుకోని ప్రబుద్ధులు, క్రికెట్ కామెంటరీ వస్తోందంటే బాబు ఎగిరి గంతేసి రేడియోలను అన్ చేసి త్వరగా స్టేషన్ తగలక పోయే పరికి దానిని వినేరికొద్దే పరిస్థితికి వస్తాడు. క్రికెట్ కామెంటరీ వచ్చేటప్పుడు ప్రక్కవాడు దగ్గినా, తుమ్మినా, మాట్లాడినా వాడి పీపు పగిలినట్లే! ఏ పుణ్యాత్ముడన్నాడో కాని క్రికెట్ పై ఓ చక్కటి నిర్వచనాన్ని ఇచ్చారు. క్రికెటర్లకు, క్రికెట్ అభిమానులకు కాస్త బాధ కల్గినా, ఆయన చెప్పిన మాటలలో ఏదో మూలన కాస్త నిజం దాగి వుందనిపిస్తుంది. "పదకొండు మంది పూల్స్ అడుతుంటే పదకొండు వేల మంది పూల్స్ చూస్తుంటారు" అని. ఇది ఇతర దేశీయులకు వర్తిస్తుందో లేదో గాని, మన దేశీయులకు మాత్రం పూర్తిగా వర్తిస్తుంది. పై వాక్యానికి చివరలో 'వింటుంటారు' అని కూడా చేరుస్తే బావుంటుందేమో!

ఏమైనా నేడు క్రికెట్ ఎంతో ఆసక్తికరమైన ఆటగా రూపుదిద్దుకొంది. ఇంట్లో భార్యకు జబ్బు చేసినా ఆఫీసుకు సెలవు పెట్టని వ్యక్తులు సైతం క్రికెట్ మాడడానికి సెలవు పెడుతున్నాడు. ఎప్పుడూ ఏదో పనిలో నిమగ్నమయ్యే బిజీ వ్యక్తులు సైతం క్రికెట్ నిమిత్తమై గంటలు, గంటలు సమయాన్ని వృధా చేస్తున్నారు. పాఠ్యపుస్తకాలపై ఏ మాత్రం శ్రద్ధ చూపని విద్యార్థులుసైతం కామెంటరీ తెల్లవారు ఝామున వస్తున్నా, అలారం పెట్టుకొని అదేపనిగా లేస్తున్నారు. దీన్ని క్రికెట్ పిచ్చి అనక మరేమంటారు. వాహనాలపై వెళ్తూ చెవిదగ్గర పాకెట్ రేడియోలను పెట్టుకొనివినేవాళ్ళు కళాశాలలో ఒకవైపు లెక్చరర్ పాఠం చెప్తుంటే మరొకవైపు చిన్న సౌండ్‌తో కామెంటరీ వినే విద్యార్థులు అపీసుల్లో పని మానేసి కామెంటరీవినే ఉద్యోగస్థులు స్పోర్ట్‌వ్యాఖ్యాయేషన్‌లో సైతం పేపర్లు దిద్దుతూ కామెంటరీ వినే లెక్చరర్లు, 'బ్యాంకు'ల దగ్గర, 'టీ' కొట్ల దగ్గర, హోటళ్ళలో పెద్ద సౌండ్‌తో రేడియోలను పెడితే గుంపులు గుంపులుగా నిలబడి కామెంటరీ వినే వ్యక్తులు నేడు కోకొల్లలుగా తయారైనారు.

సినిమా హీరోలకు- హీరోయిన్లకు అభిమానసంఘాలు అభిమానులు వున్నట్లుగానే క్రికెటర్లకు కూడా అభిమానులు తయారవుతున్నారు. క్రికెట్ జరిగేటప్పుడు ఎవరు ఎంతస్కోరు చెయ్యగలరనే విషయంపై వందాలను కాస్తున్నారు. తమ అభిమాన క్రికెటర్ సెంచరీ సాధిస్తే కామెంటరీ వినేవాళ్ళు స్వీట్స్‌ను పంచి పెడుతున్నారు.

రానురాను మనదేశంలో క్రికెట్ జరుగుతుందంటే అక్కడ కళాశాలను, ప్రభుత్వ కార్యాలయాలను మూసుకోవాల్సిందే! క్రికెట్ ఆటవల్ల పరోక్షంగానీ, ప్రత్యక్షంగాగానీ ఎంతడబ్బు ఖర్చు అవుతుందో ఎంతకాలం వృధా అవుతుందో క్రికెట్ పిచ్చివున్న ప్రతి వ్యక్తి ఒక్కసారి ఆలోచిస్తే కనీసం కొందరినైనా ఇబ్బంది నుండి తొలగించిన వారవుతారు. మన జాతీయ ఆట హాకీకి ఇంటర్ డిపార్టుమెంటులు ఉండి ఉంటే మన వాళ్ళు ఏనాడో ప్రపంచ ఛాంపియన్స్‌గానే వుండిపోయేవాడు!

—చేగిరెడ్డి సత్యనారాయణరెడ్డి

మాగ్రామ దుస్థితి

అయ్యా, మా గ్రామము కందుకూరు మండలములో నున్న పాలూరు దొండపాడు గ్రామములు. మా పంచాయితీ కనీస సౌకర్యములు నోచుకోలేదు.

మాకు కనీస సౌకర్యము అయిన రోడ్డు మార్గము యింతవరకు లేదు. ప్రజలు నిత్య అవసరములై సమీప మండలము కందుకూరు పోవలసినంతే దారిమార్గములేదు. కనీసం కాలిబాటకూడా సరిగా లేదు, అదియును వర్షకాలము జలమయములో నిండి యుండును.

మా గ్రామము యందు గర్భిణీస్త్రీలు బాధపడుచున్న సమీప మండలము కందుకూరు తీసికొని పోవుటకు దారి మార్గము లేక ఒక దోరీ కట్టుకొని తీసికొని పోవలెను.

మా గ్రామ బడి సుమారు రెండున్నర సంవత్సరముల నుండి యిప్పటికీ పూర్తి కాలేదు. కానీ గోడలుపగుళ్ళయిద్దాయి. వర్షాకాలములో పడిపోయే స్థితిలోనున్నది.

కరంటు వేసి రెండున్నర సంవత్సరములు అయినా యింత వరకు వీధిలైట్లు వెలిగిన పాపమున పోలేదు.

మా గ్రామ హరిజన వాడ యందు సుమారు 100 కుటుంబములు వాళ్ళు జీవించు చున్నారు. ఒక్కొక్క ఇంటి యందు 2,3 కుటుంబములు వాళ్ళు జీవించు చున్నారు. 2,3 కుటుంబముల వాళ్ళు ఒక్కొక్క యింటి యందు జీవించుట ఎలా! కావున గవర్నమెంటు వారు దయదలచి వారికి యిండ్ల స్థలము యిప్పించ గలరని ఆశించు చున్నాము.

వారికి కనీస సౌకర్యములైన రోడ్లు, బడి, వీధిలైట్లు కల్పించ గలరని ఆశించు చున్నాము.

అళ్ళ సరసారెడ్డి, రామాల కోటిరెడ్డి, (పంచాయితీ మెంబర్లు), పాలూరు, ప్రకాశం.

ప్రార్థన

అయ్యా, మనకాలకు అతీతంగా మన వ్యవహారాలకు దూరంగా ఉండటం, నెమ్మదిలో వ్యవస్థలో ప్రభుత్వం పాటించవలసిన ధర్మం. కానీ మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేయుచున్న చేయబోవుచున్న కార్యక్రమములను బట్టి మర్యాదహరిమములో ప్రభుత్వ శోభ్యం పెరుగుచున్నదని స్పష్టముగా చెప్పక తప్పదు.

శాస్త్ర బద్ధమై, ధర్మవిహితమైన సాంప్రదాయాల జోలికి ప్రభుత్వం పోకుండా దానికి సంబంధించిన పండితులను వీరాధిపతులను విచారించి వారి అభిప్రాయములు తెలుసుకొని అభివృద్ధి కోసం తగిన మార్పులు చేయటం శ్రేయస్కరమే.

దేవాదాయ ధర్మాదాయ ఆస్తులు ఇతర వాటికి వారుడు శ్రేయస్కరము కాదు, పూర్వం రాజులు, ధర్మదాతలు ఆ సంస్థలకు ఏ ఉద్దేశముతో ఆ ఆస్తులు ఇచ్చినారో ఆ ఉద్దేశమునకు విస్మరణ కల్గుతుంది. జస్టిస్ తల్లాకొండయ్య కమీషన్ నివేదికలో వంశపారంపర్య అర్చకత్వము రద్దు అనే అభిప్రాయము సమంజసము కాదు. ఎన్నో శతాబ్దాల నుండి ఆ వృత్తి మీదనే జీవించు అర్చక కుటుంబాలకు బాలా కష్టాలు కల్గును, అర్చక సర్వీసు క్రింద యిచ్చినభూములు అర్చకుల క్రిందనే ఉండుట మంచిది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు కొండయ్య కమీషన్ సిఫార్సులపై దీర్ఘముగా ఆలోచించి అర్చక కుటుంబములకు సక్షేమము కాకుండా చేయప్రార్థన.

కొల్లిపర సుబ్బారావు, కార్యదర్శి, పశ్చిమ గుంటూరుజిల్లా చతుర్వేద మత అర్చకసంఘము, అరండల్‌పేట, నర్సారావుపేట.

గుజరాత్ లాగ....

అయ్యా, మన రాష్ట్రప్రభుత్వం, వెనుకబడిన తరగతుల వారికి ఉద్యోగాలలోనూ, విద్యా సంస్థలలోనూ, రిజర్వేషన్లు కల్పించింది. దీనివలన ప్రతిభగల విద్యార్థినీ, విద్యార్థులకు అన్యాయం జరుగుతోంది. కావున వెంటనే దానిపై తగిన తీర్పు నిచ్చి విద్యార్థినీ విద్యార్థులకు న్యాయం చేకూరుస్తారని ఆశిస్తున్నాం. అప్పట్లో 'గుజరాత్'లో ఇలాగే రిజర్వేషన్ల గూర్చి బందులు, నిరాహార దీక్షలు జరిగి ఎంతో మంది ప్రాణాలు బలి అయినా, మన ఆంధ్ర మలో గుజరాత్ కాకూడదని ఆశ...

లంక వాసుదేవరావు. ఎల్. అప్పారావుకుమారుడు, వెల్‌కమ్ లాడ్జింగ్. మెయిన్ రోడ్. బొబ్బిలి - 532558

ఇబ్బందులు

అయ్యా, మా పట్టణ జనసంఖ్య (మా పట్టణ గ్రంథాలయం బోర్డులో వున్న మేరకు) 80 వేలు దాటింది. అయితే అందుకు తగ్గట్టుగా మా పట్టణ గ్రంథాలయం లేదు. కేవలం 15 నుండి 20 మంది మాత్రమే గ్రంథాలయంలో కూర్చొని చదువుకొనే అవకాశంవుంది.

ఏదైనా వార్తాపత్రిక చదవాలంటే దానికోసం అర్రగంటసేపు కాచుకొని వుండాలి. ఎందుకంటే మనకంటే ముందే ఇద్దరు, ముగ్గురు ఆ పేపర్‌కోసం రిజర్వేషన్ చేసి, ఆ పేపర్ చదువుచున్న మనిషివద్దనే కూర్చొని వుంటారు.

ఇక వారపత్రికలు, మాస పత్రికల విషయం సరేసరి.

గ్రంథాలయ విషయానికి వస్తే బాలా పాతబడ్డ పుస్తకాలే వున్నాయి. మా గ్రంథాలయంలో నవలల విభాగంలో వున్న నవలల్లో కనీసం 80 శాతము తలా, తోకా (ఆరంభం, అంతం) లేనివి వున్నాయి. క్రొత్త నవలలకు. గ్రంథాలకు చోటులేక కాబోలు, ఆ పుస్తకాలు అన్నీ దస్త్రాలమాదిరి కట్టబడి, చదువడలకు అందుబాటులో లేకుండా వున్నాయి.

ఈ విషయంలో కాస్త శ్రద్ధ చేసుకొని, మా గ్రంథాలయ పరిస్థితిని మెరుగుపరచినవారికి, ధర్మవరం పట్టణ గ్రంథాలయ చదువరులు ఎంతో ఋణపడి వుంటారు.

ఎస్. చంద్రమోహన్, 17-405, గాంధీనగర్, ధర్మవరం - 515671.

చలపతి-గణపతి — కళాధర



లేఖలు

జీవితం తీపులు చేదులు తెలుపుతూ రకరకాల అనుభవాలు తెలుపుతూ ఎన్నో విధాలుగా ఎన్నో రకాలుగా ఎన్నో తీపులు చేదులు తెలుపుతూ

మేడుసులకు పరీక్షసమాలి

[గత సంచిక తరువాయి]

78 ఏవేవో కబుర్లు తప్ప సత్య తినటంలేదని గమనించిన రామకృష్ణ అదేమిటలా కూర్చున్నావు?" అన్నాడు.

"నువ్వు వచ్చావుగా కడుపు నిండిపోయింది.'

నీ ముఖం! అలా తినకుండావుంటే ఎందుకు పనికిరావు వొరవగా తవే ముద్దలుచేసి అసె నోటికి అందించాడు.

ఎంతో ఇష్టంగా తింటోంది సత్య.

అప్రయత్నంగా గుర్తుకువచ్చింది రామకృష్ణకు తను తింటున్న చేత్తోనే సత్యకు పెడుతున్నాను అని.

"సారీ సత్యా ఎంగిలిచేత్తో" అన్నాడు.

"పెళ్ళవగానే నన్ను పరాయిగా చూస్తున్నావు అవునా?" అంది బుంగమూతితో.

ఆ క్షణంలో సత్యకు పెళ్ళయింది అని కానీ, ఆమె తన ప్రాణస్నేహితుడి భార్య అని కానీ ఏమాత్రం గుర్తురాలేదు. చిన్నతనంనుంచి ఎత్తుకు మోసి ఏది కావాలన్నా అది కొనిచ్చి మారంచేస్తున్న సత్యని బుజ్జగించి అన్నం పెట్టనట్లనిపించి కళ్ళు చెమ్మగిల్లాయి.

'రిస్టు ప్రకారం మందులు ఇచ్చాడు'.

"తప్పదా?" అంది అయిష్టంగా.

ఆహా! తప్పనిసరిగా ఇవన్నీ వాడవలసిందే, అయినా ఈ తియ్యని మందులు వాడటాన్కి నీకేమిటి కష్టం.

అబ్బా! ఆరోగ్యంగా వున్నవాళ్ళకి మందులు ఎందుకు చెప్పు. ఆయన ఎంతచెప్పినా విన్పించుకోడు."

ఇవన్నీ వాడకపోతే తమరికి పుట్టేవాళ్ళు...

"సీకో నమస్కారం కానీ ముందు అవన్నీ ఇలాతే" అంది భయంగాచూస్తూ

"అసలు నువ్వెప్పుడు మీ అమ్మదగ్గర వుండవలసింది

అమ్మో! అమ్మదగ్గరవుంటే నోరు ఎత్తకుండా చెప్పినట్లుగా తినాలి క్రాగాలి'.

"అవును మరి అక్కడయితే నీ ఆటలు సాగవు. మోళి ఉత్త అమాయకుడు' అందుకే వాడ్ని ఆడిస్తున్నావు."

"నీ ప్రెండేమీ అంత అమాయకుడేం కాదులే."

కబుర్లలో పడ్డ వాళ్ళకి కాలమే తెలియలేదు.

అప్పటికి పదకొండు గంటలయ్యింది.

"మాకాబా మనం కబుర్లలో పడితే టైము ఎంత వేగంగా గడిచిందో మొత్తానికిసిద్దగ్గర ఏదో మహాత్మ్యంవుంది రేపు సందేహేగా ఊరోతక్కడ వుండిపో కూడదు." దీనంగా అడుగుతున్న సత్య మాటను కాదనలేకపొయ్యాడతను

నిజానికా పైములో ఇంటికి వెళ్ళాలని అతనికేమాత్రం అన్పించలేదు మళ్ళీ ఇల్లు చేరగానే లలితచేసే గొడవ గుర్తుకువచ్చి చిరాగ్గా అన్పించింది అందుకే సత్య అడగ్గానే వుండిపొయ్యాడు.

మోళి బెడ్‌మీద పడుకొన్నున్న సత్యతో "మనం ఎంత ఆత్మీయులమయినా మోళి నాకు ప్రాణమిత్రుడయినా ఎవరి పరిధిలో వాళ్ళుండటం మంచిది ఒకళ్ళ మాట అనేటట్లుగా మనం ప్రవర్తించకూడదు, అందుకు ఆస్కారం కల్పించకూడదు," అన్నాడు తలగడా, దుప్పటి తీసుకుని బయటకు వెడుతూ

సత్యకు బాలాసేపటిదాకా నిద్రరాలేదు. మామయ్య ఎందుకలా అన్నాడు. ఒకవేళ లలితక్కతో గొడవపడ్డాడా. లేది వెళ్ళి అడుగుదామన్పించికూడా అడిగలేక పొయ్యింది.

అయినా మోళి అంత కుసంస్కారంకాదు, వాళ్ళిద్దరి మధ్యనున్న స్నేహాన్ని బలపర్చే వారధిలా తనుపయోగపడాలే తప్ప, విడదీసే అడ్డుగోడగా ఎన్నడూ కాకూడదు.

[ఇంకావుంది]

దినఫలం

18.8.1986 సోమవారం శకం 1908 - శ్రావణం .27

మేషం — సూతనవ్యక్తుల పరిచయం ఏర్పడుతుంది ఏదో అనుకూలత సాధింపనున్నారు. ప్రత్యర్థులవలన ఏవో గొడవలు సంప్రాప్తం కానున్నవి. ఆరోగ్యవిషయం జాగ్రత్త

వృషభం — అదికారమందు వృద్ధిగలదినం. కొందరకు 'ప్రమోషన్ లభ్యమయ్యేదినం. కొందరకు అపూర్వ వస్తువేకరణకు అవకాశం, వ్యాపారమందు కొంతవృద్ధి చెప్పదగిన అంశం

మిథునం — మతిమరపువలన కొందరు వస్తువులు పోగొట్టుకొంటారు అదికారమందు వృద్ధి. కొందరకు ఎంతోకాలంగా బాధకలిగిన వ్యవహారం ఈ దినం పానుకూలం.

కర్కాటకం — అత్యవసరంగా కొందరు దూరప్రాంతాలకో, విదేశాలకో ప్రయాణం చేయనున్నారు. విద్యావిషయంగా కొందరకు పెంపుగలదినం. రాజకీయంగా అనుకూలంగాదు

సింహం — పదిమందిలో ప్రతిష్ఠకు అవకాశం. కొందరకు పత్రికాగౌరవం, కొందరకు వ్యాపారరంగాన మేలు చేకూరగలదినం మాటకు విలువ

ప్రయోజనం కలిగించే వయోజన విద్య

[illegible] వారిసంఖ్య పెంపొందించాలని, నిరక్షరాస్యతశాతం తగ్గించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుని వయోజన విద్యాకు ప్రవేశపెట్టింది.

ఖమ్మం వయోజనవిద్య అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ సి. హెచ్. నారాయణరెడ్డి వయోజనవిద్య గురించి ఒక యింటర్వ్యూలో ఈ క్రింది విషయాలు తెలియజేశారు.

భారతదేశంలో జాతీయ వయోజన విద్యాకార్యక్రమం బాపూజీ జయంతి రోజున అక్టోబర్ రెండు 1978లో ప్రారంభమయింది. మాజీ ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి ఈ కార్యక్రమాన్ని జాతీయస్థాయిలో ప్రారంభించారు.

మనరాష్ట్రంలో1979-80లో ఈకార్యక్రమం కార్యరూపం దాల్చి ప్రస్తుతం 26ప్రాజెక్టులు కేంద్ర వనరులతో. 16 ప్రాజెక్టులు రాష్ట్రవనరులతో కొనసాగుతున్నాయి. ఒక ఏడాదికాలంలో ప్రాజెక్టులో 9వేలమంది చొప్పున నిరక్షరాస్యులను అక్షరాస్యులుగామార్చడానికి వీలవుతుంది. కాని విజయం చేకూరాలంటే అనేక అటంకాలు ఎదుర్కొనవలసి వస్తోంది

జాతీయవయోజనవిద్యాకార్యక్రమములో వెన్నెముకలాంటి వారు కార్యకర్తలు. వీరు నెలకు వందరూపాయలు గౌరవవేతనంతో వయోజనవిద్యాకేంద్రం



శ్రీ సి. హెచ్. నారాయణరెడ్డి

నిర్వహిస్తుంటారు. వయోజన విద్యను ప్రయోజన విద్యగా మార్చేందుకు దోహదం చేసేది కూడా కార్యకర్తలే. కార్యకర్తలు కార్యక్రమాన్ని పూర్తిగా అర్థం చేసుకుని, వారి వారి గ్రామాలకు వెళ్ళి గ్రామస్థులను, పెద్దలను, వివిధ వర్గాల వారిని సంప్రదించి, ఈ విద్య వల్ల వారికి అవగాహన కల్గించి, వారి సహాయంతో ఉత్సాహ వంతమైన నిరక్షరాస్యులయిన 15 నుండి 35 సంవత్సరముల వయసు కలిగిన వయోజనుల పేర్లను నమోదు చేసికొని వయోజన విద్యా కేంద్రం ఆ గ్రామంలో ప్రారంభించవలసి వుంటుంది. శ్రద్ధ వహించి సకాలంలో అధికారుల వద్ద నుండి విద్యా బోధనకు కావలసిన వస్తువులు తీసుకుని, సక్రమంగా వినియోగించవలసి వుంటుంది.

అర్గనైజర్‌లు తమ కార్యక్రమాన్ని రెండుభాగాలుగా విభజించుకొని, మొదటి కార్యక్రమంగా చదువుకోటానికి ఉత్సాహం కల్గిన వారినందరినీ ఎన్నుకొని, చదువు చెప్పవీలయిన వసతి కల్పించుకోవాలి. రెండవదిగా వారికి దైనందిన జీవితంలో చదువుటకు, వ్రాయుటకు, లెక్కలతోపాటుగా, సాంఘిక చైతన్యం వృద్ధి నైపుణ్యం లాంటి అంశములు బోధించవలసి వుంటుంది. చదువడంలో మార్పు కల్గించుటకై అప్పుడప్పుడు కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు కూడా చేపట్టవలసిన అవసరం వుంది. పండగలు, తిరునాళ్ళ లాంటి సందర్భాలలో భజనలు, కోలాటములు, నాటకములు, సాంస్కృతిక కార్యక్రమాల వంటివి చేపట్టవచ్చు. మొదటి దశలో వివిధ పాఠ్యాంశాలలో పాటుగా 'ఆరోగ్యం, శుభ్రత, 'ఆదాయం పెంచుకో' లాంటి బోధనలు, రెండవ దశలో 'మనమూ మన సంస్కృతి' మొదలగు విషయాలు వివరించి చెప్పవలసి వుంటుంది. వయోజనులు ప్రయోజనులుగా చేయటంలో కేవలం అక్షరాస్యత తొలగించటంతో సరిపోదని, ఈ కార్యక్రమంలో భాగంగానే వృత్తి నైపుణ్యత పెంపొందించి వివిధ రంగాలకు చెందినవారి ప్రసంగాలు ఏర్పాటు చేసి ఎవరికి కావలసిన వృత్తిలో వారికి నైపుణ్యం యిప్పించి వివరాలుగా తీర్చి దిద్దాలని శ్రీ రెడ్డి అన్నారు.

చిత్తశుద్ధి, కార్యదీక్ష, ఓపిక, విస్వాస్థాలతో కేంద్రం నిర్వహించినపుడే కార్యక్రమం విజయవంతంగా ప్రయోజనకారి అవుతుందని వారు తన అభిప్రాయం వ్యక్తంచేశారు,

— భవానిసింగ్.

"కావాలసింది ఇటువంటి ప్రతిభకాదు"

మెరిట మెరిటని మురిసి
పోతావెందుకురా! ఓరే
ఓ చిన్న మేకునైనా తన
పట్టని నీ మేధావితనాన్ని
చూసి భారతదేశం కుమిలి
పోతుంటే

దిగువతి చేసుకున్న విజ్ఞానాన్ని
నజ్ఞానమని నమ్మి విర్రవీగి
పోతావెందుకురా! ఓరే
పహస్రాల సంవత్సరాలు నుండి
ప్రతిభవంతులమని ప్రగల్భాలు
పలుకుతున్న మీ మేధావితనం
ఈ దేశానికి చేసిందేమిరా!

దారాలు వేసుకుని
నామాలు పెట్టుకుని
జాతిపేరు చెప్పుకుని
జాతకం కనక్కుని
కళ్యాణ మాడేవురా
కడకు కట్టుకున్నదానికి
కట్నంతాడుతో పాడెకట్ట
కట్టి కన్యయనం చేసినవాళకు
గర్వశోకం కలిగించే నీ
మెరిటను చూసి భారతమాత
హృదయం కల్లడిల్లిస్తుంటే మెరిట
మెరిటని మురిసిపోతావెందుకురా!

కాంట్రాక్టర్లతో చేతులు కలిపి
సిమెంటులో బూడిది కలిపి
ప్రభుత్వం కట్టకట్టి డ్యాములు
బ్రిడ్జిలు రోడ్లు కట్టించి ప్రజాధనాన్ని
కొల్లగొట్టి కాసులను కుప్పకుప్పలుగా
జమాయించే నీ మెరిటను చూసి
భారతదేశం విలవిలకొట్టుకుపోతుంటే
మెరిటమెరిటనిమురిసిపోతావెందుకురా

మాదిగోళ్ళ ఇంట్లో ముద్దబువ్వ తినని
మాలోళ్ళ పిల్లను పెళ్లాడని
మంగలోళ్లను నీ ఇంటిమెట్ల ఎక్కనివ్వని
సాకలోళ్లను నీఇంటిగడప తొక్కనివ్వని
నీ మెరిటను చూసి భారత సమాజం
పరిహాసం పాలవుతుంటే మెరిట
మెరిటని మురిసిపోతావెందుకురా!

ఓరే నీ శరీరం నిండ నిండిన
జాతి విషాన్ని బయటకుతీసి
వేసిన రోజునా
కలుషితమైన నీ మేధావితనాన్ని
ప్రజాశవం చేసిన రోజునా ఈ
దేశానికి మరో పునర్జన్మైతై భాగ్యం
కలిగేనురా!

దేశ సమైక్యతకు సమాజ సంక్షేమంకు కావాలసింది ఇటువంటి ప్రతిభకాదురా దేశాన్ని ప్రేమించే మానవత్వవిలువలను గౌరవించే మెరిటే నిజమైన ప్రతిభరా!

—కె. నాగప్ప

[6-8-86 తేదీన జంట నగరాలలో రిజర్వేషన్ల పెంపుదలకు వ్యతిరేకంగా జరిపిన ఊరేగింపులో రాసిన పాటలు, నినాదాలను 6-8-86 నాటి ఆంధ్రపత్రిక (డైలీ) హైదరాబాద్ ఎడిషన్ పత్రికలో ప్రచురించబడ్డాయి. ఆ పాటలకు నినాదాలకు ప్రేరణగా ఈ గేయం వ్రాయడం జరిగింది]

హుజూర్‌నగర్‌లో బైపాస్‌రోడ్ల ఆవశ్యకత

హుజూర్‌నగర్, ఆగస్టు 17 : పట్టణానికి నాలుగువైపుల బైపాస్‌రోడ్లు వేయాలని 1982లో సి.ఎ.డి. డిపార్టుమెంటువారి అంచనాలలో వున్నప్పటికీ. అందులో ఒకభాగం యాతవాకిళ్ళరోడ్డు నుండి మట్టపల్లి రోడ్డువరకు బైపాస్ రోడ్డుకి పెండడలు పిలిచి. కొంత మట్టి రోడ్డు వేయించి, రోడ్డు ప్రక్కల కంకర కూడ పోయించి సిద్ధపరచి గత నాలుగు సంవత్సరాలుగ ఏ కారణంవలన పని ఆగిపోయింది.

ప్రస్తుతం మట్టంపల్లి, పెదవీడు, మట్టపల్లి గ్రామాలలో మూడు సిమెంటు ఫ్యాక్టరీలు ఉన్నందున సుమారు రోజు 300 లారీలు హుజూర్‌నగర్ పురవీధుల గుండా వెడుతుంటాయి. పెరుగుతున్న జనాభా ప్రకారం ఇరుకయిన రోడ్ల కారణంగా ప్రమాదాలు, ప్రజలకు ఆరోగ్యానికి హానికరమే అవకాశం కలదు. మట్టంపల్లి మరికొన్ని సిమెంట్ ఫ్యాక్టరీలు ఏర్పాటుచేయు అవకాశం వున్నట్లు తెలుస్తోంది. మట్టంపల్లి, యాతవాకిళ్ళ రోడ్లను కలుపు బైపాస్‌రోడ్డు చాలా అత్యవసరమని, మిర్యాలగూడెం శాసనసభ్యులు శ్రీ అరిబండి లక్ష్మీనారాయణ తెలిపారు.

కొంతకాలం క్రితం హుజూర్‌నగర్ గ్రామపంచాయతీవారు సిమెంట్ రవాణా చేయు లారీలు పట్టణం మధ్యనుండి పోవుటకు అభ్యంతరం తెలుపుతూ సిమెంటు ఫ్యాక్టరీలవారికి నోటీసులు ఇచ్చినట్లు తెలిసింది. అందుకుగాను బైపాస్‌రోడ్డుకు అగు కర్చులో సగం సిమెంట్ ఫ్యాక్టరీలవారు భరించుటకు సిద్ధంగా వున్నట్లు తెలుస్తోంది.

బైపాస్‌రోడ్డు అవశ్యకతను గమనించి, మిర్యాలగూడెం, ఇ.ఇ. వల్లగొండవారు బైపాస్‌రోడ్ల నిర్మాణానికి గల అవాంతరాలను వెంటనే తగుగొని, తగిన చర్య తీసుకోవాలని శాసనసభ్యులు శ్రీ లక్ష్మీనారాయణ ఒకలేఖ వ్రాశారు.

ఈ విషయాన్ని ప్రభుత్వదృష్టికి తీసుకవచ్చి సహకరించుటకు తాము సిద్ధంగా వున్నామని ఆయన తెలిపారు.

(క)

బెస్తవారిపేట సమితిలో చెట్లునాటే కార్యక్రమం

కంభం, ఆగస్టు 17 : బెస్తవారిపేట పంచాయతి సమితిలో 1986-87 కి సామాజిక అటవీశాఖ సహాయంతో సుమారుగా 200 ఎకరాలలో వివిధ రకాలైన చెట్ల పెంపకం చేయాలని లక్ష్యంకాగా ప్రస్తుతం 'కదినెనిపల్లెలో 50 ఎకరాలలో చెట్ల పెంపకం జరుగుతోందని, నంద్యాల-ఒంగోలు రోడ్డులో 23 కి.మీ వరకు, ఇరువైపుల చెట్లు నాటే కార్యక్రమం కూడా చేపట్టబోవుతున్నారని బి.డి.ఓ శ్రీ. వి. వన్నయ్య తెలిపారు.

(క)

బెల్లంపల్లిలో కవితా నాట్యమండలి పోటీలు

బెల్లంపల్లి, ఆగస్టు 17 : ఇక్కడి జూనియర్ కాలేజీ, హైస్కూల్ విద్యార్థులకు, స్థానిక కవితా నాట్యమండలి వారు రచనా పోటీలు ఏర్పాటు చేసినట్లు కవితా నాట్యమండలి అధ్యక్షులు శ్రీ ఎం. బాలస్వామి తెలియజేశారు.

రాష్ట్రస్థాయి విద్యార్థులకు "నేటి విద్యావ్యవస్థలో లోపాలు - ప్రభుత్వం చేయవలసిన మార్పులు"పై వ్యాసరచన కాలేజీ విద్యార్థులకు "ఉదయిస్తున్న సూర్యుడు" చిత్రలేఖన పోటీలు, హైస్కూల్ విద్యార్థులకు దేశభక్తి తొలిచే జానపదగేయాలపై పోటీలు నిర్వహిస్తున్నారు. మాకు చేరవలసిన అఖరు తేదీ సెప్టెంబరు 10. పూర్తి వివరాలకు శ్రీ యం.బాలస్వామి, డి.27.కుమార్ నగర్. బెల్లంపల్లి- 504251. (క)

"శ్రీమతి కానుక"లో శోభన, సుమన్.

"కౌబోయ్ నెం-1"లో అర్జున్

"శ్రీమతికానుక" తొలిషెడ్యూల్ పూర్తి!

హీరో కృష్ణతో బ్రహ్మోత్సవంబంటి [illegible] నిర్మించిన శ్రీ వైకుంఠ లక్ష్మీ పిక్చర్స్ అధినేత [illegible] రావు నిర్మిస్తున్న ద్విభాషాచిత్రం "శ్రీమతికానుక" తొలిషెడ్యూల్ పూర్తి చేసుకుంది. జూలై 19న ప్రారంభమైన యీచిత్రం జూలై 31వరకూ ఎ.వి.యం. స్టూడియోస్‌లో మాటింగ్ జరుపుకుంది.

యువకుడు అనిల్‌కుమార్ దర్శకత్వంలో సుమన్ కథానాయకుడుగా నటిస్తున్న యీ కుటుంబ కథా చిత్రంలో శోభన, కీర్తి నాయికలు. ప్రభాకరరెడ్డి, సూరన్ ప్రసాద్, శ్రీలక్ష్మి, కాంతారావు రాజ్‌వర్మ యితర ముఖ్య పాత్రధారులు.

ఆగస్టు 10 నుంచి ద్వితీయ షెడ్యూల్ 31 వరకూ జరుగుతుంది. తిరిగి సెప్టెంబరు 20 నించి 30 వరకూ జరిగే చివరిషెడ్యూల్‌తో చిత్ర నిర్మాణం పూర్తిఅవుతుంది. సత్యానంద్ సీతారామశాస్త్రి, చక్రవర్తి, శరత్, కోటగిరి గోపాలరావు, కె.యల్. దర్, సలీం, సాహుల్, ధవళ చిన్నారావు, వి. నాగేశ్వరరావు, అదుర్తి సాయి బాస్కర్ ముఖ్య సాంకేతికనిపుణులుగా నిర్వహణ డి. అశోక్.

పొండిచ్చేరీ వెళ్ళిన "కౌబోయ్ నెం-1"

తెలుగులో మొట్టమొదటిసారిగా వారీ కౌబాయ్ యాక్షన్‌చిత్రం "మోసగాళ్ళకు మోసగాడు" చిత్రానికి దర్శకత్వం వహించిన సీనియర్ దర్శకులు కె.యస్. ఆర్ దాస్ దర్శకత్వంలో సుకుమార్ ఆర్ట్‌పిక్చర్స్ పతాకంపై కె.యస్.ఆర్. తనయుడు కె.సుకుమార్ అత్యంతభారీగా నిర్మిస్తున్న "కౌబాయ్ నెం-1" చిత్రం కోసం యీ మధ్య తలకోనలో ఓ భారీ షెడ్యూల్‌ను జరిపి దాదాపు సగానికిపైగా చిత్రనిర్మాణాన్ని పూర్తి కావించారు.

కొన్ని ముఖ్యమైన సన్నివేశాలను పొండిచ్చేరిలో యీ మధ్య చిత్రీకరించారు. కౌబాయ్ నెం-1గా నటిస్తున్న అర్జున్‌పై కొన్ని త్రిల్స్‌ను దర్శకులు కె.యస్.ఆర్. దాస్ చిత్రీకరించారు. సెప్టెంబర్‌లో రాయపూరు, ఊటీలలో జరగనున్న మరో రెండు షెడ్యూల్స్‌తో చిత్రనిర్మాణం పూర్తి అవుతుందని, నిర్మాత కె. సుకుమార్ తెలిపారు.

యాక్షన్‌కింగ్ అర్జున్ 'కౌబోయ్ నెం-1'గా నటిస్తున్న యీ చిత్రంలో రజని నాయికగా విజయకుమార్, కోట శ్రీనివాసరావు, సత్యనారాయణ, విక్రమ్, రామకృష్ణ, పెరిబోస్ సత్యనారాయణ, జ్యాగరాజు, భీమరాజు, అనూరాధ, బిందు మొదలయినవారు ముఖ్యపాత్రల్ని పోషిస్తున్నారు.

కె. యస్. ఆర్. దాస్ దర్శకత్వం వహిస్తూ సమర్పిస్తున్న యీ భారీయాక్షన్ చిత్రానికి కథ... సంభాషణలను బి. ప్రకాష్ సమకూర్చుతుండగా చక్రవర్తి. అమృత్, రంగారావు, హార్స్‌మన్‌బాబు, సురేష్...ప్రకాష్, ఆది, ఉమాపతి సాంకేతిక నిపుణులు. నిర్మాత- కె. సుకుమార్.

—జగన్

పరిశుభ్రతలేని పారిశ్రామిక వాడ

కొత్తగూడెం, ఆగస్టు 17 : పారిశ్రామిక పట్టణమైన కొత్తగూడెం పరిసరాలలో పారిశుధ్యం కడుపై పోతోంది. మదుగుదొడ్లు, డ్రైనేజీలు, చెత్తకుప్పలు, కుళ్ళి కంపు కొడుతూ వర్షపు నీళ్ళతో రోడ్ల మీదకి వస్తున్నాయి. దీనికి తోడు పందులు, ఎళుపులు. రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతూ చెత్త కుప్పల్ని, మురికి కాల్వలను రోడ్లపైకి విసురుతున్నాయి, నేతాజి మార్కెట్, పేదరం బస్తీ, గొల్లగూడెం, గాజులరాజంబస్తీ, బూడిదగడ్డ రామవరం ప్రాంతాల్లో రాత్రులందు ఎళుపులు రోడ్లపై పడుండి రోడ్లను పాడు చేస్తున్నా పట్టించుకొన్న నాదుడే లేడు. హోటళ్ళలో శుభ్రం చేసిన చెత్తాచెదారం రోడ్లమీద వేయడం వల్ల పందులు అక్కడ చేరటం వల్ల కలరా, మెదడువాపు వ్యాధి వచ్చే ప్రమాదముందని ప్రజలు దయాందోళనలు వ్యక్త పడుతున్నారు. ఈ విషయాలను యువత పట్టణ శ్రీ పోరెడ్డి సత్యనారాయణరెడ్డి ఎస్.ఏ.సి. కమిషనరుకు విన్నవించారు. అధికారులు వెంటనే చర్య తీసుకొని పశువులను బందించుటకు ఒక బందును దొడ్డని నిర్మించవలసినదిగా సత్యనారాయణరెడ్డి కోరారు, వైద్యసౌకర్యాలు కలుగజేయకపోయినా, జబ్బులు రాకుండా జాగర్త తీసుకోవలసిందిగా కమీషనర్‌నుకోరారు. ఈ విషయమై కమీషనర్‌ను సంప్రదించగా బందుల దొడ్డిని త్వరలో పక్కాగా నిర్మించనున్నట్లు పందులను నిర్మూలించుటకు వారికి తగిన వ్యవధి విద్యామని, దానిని వారు వట్టించుకోకపోతేకామే వాటిని నిర్మూలిస్తామని కాని ఆరిజన్ స్పెక్టర్ శ్రీ బాలకృష్ణ తెలిపారు.

అద్దె ఆకాశంలో- సౌకర్యాలు పాతాళంలో

జంగారెడ్డిగూడెం, ఆగస్టు 17 : పట్టణంలో అద్దెఇళ్ళవారి యిబ్బందులు చెప్పనలవి కాకుండా ఉన్నాయి. రోజూ అనేకమంది యిళ్లకోసం వస్తూఉండటంతో కొత్తవాడు వచ్చినప్పుడల్లా వడిపాతిక అద్దెపెంచటానికి ఇంటి యజమానికి అవకాశంగా ఉంటుంది. అద్దెలు మటుకు ఆకాశాన్ని అంటుతున్నా ఇంటిలో సౌకర్యాలు మాత్రం పాతాళంలోఉంటాయని పలువురు వాపోతున్నారు.

అనేక చిన్నచిన్న కారణాలవల్ల అద్దె ఇళ్ళల్లో ఉండడం బహుకష్టంగా ఉంటుందని అనేకమంది అంటున్నారు. దీనికి పరిష్కారంగా ప్రభుత్వం రెంట్ కంట్రోల్ చట్టాన్ని అందరికీ తెలిసే విధంగా ప్రచారం చెయ్యాలని, ఈ ఇబ్బందులు గురించి ఎవరికి విన్నవించుకోవాలో తెలియదని ప్రజల ఆరోపణ. (క)

ఎక్స్‌రే క్లినిక్ లేని కందుకూరు ఆస్పత్రి

కందుకూరు, ఆగస్టు 17 : ఇక్కడి ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసినట్లు డాక్టర్ తిరుపతిరావు తెలిపారు. ఈ ఆసుపత్రిలో ఒక నెల క్రితం వరకు లేడీ డాక్టరు ఉండేదని, ఆమెను ఇక్కడ నుండిబదిలీ చేశారని ఇంతవరకు ఎవరూ రాలేదని చెప్పారు. ఈ ఆసుపత్రిలో బి. పి. లు ఎక్కువగా వున్నందున దీని కొరకు ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్కన ఒక భవనాన్ని కట్టారని, కాని దీనిని ఇంతవరకు స్వాధీనం చేయలేదని తెలుస్తోంది. కందుకూరు ఒక డివిజను అయివుండి కూడా ఆసుపత్రిలో ఇంతవరకు 12 పడకలు మాత్రమే ఉన్నాయి. ఇవి 30 పడకలుగా మారేదెప్పుడో ? ఇక్కడకు ఎక్కువగా టి.బి. రోగులువస్తారు. వీరిని పరీక్ష చేయడానికి 'ఎక్స్ రే' తీయాలి. ఇక్కడ 'ఎక్స్‌రే' క్లినిక్ లేనందున ఒంగోలు ప్రభుత్వ ఆసుపత్రికి పోవాలసి వస్తోంది. దానికి బస్ ఛార్జీలు మిగతా ఖర్చులు ఎక్కువ అయి ప్రజలు చాల ఇబ్బందులకు గురి అవుతున్నారు. కావున అధికారులు ఆస్పత్రిస్థితిని మెరుగు పరచాలని పలువురు కోరుతున్నారు.

భూమి తగాదా : స్త్రీ హత్య

అమలాపురం, ఆగస్టు 17 : ముమ్మిడివరం పోలీసు స్టేషన్ పరిధిలోని "అయినావరంలోని చాదవ అనే ప్రాంతవాసి శ్రీమతి లీలాకుమారి (45) అనే ఆమెతో ఆమె బావగారి కుమారుడు లీలం సత్యనారాయణ, వెంకటేశ్వరరావు సత్యనారాయణ భార్య లీలం నాగవేణి ఇంటి స్థలాల విషయంలో తగవు పడి ఆమెను కర్రలతో కొట్టగా అక్కడకు అక్కడే మరణించిందని పోలీసుల విచారణవలన తెలిసింది. ముద్దాయిలు పరారీలో యున్నారని కూడ తెలిసింది.

ముమ్మిడి వరం పోలీసు స్టేషనులో కేసు నమోదు చేసారు.

ఈ ఘర్షణలో స్వల్ప గాయాలు తగిలిన కుంతీదేవి భర్త కూలోకం, కొడుకు కొండయ్య ఆసుపత్రిలో చికిత్స పొందారు.

అమలాపురం సి. ఐ. శ్రీ వి. రామచంద్రరావు అధ్వర్యాన ముమ్మిడివరం ఎస్. ఐ. శ్రీ యస్. వెంకట్రావు కేసు దర్యాప్తు చేస్తున్నారు. (క)

యలమంచిలిలో బి. జె. పి. సమావేశం

యలమంచిలి, ఆగస్టు 17: ఇటీవల పట్టణంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షతన సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ పి. చలపతిరావుముఖ్య అతిథిగా హాజరయ్యారు.

మండల కన్వీనరుగా శ్రీ బరజీకల సాంబమూర్తిని ఏక గ్రీవంగాఎన్నుకున్నారు.

తదనంతరం జిల్లా కార్యదర్శి శ్రీ ఎ. ఇర్. వి. శర్మప్రవేశపెట్టిన తీర్మానాలను సభ్యులు ఆమోదించడంజరిగింది

విశాఖజిల్లా ప్రజాపరిషత్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేయాలని ప్రజలచే నేరుగా ఎన్నుకోబడినప్రజా పరిషత్ అధ్యక్షునికి ఎక్కువ అధికారాలు ఇవ్వాలని స్థానిక సంస్థలకు మునిసి పాలిటీలకు ప్రభుత్వం నియమించిన స్పెషలాఫీసర్లనుతొలగించి ఎన్నికలు జరపాలని ముఖ్యంగాతీర్మానాల్లో పేర్కొనడం జరిగింది.

తె. దే. కి అవసానదశ

నరసాపురం, ఆగస్టు 17 : తెలుగు దేశం పార్టీకి అవసానదశ వచ్చిందని, ఇప్పటికైనా వర్గ భేదాలు విడనాడి సమిష్టిగ కృషి చేయాలని మున్సిపల్ వైస్‌చైర్మన్ పద్మ బంగారి వద్ద జరిగిన కాంగ్రెస్ (ఐ) కార్యకర్తల సమావేశంలో పలువురు వక్తలు ఉత్సాహపూరితమైన ప్రసంగాలు చేశారని తెలిసింది.

కార్యకర్తలు, అభిమానులు లోగడ రానంత అధికసంఖ్యలో హాజరయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవం మనంగా జరపాలని నిశ్చయించారు.

పట్టణ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ బోలిశెట్టి వాసుదేవరావు అధ్యక్షత వహించారు. (క)

ఎన్. టి. ఆర్. ఎత్తుగడ : విద్యాసాగర్ విమర్శ

ఖమ్మం, ఆగస్టు 17 : ప్రభుత్వం రిజర్వేషన్ల విధానం తప్పని చెప్పలేక పోతున్న ప్రతిపక్ష రాజకీయ పార్టీలు రాజకీయ స్వప్రయోజనాలను మరచి సమస్యపరిష్కారానికి కృషి చేయాలని జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, శ్రీ ఎ. విద్యాసాగర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమిస్తు నిరసన వ్యక్తం చేస్తున్నా ముఖ్యమంత్రి పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం శోచనీయమని ఆయన వ్యాఖ్యానించారు. రిజర్వేషన్ల వల్ల లక్షలాది సుధ్యతరగతి పేద వర్గాలకు చెందిన కుటుంబాల భవిష్యత్తును కూడా ఆలోచించవలసిందిగా ఆయన కోరారు. రాష్ట్రంలో పిర్యద్ధ కరువు నుంచిపెరిగిన అవినీతి నుండి తన నిరంకుశ, విధానాల నుండి ప్రజల దృష్టి మళ్లించేందుకు ముఖ్యమంత్రి వేసిన రాజకీయపుఎత్తుగడను తిప్పికొట్టవలసిన బాధ్యత ప్రతి పక్షాలకు కూడా వుందని ఆయనఅన్నారు.

కులాలతో నిమిత్తం లేకుండా ఆర్థికంగా వెనుకబడిన అన్ని వర్గాలకు చేయూత నిచ్చి సమగ్రపురోభివృద్ధికి పథకాన్ని రచించవలసిన అవశ్యకత వుందని తెలిపాడు. (క)

కంభం స్టేట్‌బ్యాంకు యిణ సహాయం

కంభం, ఆగస్టు 17 : ఇక్కడి స్టేట్ బ్యాంకు వారు 1986-87 కి గు. 50 లక్షల మేరకు ప్రజలకు ఋణ సౌకర్యం కల్పించనున్నట్లు బ్యాంక్ మేనేజర్ శ్రీ కె. రామమూర్తి తెలిపారు.

ఈ ఏడాది రెండు మూడు గ్రామాలను దత్తత తీసుకొని ఆ గ్రామాలలో అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలన్న తలంపు ఆలోచనలో వున్నట్లుగా ఆయన అన్నారు

గ్రామోదయ పథకంలో 10 మంది లబ్ధిదారులకు సహాయం చేశామని మిగిలిన 10 మందికి కూడా అక్టోబర్ నెలోపల అందిస్తామని అన్నారు. (క)

విద్యార్థులను పెడత్రోవ పట్టిస్తున్న లెక్చరర్లు

స్వచ్ఛంద సేవాసంఘంవారు ఇచ్చిన కరపత్రం ఆధారంగా కందుకూరు ప్రభుత్వ కాలేజి లెక్చరర్లు విద్యార్థులను పెడత్రోవ పట్టిస్తున్నారని, లెక్చరర్లు తమ ఇంటివద్ద ట్యూషన్లను చెప్పక ఇన్‌స్టిట్యూషన్ కోచింగ్‌ను ప్రారంభిస్తున్నట్లు, దానిద్వారా కొంత డబ్బును చట్టబద్ధంగా కాలేజిలో తీసికొనగా, మిగిలిన డబ్బుని ఇంటివద్ద ఈయవలసిందిగా ఆదేశించారని, విద్యార్థులు తెలిపినట్లుగా తెలుస్తోంది. కనుక దీనిమీద తగు విచారణచేసి ప్రభుత్వం తగ్య తీసుకోవలసిందిగా 'బ్లడ్ డోనార్స్' అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ జి. కోటేశ్వరరావు కోరుతున్నారు.

చిరంజీవి సుభీభవ

కందుకూరు డివిజనులో ప్రతి ఎలిమెంటరీ స్కూలులో ప్రతి విద్యార్థిని డాక్టర్ ఆరోగ్యపరీక్ష చేస్తున్నట్లు, వారికి మందులుకూడా ఇస్తున్నట్లు విద్యార్థులకు ప్రథమ చికిత్సకొరకు ఆయా స్కూళ్ళ టీచర్లకు ఇచ్చినట్లు ఉపవైద్య ఆరోగ్య శాఖాధికారి డా॥ జి. వెంకటేశ్ తెలిపారు. ఈ కార్యక్రమము ప్రతి ఆరు నెలల కొకసారి జరుగుతుందని ఆయన తెలియజేసారు. (క)

మందపల్లిలో గ్రామీణ క్రాంతిపథం

కొత్తపేట, ఆగస్టు 17 : ఇక్కడికి సమీపంలోని మందపల్లి గ్రామంలో గు. 20 వేలతో తెలుగు గ్రామీణ క్రాంతి పథం పథకంక్రింద గ్రామ పంచాయతి అధ్వర్యంలో నిర్మాణమయిన శ్రీల మదుగుదొడ్డికి స్థానిక శాసనసభ్యులు డా॥ ఐ. యస్. రాజు ప్రారంభోత్సవం చేశారు.

అనాటి కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీ చింతం విజయ కృష్ణ మోహన్, కొత్తపేట సర్పంచ్ శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటి అధ్యక్షులు శ్రీ కొవ్వెల నాగేశ్వరరావు, కార్యదర్శి శ్రీ గంటం లక్ష్మీనారాయణరావు, గ్రామ నాయకులు శ్రీ చింతం వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. (క)

కంభం స్టేట్‌బ్యాంకు

కంభం, ఆగస్టు 17 : ఇక్కడి స్టేట్ బ్యాంకు వారు 1986-87 కి గు. 50 లక్షల మేరకు ప్రజలకు ఋణ సౌకర్యం కల్పించనున్నట్లు బ్యాంక్ మేనేజర్ శ్రీ కె. రామమూర్తి తెలిపారు.

ఈ ఏడాది రెండు మూడు గ్రామాలను దత్తత తీసుకొని ఆ గ్రామాలలో అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలన్న తలంపు ఆలోచనలో వున్నట్లుగా ఆయన అన్నారు

గ్రామోదయ పథకంలో 10 మంది లబ్ధిదారులకు సహాయం చేశామని మిగిలిన 10 మందికి కూడా అక్టోబర్ నెలోపల అందిస్తామని అన్నారు. (క)

విజయవాడలో రోటరి కంటినిధి

కొత్తపేట, ఆగస్టు 17 : భారతదేశంలోనే అతిపెద్ద కంటినిధిని(ఐ బ్యాంకు) రోటరీసంస్థతరపున త్వరలో విజయవాడలో మొదటిసారి ఏర్పాటుచేయనున్నట్లు రోటరీ జిల్లాగవర్నర్ శ్రీ వరదారెడ్డి కొత్తపేట రోటరి సందర్శించిన సందర్భంగా తెలియజేశారు. స్థానిక అర్యవైశ్య కర్తకసంఘ భవనంలో క్లబ్ అధ్యక్షులు శ్రీ బండారు బలిసత్యం అధ్యక్షతన ఏర్పాటయిన సభలో శ్రీ రెడ్డి ప్రసంగిస్తు 1990నాటికి ప్రపంచంలో పోలియోను సమూలంగా నిర్మూలించుటకు అంతర్జాతీయ రోటరిసంస్థకంకణం కట్టుకున్నట్లు చెప్పారు.

గవర్నర్ సతీమణి శ్రీమతి అమృత వరదా రెడ్డి, అమలాపురం క్లబ్ అధ్యక్షుడు శ్రీ నాగరాజు, రాజోలు క్లబ్ అధ్యక్షులు శ్రీరామచంద్రరావు తదితరులు వైదికసంకల్పం చేశారు. శ్రీ శ్రీహరిశేషు సత్యనారాయణమూర్తి మాజీ అధ్యక్షులు శ్రీ సత్యవోలు రామకృష్ణారావు డా॥కాశి శ్రీ తణికెళ్ళ సత్యనారాయణశాస్త్రి ప్రభృతులుకూడా కార్యక్రమంలో పాలుపంచుకొన్నారు.

అంతకుముందు క్లబ్బునకు అనుబంధ సంస్థగా ఇన్నర్‌వీల్ క్లబ్బును డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ శ్రీమతి ఎ. శాంతిశాస్త్రి గుర్తించినట్లు ప్రకటించారు. ఇన్నర్ వీల్‌క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి యస్. దేవకి నందన, కార్యదర్శి శ్రీమతి యస్. లక్ష్మి సరసమ్మ, అమలాపురం ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షులు శ్రీమతి వి. రత్నమాల కార్యదర్శి కుమారి వి.లక్ష్మి వేదిక నలంకరించారు.

క్లబ్ కార్యదర్శి శ్రీ కె.కాత్యాయన శర్మ నివేదిక సమర్పించారు. డా॥ వ

వరదప్రాంతాలలో కేంద్రబృందంపర్యటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 17

గోదావరి వరద ఉధృతి నేటిఉదయం నుండి కొద్దిగా తగ్గుముఖం పట్టినప్పటికీ విశ్వేశ్వరం లాకు కొట్టుకుని పోయిన కారణంగా పశ్చిమ గోదావరి జిల్లాలోని పలు ప్రాంతాలు జలమయమై పోయాయి. తూర్పుగోదావరి జిల్లాలో 90 గ్రామాలు ముంపుకు గురయ్యాయి.

ముంపుకు గురయిన ప్రాంతాలను ముఖ్యమంత్రి శ్రీ ఎన్టి రామారావు. కేంద్ర బృందం సభ్యులు హెలికాప్టర్ల ద్వారా ఇవాళ పరిశీలించారు.

ఇది ఇలా వుండగా దవళేశ్వరంవద్ద గోదావరి ఉధృతి కొద్దిగా తగ్గుముఖం పట్టిందనీ, నీటిమట్టం ఒక అడుగుమేరకు తగ్గిందనీ ఇదే విధంగా భద్రాచలంలో నీటి మట్టం 72 అడుగులకు తగ్గిందని అధికార వర్గాలు పేర్కొన్నాయి వరదల్లో మరణించిన వారి సంఖ్య 79 కు మించిందని కూడ అధికారవర్గాలు తెలిపాయి.

కొట్టుక పోయిన విశ్వేశ్వరం లాకు నుంచి 25 నుంచి 35 వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్న కారణంగా పశ్చిమ గోదావరిజిల్లాలోని పోలవరం కొవ్వూరు తణుకు సిద్ధాంతం నర్సాపురం, భీమవరం, ఓడచెరువు పట్టణాలలో సహా పలు పెద గ్రామాలన్నీ జలమయమై పోయాయి.

కొల్లేరు పరిసరాలలో గంటగంటకూ నీటి మట్టం పెరుగుతున్న కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి

మళ్ళించిన రైలుమార్గంలో కూడ వరదనీరు ప్రవేశించటంతో ఇవాళ విజయవాడ-విశాఖపట్నం మధ్య నడిచే రైళ్ళను రద్దు చేసినట్లు అధికారులు చెప్పారు.

తూర్పుగోదావరి జిల్లాలో రెండు హెలికాప్టర్లు, పశ్చిమ గోదావరి జిల్లాలో రెండు హెలికాప్టర్లు, ఖమ్మం, వరంగల్ జిల్లాలలో మూడు హెలికాప్టర్లు తిరుగాడుతూ వరద బాధితులకు ఆహార పొట్లాలు సరఫరా చేస్తున్నాయని అధికారులు తెలిపారు. కాగా ఒక లక్ష 76067 మందిని సురక్షిత ప్రాంతాలకు చేర్చినామని అధికార వర్గాలు తెలిపాయి.

కేంద్ర అధికారుల బృందం ఆదివారం ఉదయం హైదరాబాదు నుండి వైమానిక దళం హెలికాప్టర్‌లో వరద దెబ్బ తిన్న ప్రాంతాలను సందర్శించేందుకు బయలుదేరి వెళ్ళింది.

గతరాత్రి ఢిల్లీనుండి ఇక్కడకు వచ్చిన బృంద సభ్యులు ఆదివారం ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావుతో చర్చలు జరిపారు. యింతవరకు వరదవల్ల జరిగిన నష్టాన్ని ప్రభుత్వం తీసుకొన్న చర్యలను ముఖ్యమంత్రి వారికి చెప్పినట్లు తెలుస్తోంది.

కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ సి.ఎస్.కాత్రి నీటివనరుల కార్యదర్శి శ్రీ రామస్వామిఅయ్యర్ ప్రణాళికా సంఘకార్యదర్శి శ్రీ జైశాల్ కేంద్ర జల సంఘ అధ్యక్షులు శ్రీ చితాలే వ్యవసాయ మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి శ్రీ టి.టి.మహాజన్ ఆరోగ్య సర్వీసుల డైరెక్టర్ జనరల్ శ్రీ వైగల్ ఆర్థిక సంఘం డిప్యూటీ సలహాదారు శ్రీ కె. స్వామినాథన్ కేంద్ర జలసంఘానికి చెందిన శ్రీయుతులు మాధవన్ పిళ్ళరంగా దారి కేంద్ర బృందంలో ఉన్నారు.

ఈ బృందం వెంట రాష్ట్ర ప్రభుత్వ సహాయ కమీషనర్ శ్రీ ఎన్. వి. గిరి. నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్రీ టి. ఆర్. ప్రసాద్, విస్తరణహా నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్ శ్రీ టి. హనుమంతరావు వెళ్ళారు.

కేంద్ర బృందం బుధవారం తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో వరదదెబ్బ తిన్న ప్రాంతాలలో పర్యటించింది.

ప్రతిపక్షాల సమావేశం

ఇది ఇలావుండగా, ముఖ్యమంత్రి ఈ ఉదయం తన నివాసంలో ప్రతిపక్షనాయకులతో వరద పరిస్థితిని గూర్చి చర్చలు జరిపారు. వరదల వివరాలను, ప్రభుత్వం ఇంతవరకు తీసుకొన్న సహాయ, పునరావాస కార్యక్రమాలను ముఖ్యమంత్రి ఈ నాయకులకు వివరించినట్లు తెలిసింది.

ఈ సమావేశానికి శాసనసభలో ప్రతిపక్షనాయకులు శ్రీ ఎం. భాగారెడ్డి, సర్వశ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సి.పి.ఐ.). ఎన్. రాఘవ రెడ్డి (సి.పి.ఎం.). సి. ఎచ్ విద్యాసాగర రావు (బి. జె. పి.). ఎం. ఓంకార్ (ఎం.సి.పి.ఐ.) హాజరయ్యారు.

ముఖ్యమంత్రి శ్రీ రామారావు వరద పరిస్థితిని స్వయంగా తెలుసుకొని, సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు ఈ ఉదయం 'యాదగిరి' హెలికాప్టర్‌లో రాజమండ్రి వెళ్ళారు.

రైళ్ళ రద్దు

వరదల కారణంగా ఇవాళ సికింద్రాబాదు నుంచిబయలుదేరవలసిన కోణార్క్-గోదావరి ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేశామనీ ముందే బయలుదేరి వెళ్ళిన ఈస్ట్-కోస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను కాజీపేటవద్ద రద్దు చేసి తిరిగి సికింద్రాబాదుకు రప్పిస్తున్నామని దక్షిణమధ్యరైల్వే కంట్రోల్ రూమ్ అధికారులు తెలిపారు.

హౌరా-మద్రాసు కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌ను రాజమండ్రిలో, హౌరా-హైదరాబాద్ ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను సామర్లకోటలో నిలిపివేసి వెనక్కు పంపారు.

హౌరా-మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్, పూరీ-తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేశారు. ఇదే విధంగా కాజీపేట-వాస్కోడి లింక్ ఎక్స్‌ప్రెస్ కూడా రద్దయింది.

మద్రాసుకు ఇవ్వాళ్ళ, రేపు బయలుదేరి వెళ్ళవలసిన బొకారో ఎక్స్‌ప్రెస్, సర్కార్ ఎక్స్‌ప్రెస్, సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌లు కూడా రద్దయినాయి.

కేశవరావు విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

శ్రీ కేశవరావు ప్రస్తావిస్తూ సామాజిక-సాంస్కృతిక బాధ్యతల్ని ఈ ఉద్యమం పెద్ద స్థాయిలో పట్టిస్తున్నదని వ్యాఖ్యానించాడు. ఈ ఉద్యమాన్ని ఉపసంహరించుకోవలసిందని ఆయన సంఘర్షణ సమితికి విజ్ఞప్తి చేశాడు.

రౌండ్ టేబుల్ సమావేశంలో సంఘర్షణ సమితి నాయకులు ముఖ్యమైన విషయాలను ఎంతమాత్రం చర్చించకుండానే వాకౌట్ చేశారనీ, ఇది సరయిన విధానం కాదని ఆయన అభిప్రాయ పడినాడు.

తప్పకుండా అపగాహనతో సంఘర్షణ సమితి నాయకులు ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారని, వారి భయాలు అర్థం లేనివనీ, మెరిట్‌కు అవకాశం లేకుండా పోతుందన్న వారివాదన సబబుగాలేదని శ్రీ కేశవరావు అన్నారు.

సకిలీ కుల - ఆదాయ ధృవీకరణ పత్రాలను అరికట్టడానికీ, కలిసివచ్చిన చర్యలు అమలు సరవటానికి ఒక క్రొత్త చట్టాన్ని రూపొందించాలని ఆయన ప్రభుత్వానికి సలహా ఇచ్చారు.

ప్రస్తుతం కొనసాగుతున్న ఈ ఆందోళనను సామరస్య పూర్వకంగా విరమింపచేయడానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాజ్‌నారాయణ్ డిమాండ్

న్యూఢిల్లీ, ఆగస్టు 17 :

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా రాష్ట్రపతి వినుడం చేసిన ప్రసంగ పాఠంనుంచి కొన్ని అంశాలను తొలగించినట్లు వచ్చిన వార్తలపై వివరణలు తెలియచేయాలని సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ రాజ్ నారాయణ్ ప్రభుత్వాన్ని కోరాడు.

కాచిగూడా సెంటర్‌లో జనతా నాయకుడు జయపాల్‌రెడ్డిని ఘెరావ్ చేస్తున్న విద్యార్థినీ విద్యార్థులు.

అస్సాం ఒప్పందం అమలుపట్ల కేంద్రం అశ్రద్ధ: 'ఆసు' ఆరోపణ

న్యూఢిల్లీ, ఆగస్టు 17

అస్సాం ఒప్పందంలో పలు కీలకమైన అంశాల అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వం గట్టిగా కృషి చేయడం లేదని అఖిల అస్సాం విద్యార్థి యూనియన్ (ఆసు) ఆరోపించింది.

అస్సాంలో ఉద్రిక్తత సడలించడానికి కేంద్రం ఈ ఒప్పందం కుదుర్చుకున్నదని రాష్ట్రంలో ఇప్పుడు అనేక మంది భావిస్తున్నారని 'ఆసు' అధ్యక్షుడు శ్రీ కాత్రిక్ హజారిక, ప్రధాన కార్యదర్శి శ్రీ శశిధర్ కాకతి విలేఖరులకు చెప్పారు.

అస్సాంలో అక్రమంగా చొరబడిన విదేశీయులను గుర్తించడం, వీరి వలస నిరోధానికి సరిహద్దుల్లో ముళ్ళకంచె నిర్మించడం ఆందోళన సందర్భంగా సర్వీసు నుంచి తొలగించిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను తిరిగి నియమించడం జరగవలసివుందని ఇనిపీపీ ఆసులు కాలేదని వారు అన్నారు.

'ఆసు' నాయకులు గురువారంనాడు ఇక్కడ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీని కలిసారు. ఒప్పందం అరవ నిబంధన క్రింద ఇవ్వవలసిన రాజ్యాంగపరమైన రక్షణలకు సంబంధించి సవివరమైన ప్రతిపాదనలను ఆయనకుఅందజేసినట్టు 'ఆసు' నాయకులు విలేఖరులకు చెప్పారు.

రాష్ట్రంలో నిత్యావసర సామాన్ల పునర్వ్యవస్థీకరణ, పాదుల పేర్ల సవరణ, భారత పౌర సత్వ చట్టం మూడవ సెక్షన్ సవరణ ఈశాన్య భారతాన్ని ప్రత్యేక మండలంగా గుర్తించడం, అర్థికాభివృద్ధికి ప్రత్యేక ప్రోత్సాహకాలు కల్పించడం వంటి ప్రతిపాదనలు తాము చేసినట్టు వారు తెలిపారు.

వచ్చే పార్లమెంట్ సమావేశంలోగా అక్రమ వలసదారుల (ట్రిబ్యునళ్ళచే గుర్తింపు) చట్టం సవరిస్తామని హోం మంత్రి శ్రీ బూటాసింగ్ తమకు హామీ ఇచ్చినట్టు శ్రీ హజారిక చెప్పారు.

పరిశ్రమలు, సమాచారం, ఇంధనం, పెట్రోలియం శాఖా మంత్రులను కూడా 'ఆసు' నాయకులు కలుసుకుని రాష్ట్రం సత్వర అర్థికాభివృద్ధికి గైకొనవలసిన చర్యల గురించి చర్చించారు.

ప. గోదావరిలో రు. 125 కోట్లు నష్టం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
ఏలూరు, ఆగస్టు 17 :

పశ్చిమ గోదావరిజిల్లాలో చెచ్చి పోయిన గోదావరి ఉధృతం అలానే ఉంది. పోలవరం కాలూ కాలా కొండలమీద గోదావరి ఒడ్డున ఉన్న ఏజెన్సీ గ్రామాలన్నీ నేటి ఉదయం నీట మునిగాయి.

తూటి గుంట, కొంగ్రుకోట, పాలేరి పాక, శివగిరి, దేకూరు, చూరూరు, రామయ్యపేట, పైడిపాల్, చేగొండిపల్లి, దేవరకొండ, వడపల్లి, గాలం గొండి, వడుగువురం, సింగనపల్లి, మామిడి కొండి, ప్రగడపల్లిలో సహా మొత్తం 16 గ్రామాలు నీటిలో మునిగి ఉన్నాయి.

పోలవరం, కొవ్వూరు మధ్య గోదావరి గట్టుమీద ఉన్నరోడ్డుకు 40 మీటర్ల దూరమున ఆదివారం ఉదయం గండి పడటంతో ప్రవాహ వేగానికి దిగువన ఉన్న వందలాది గ్రామాలు జలమయ మవుతున్నాయి.

కొవ్వూరు ఏలూరు మధ్య జాతీయ రహదారి మీద వంగిడి, కవ్వవరం మధ్య గోదావరి నీరు మూడు అడుగుల ఎత్తున ప్రవహించడంతో వాహనాలు రాక పోకలు స్తంభించిపోయాయి.

ఇంతవరకు అందిన సమాచారాన్ని బట్టి 164 గ్రామాలు పూర్తిగా నీటమునిగి పోగా లక్షకు పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు. కొవ్వూరు పరిస్థితిపై సరైన సమాచారం అందలేదు. ఏడు లక్షల ఎకరాలలో నాటిన వరిపైరు పూర్తిగా ధ్వంసమయింది.

మరో 5 లక్షల ఎకరాల్లో వేసిన ఇతర పైర్లు నీటిలో మునిగి పోయాయి. 125 కోట్లకు పైగా నష్టం వాటిల్లి ఉంటుందని అధికారులు తాత్కాలికంగా అంచనా వేశారు.

150 చెరువులకు గండ్లుపడి కట్టలు రెగి ప్రవహిస్తున్నాయి. పెద్ద కాలువలు పంట కాల్వలకు, 487 గండ్లు పడ్డాయని అధికారులు చెప్పారు.

నరసాపురం డివిజన్‌లో అనేక గ్రామాలు నీటిలో మునిగిపోగా మూడు వేల ఇళ్ళు కూలిపోయాయి. గోదావరినదీ ఇంకా ఉధృతస్థాయిలో ప్రవహిస్తున్నందున ఇంకా మునిగిన ఇతర గ్రామాలసంఖ్య, అస్తినష్టం వివరాలు ఇంకా తెలియలేదు.

ఇంతవరకు వరదల్లో 12 మంది మరణించారు. పందలాది పశువులు కొట్టుకు పోయాయి. గోదావరి నదికి 16 సాయంత్రం ఎర్లగూడెంవద్ద కరకట్టకు గండ్లు పడి పంటపొలాలు, ఉళ్ళలోకి నీళ్ళు ప్రవేశించాయి.

విజ్ఞేశ్వరం వద్దకొత్త లాకులప్రాంతంనుండి కూడా గోదావరి వరద నీరు ప్రవహిస్తూ ప్రమాదకరంగాకనిపిస్తోంది. జిల్లాకు నడిబొడ్డున ఉన్న పల్లజర్లలో హెలిపాడ్ ఏర్పాటుచేసి అక్కడినుంచి వేలాది అహార పొట్లాలను నీటచిక్కిన ప్రజలకు అందచేస్తున్నారు.

ఏలూరులో మర్చంట్ చాంబర్, హోలపురి ఆర్య వైశ్య సంఘం సభ్యుల సహకారంతో ఆదివారం ఉదయం 5వేల పొట్లాలు చేయించి బాధితులకు పంచిపెట్టేందుకు హెలికాప్టర్‌ద్వారా పంపారు.

నరసాపురం డివిజన్‌లో 19 రెవిన్యూ మండలాలకు చెందిన 713 గ్రామాలు పూర్తిగా నీటమునిగాయనీ, ఏలూరు డివిజన్‌లో 164 గ్రామాలు నీటమునిగాయనీ తాజా సమాచారంవల్ల తెలుస్తోంది.

నిర్మల్ తె. దే. లో కుమ్ములాటలు

నిర్మల్, ఆగస్టు 17 :

నిర్మల్ పట్టణ తె. దే. కార్యదర్శి పదవిపై కార్యకర్తల సమావేశంలో జరిగిన వాగ్వివాదం పార్టీలోని ముఠా తగాదాలను బయటపెట్టింది.

నిర్మల్ పట్టణ తె. దే. ఎన్నికలు గత సంవత్సరమే జరిగినప్పటికీ అవి కలహాలకు దారి తీయటంతో రద్దు చేశారు. తరువాత కార్యవర్గ శాంతి పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ చంద్రబాబు నాయుడు పంపినట్లు ఎం. ఎల్. ఎ. శ్రీ వేణుగోపాలాచారి బహిరంగసభలో ప్రకటించారు. అప్పటి నుండి సమావేశం జరుగలేదు.

ప్రభుత్వ వసతి గృహంలో యిటీవల జరిగిన సమావేశంలో కార్యదర్శి పదవిని ఒక కులంవారికి యిచ్చి తమను అవమానపరచారని ఒకవార్డు తె. దే. అధ్యక్షుడు విమర్శించారు. దానితో మరొక వర్గంవారు అవినీతి పదులకు పదవులు యివ్వాలా? అని ప్రశ్నిస్తూ ఆవార్డు అధ్యక్షునిపై క్రమశిక్షణ చర్య తీసుకోవాలని పట్టణ అధ్యక్షుడు శ్రీ ఎల్లయ్యను కోరారు.

పట్టణ తె.దేలో ముఠా తగాదాలు యిలాగే కొనసాగితే మండల ఎన్నికలలో పరాజయం తప్పదని ప్రతి పక్షాలు ఆశాభావంతో వున్నాయి. రాజకీయ అనుభవ శూన్యులకు పదవులు యివ్వటం వల్ల పట్టణంలోని తె.దే. సీనియర్ నాయకులు తీవ్ర అసంతృప్తితో వున్నట్లు తెలుస్తోంది.

మత్స్య పారిశ్రామికుల ప్రదర్శన

నిర్మల్, ముధోల్, అదిలాబాద్ తాలూకాలకు చెందిన 1000 మంది మత్స్య పారిశ్రామికులు ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నిర్మల్‌లో ప్రదర్శన జరిపారు. వారు నిర్మల్ ఆర్డీవోకు ఒక వినతి పత్రం సమర్పించారు.

ప్రభుత్వం తమ సంఘాలను రద్దుచేసి, తమ వృత్తిని దెబ్బ తీయటం అన్యాయమని పేర్కొన్నారు. (కం)

శివశంకర్ విచారం

న్యూఢిల్లీ, ఆగస్టు 17 :

ఆంధ్రప్రదేశ్‌లో వరదలవల్ల సంభవించిన తీవ్ర నష్టంపట్ల విదేశాంగ మంత్రి శ్రీ పి. శివశంకర్ విచారం వెలిబుచ్చారు.

ఆయన ఆదివారం నాడు ఇక్కడ ఒక ప్రకటన చేస్తూ, బాధితులకు సహాయం అందించేందుకు, భద్రత కల్పించేందుకు కార్యక్రమాలు ప్రారంభమైనాయని చెప్పారు.

రామచంద్రాటూల్స్‌కు గోపాలకృష్ణరాజుకు సంబంధం లేదు

హైదరాబాదు, ఆగస్టు 17

పటాన్‌చెరువులోని శ్రీ రామచంద్రా టూల్స్ లిమిటెడ్‌కు అవినీతి నిరోధక శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ డి. గోపాలకృష్ణరాజుకు సంబంధం వుందని వచ్చిన వార్తలను (ఆంధ్రపత్రికలో కాదు) సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి. ఎస్. రాజు ఒక ప్రకటనలో ఖండించారు.

శ్రీ గోపాలకృష్ణరాజు తన సోదరుని పేర యీ సంస్థను నెలకొల్పారనే వార్తలు అసత్యమనీ, యీ సంస్థ రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థతో కలసి స్థాపించినదని ఆయన తెలిపారు.

శ్రీ గోపాలకృష్ణరాజు కాని, ఆయన సోదరులేవరూ కాని యీ సంస్థ ప్రమోటర్లలో లేరని ఆయన వెల్లడించారు. అంతేకాక యీ సంస్థలో భాగస్వాములు ఎవ్వరూ లేరని. 100 మంది వాటాదారులలో శ్రీ ఎస్. సూర్యనారాయణ రాజు అనే వ్యక్తి ఎవరూలేరని శ్రీ రాజు వివరించారు.

పైగా యీ సంస్థ ప్రారంభించిన మూడేళ్ళలో లాభాలురాలేదని, నష్టపోయిందనీ మూతపడిందని ఆయన తెలిపారు. సంస్థను, శ్రీ గోపాలకృష్ణరాజును అప్రతిష్టపాలు చేయటానికే ఆ వార్తలు సృష్టించారని శ్రీ రాజు ఆ ప్రకటనలో తెలిపారు.

ఆసుపత్రి అధికారుల ఆదేశాలపై 'స్టే'

వరంగల్లు ఆగస్టు 17 :

వరంగల్లు ఎం.జి.ఎం. ఆసుపత్రి ఆవరణలో నవసంఘర్షణ సమితి నెలకొల్పిన రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని తొలగించాలని ఆసుపత్రి అధికారులు జారీచేసిన ఆదేశాలను జిల్లా జడ్జి నిలుపు చేశారు. ఇదిలా వుండగా హనుమకొండ మెట్రోపాలిటన్ ఆసుపత్రి ఆవరణలో నవ సంఘర్షణ సమితి వరంగల్లుజిల్లా జాతీయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆమరణ నిరాహారదీక్షలో 800 మంది యీ ఉద్యమంలో పాల్గొన్నారు.

18 వ తేదీన జిల్లా కేంద్రం "వరంగల్" రాలీ నిర్వహించనున్నట్లు కన్వీనర్ శ్రీ శ్రీనివాసరెడ్డి తెలిపారు. జిల్లా స్థాయి రాలీలు నిర్వహించాలని రాష్ట్ర కమిటీ యిచ్చిన పిలుపు మేరకు యీ రాలీ నిర్వహిస్తున్నామని, విద్యార్థులు, యువజనులు సహకరించాలని ఆయన కోరారు. (కం)

నవంబరులో స్టాంపుల ప్రదర్శన

హైదరాబాద్, ఆగస్టు 17 :

విశాఖపట్టణంలో నవంబరు 12వ తేదీ నుండి 14వ తేదీ వరకు అఖిలిత రాష్ట్ర స్థాయి స్టాంపుల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఆంధ్ర సర్కిల్ పోస్ట్ మాస్టర్ జనరల్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ ప్రదర్శనలో 350 ఫ్రేములు ప్రదర్శించే ఏర్పాట్లు చేస్తున్నారు. వీటిలో 300 ఫ్రేములు పోటీకి ఉద్దేశించినవి, రాష్ట్రంలోనివారెవరయినా ఈ ప్రదర్శనలో పాల్గొనవచ్చు. ఇతర వివరాలకు కార్యదర్శి, 'ఎపెక్స్-86' కేరాఫ్ పోస్టు మాస్టర్ జనరల్, హైదరాబాద్-1 అనే చిరునామాలో సంప్రదించవచ్చు.

ట్రయ్యెల్లార్‌కు పి.ఎల్.ఓ. పిలుపు

ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 17

లెబనాన్‌లోని పాలస్తీనా శరణార్థుల శిబిరాల్లో ఇజ్రాయిల్ దాడులను అరికట్టడానికి తనపలుకుబడిని ఉపయోగించాలని సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ జేవియర్ పిరెజ్ డికుయెల్లార్‌కు పాలస్తీనా విమోచన సంస్థ పిలుపు యిచ్చింది.

ఏటూరునాగారంలో 28 మంది దుర్మరణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, ఆగస్టు 17 :

వరంగల్‌జిల్లాలోని ఏటూరు నాగారంలో గోదావరి వరదల్లో మొన్న కొట్టుక పోయిన ముప్పయి మందిలో 14 మంది వ్యక్తులు మరణించారని వార్తలు తెలిసింది. అయినప్పటికీ దాదాపు 28 మంది ఈ విపత్తుకు గురయి దుర్మరణం చెందినట్లు అధికార వర్గాలు తెలిపాయి.

ఉధృతంగా ప్రవహించిన వరద గోదావరి దయ్యం బాగుతో జతగూడి ఎగువన నున్న నాలుగు లోయలను ఘోరంగా తీర్చి వేసింది. ఈ కారణంగా ప్రస్తుతం ఏటూరు నాగారానికి హన్మకొండ-వరంగల్‌తో సంబంధాలు తెగిపోయాయి, సహాయ కార్యక్రమాలు మందగించాయి. కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

వరంగల్లు నుండి మా విలేఖరి ఇలా పంపారు

గోదావరినది నీటిమట్టం పెరగడంతో వరంగల్లు ప్రాంతంలో సుమారు నలభై గ్రామాలు మునిగిపోయాయి. ఏటూరునాగారంలో దాదాపు 4500 ఇండ్లు మునిగిపోయాయి ఎనిమిది వందల బియ్యం బస్తాలు, 70 డ్రమ్ములపామోలిన్ ఆయిలు, విలువైన జిగురు బస్తాలు నీటిపాలయ్యాయి

ఏటూరు నాగారంలో 70 శాతం ప్రజలు ఇండ్లు కోయట కాలం గడుపుతున్నారు. వరద నీటవల్ల మిరపనారుకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు విన్న 165 బస్తాల బియ్యం అందచేసింది వివిధ ప్రాంతాలలో అయిదు సహాయ శిబిరాలను ఏర్పాటు చేసి సుమారు రెండు వేల కుటుంబాలకు రక్షణకల్పించినట్లు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ తెలిపింది.

జంపన్నవాగు పొంగటంతో వెళ్ళేటి ఎల్లికు చెందిన ప్రజలు రక్షణకోసం ఏటూరు నాగారం చేరారు, పల్లెకుచెందిన ఇద్దరు వరదలో పడ్డుండగా మరణించినట్లు తెలిసింది

ఎస్రాకు వరి కి.మీ. దూరంలోని కనుకుంట మడుగు కల్వర్టు, నలభై అడుగుల మేర రోడ్డు దాగా దెబ్బతిన్నాయి. శకవాయి దగ్గర మొండలోగు కల్వర్టు కూడా దాగా దెబ్బతిన్నది. జనిగలంచ, చిన్న బోయగూడెం రోడ్డు శిథిలదశలో వుంది

దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఎస్. యతిరాజారావు ఏటూరు నాగారంలో వుండి వివిధ సహాయ కార్యక్రమాలు పర్యవేక్షిస్తున్నారు. టెలిఫోన్, రవాణా సౌకర్యాలను పునరుద్ధరించడానికి అధికారులు తీవ్రంగా కృషిచేస్తున్నారు.

సామూహిక ప్రార్థనలు

(ఆంధ్రపత్రిక వార్తినిధి)
హైదరాబాద్, ఆగస్టు 17 :

రిజర్వేషన్ల పెంపుదల కారణంగా మెరిట్ దాగా దెబ్బతినే అవకాశమున్నందువల్ల మెరిట్‌ను కాపాడమని కోరుతూ ఆంధ్రప్రదేశ్ నవ సంఘర్షణ సమితి కార్యకర్తలు నేడు రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాలలో, మసీదులలో, చర్చిలలో, గురుద్వారాలలో సామూహిక ప్రార్థనలు జరిపారు.

"మెరిట్‌ను రక్షించు భగవంతుడా" అనే ప్లేయింగ్ కార్డ్సును మెడలకు తగిలించుకొని విద్యార్థినీ విద్యార్థులంతా ప్రార్థనలు జరిపారు.

సికింద్రాబాద్‌లోని బిర్లా మందిర్, గన్‌పౌండ్రి చర్చి, అఫ్జల్‌గంజ్‌లోని గురుద్వారా, మక్కా మసీదుల వద్ద సంఘర్షణ సమితి కార్యకర్తలు భజన జరుపుతూ ప్రదర్శిస్తూ గంటన్నరకు పైగా ప్రార్థనలు చేశారు.

బారత్‌కు గోర్బచేవ్ ప్రశంస

మాస్కో, ఆగస్టు 17

ఆసియా పసిఫిక్ దేశాల సామూహిక భద్రత విషయంలో రష్యాలో మాత్రమే కాక యితర దేశాలతో కూడా సంప్రదింపులు జరపాలనే భారత్ వాంఛను రష్యా నాయకుడు శ్రీ గోర్బచేవ్ ప్రశంసించాడు.

ఈ సామూహిక భద్రత ఆలోచనను భారత్ ప్రధాని శ్రీ రాజీవ్ మాస్కోలో 1985లో వ్యక్తపరిచినప్పుడు శ్రీ గోర్బచేవ్ పునః ప్రతిపాదించాడు. దానిని యీనెల 15వతేదీన రాయబారి శ్రీ కేల్‌తో జరిగిన సంభాషణలో ఆయన తిరిగి ప్రస్తావించాడు.

అసాధారణంగాజరిగిన యీఇంటర్వ్యూ 75 నిమిషాలు సాగింది. ప్రధాని శ్రీ రాజీవ్ శుభాకాంక్షలను వ్యక్తిగతంగా శ్రీ గోర్బచేవ్ స్వీకరించటానికి యీ సమావేశం ఏర్పాటయ్యింది.

విమానయాంత్రిక లోపంవల్ల ప్రధాని శ్రీ రాజీవ్ గత ఆదివారం మాస్కోలో ఆగినప్పుడు, ఆయనను రష్యా పొలిట్ బ్యూరోసభ్యుడు ప్రథమ ఉప ప్రధాని శ్రీ అలిఫ్, ఉప విదేశాంగమంత్రి శ్రీకపిత్సా విమానాశ్రయంలో కలుసుకున్నారు. రష్యా ఏర్పాటుచేసిన ప్రత్యేకవిమానంలో శ్రీ రాజీవ్ ఢిల్లీకి బయలుదేరే వరకూ అరు గంటలసేపు వారు ఆయనలోనే వున్నారు. శ్రీ రాజీవ్ తన సందేశంలో ప్రభుత్వానికీ, ప్రజలకు కృతజ్ఞతలు, శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ కార్యకలాపాలలో తీరుబడి లేకున్నా శ్రీ రాజీవ్ సందేశాన్ని శ్రీ గోర్బచేవ్ స్వయంగా అందుకోవడం గమనార్హం, భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఆయన శ్రీ రాజీవ్ సందేశాన్ని అందుకొని, భారత ప్రజలకు తన శుభాకాంక్షలు అందచేశాడు.

తన భారత పర్యటన తేదీని త్వరలో నిర్ధారిస్తామని ఆయన శ్రీ కేల్‌కు తెలిపాడు.

రాష్ట్రస్థాయి సదస్సు

హైదరాబాదు, ఆగస్టు 17

రిజర్వేషన్లపరిరక్షణ విషయమై చర్చించటానికి ఈనెల 31న హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి సదస్సును ఏర్పాటు చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ సమసంగ్రామ పరిషత్ కన్వీనర్ శ్రీ ఆర్.కృష్ణయ్య జాయింట్ కన్వీనర్ శ్రీ వి.శ్రీహరి తెలిపారు.

ఇవాళ ఉదయం వారు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ సదస్సులోనే శాశ్వత కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తామనీ సదస్సుకి ప్రతిజిల్లాకాలేజీల నుంచీ, విశ్వవిద్యాలయాలనుంచి అయిదేసి మంది ప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు.

బస్‌లగాలితీసివేస్తున్న విద్యార్థులఅరెస్టు-ఆంధ్రయువతీమండలివద్ద

ఆర్.పి యస్ 4/358/84 తేది: 6-8-86

స వ ర ణ

7-5-84 నేటి గల అనంతపురం జిల్లా అసాధారణ రాజపత్రము (గెజిట్‌లో) 6 మరియు 7 పుటలలో ప్రచురింపబడిన అనంతపురం జిల్లా నంబులపూలకుంట మండలము గౌకనపల్లి గ్రామము సర్వే నంబరు 448/2 నందు 1-87 ఎకరములు భూమి బలహీనవర్గాలవారి ఇండ్లస్థలములకుగాను సేకరించుటకు ప్రకటించిన భూసంపాదన చట్టపు 4 (1) మరియు 6 నెక్షను ప్రకటనలకు యీ కింగువ సవరణ యివ్వబడినది

బదులుగా	చదవండి
కదిరి తాలూకా తహశీల్దారు కదిరి ఎక్కడెక్కడ తలలో	అక్కడ నంబులపూలకుంట మండలం మండల రెవిన్యూ అధికారి నంబులపూలకుంట అని

(సం) అశోక్‌కుమార్ టిగిడి
జిల్లా కలెక్టరు

సమాహ దేవస్థానముల కార్యాలయము, జమ్మలమడుగు టవున్ — కడప జిల్లా

టెండరు నోటీసు

ఈ దిగువ కనుపరచిన పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు రిజిష్టరు కంట్రాక్టర్లదార్లనుండి మరియు లిస్టు కంట్రాక్టర్లదార్లనుండి 25-8-1986వ తేది ఉదయము 10 గంటల వరకు క్రింద సంతకముదారునికే తీసికొనబడును అదే రోజు సాయంకాలము 4 గంటకు కడప ఎండోమెంటు అసిస్టెంటు కమిషనరు వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని హాజరుగానున్న టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును టెండరు షెడ్యూల్స 20-8-86 నుండి 23-8-86 వరకు పై కార్యాలయములో లభించును ఏ కారణము లేకయే ఏ ఒక్క టెండరునైనను లేక అన్ని టెండర్లనైననూ నిరాకరించుటకు డిపార్టుమెంటు వారికి అధికారము కలదు

వరుస నెం	పని వివరము	ఎస్టిమేటు మొత్తము	ఎర్నెస్టు డిపాజిట్టు	టెండరు వెట్టేటు	పని పూర్తి చేయుకాలము
	జమ్మలమడుగు పెద్ద — పసుపుల గ్రామములో వేంచేసియున్న దేవస్థానములు	రూ.	రూ.		
1.	శ్రీ వీరభద్రస్వామి దేవస్థానము జీర్ణోద్ధరణ పనులు	98,300	2 460	30	9 మాసములు
2.	శ్రీ ఈశ్వరస్వామి దేవస్థానమునకు మరమ్మతులు	12,000	300	15	2 మాసములు
3	శ్రీ మాధవస్వామి దేవస్థానమునకుమరమ్మత్తులు	12,000	300	18	2 మాసములు

(సం) సి. నవనీశ్వరరెడ్డి
కార్యనిర్వహణాధికారి

బాలలక్ష్య మానపత్రిక "బాలరంజని" తప్పక చదవండి

No D-29015/1/85 - COPTSL

భారత ప్రభుత్వము

మినిస్ట్రీ ఆఫ్ ఇండస్ట్రీ

డిపార్టుమెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్

కమీషనర్ ఆఫ్ పేమెంట్స్ ఫర్ ట్రాన్స్‌ఫార్మర్ & స్విచ్‌గేర్ లిమిటెడ్ కార్యాలయము
19, మొదటి అంతస్తు, గ్రీమ్స్‌రోడ్
మద్రాసు-600006
ఫోన్ నెం. 476545

ట్రాన్స్‌ఫార్మర్ & స్విచ్‌గేర్ (అక్షిజన్ & ట్రాన్స్‌ఫర్ ఆఫ్ అండర్ టేకింగ్స్) చట్టం 1983 (41 ఆఫ్ 1983) క్రింద కమీషనర్ ఆఫ్ పేమెంట్స్ ఫర్ ట్రాన్స్‌ఫార్మర్ & స్విచ్‌గేర్ లిమిటెడ్‌నకు క్లెయిములు తాలూకు విదర్శనము దాఖలుచ్చుట గురించి నోటీసు.

—(o)—

పైన తెల్పిన చట్టం క్రింద కమీషనర్ ఆఫ్ పేమెంట్స్ ఫర్ ట్రాన్స్‌ఫార్మర్ & స్విచ్‌గేర్ లిమిటెడ్ మద్రాసునకు క్లెయిములు దాఖలుపర్చి వుండి సదరు చట్టంనకు చేర్చివున్న షెడ్యూలు తాలూకు క్యాటగిరి I మరియు క్యాటగిరి II లోనికి వచ్చు వ్యక్తులందరికి.

—(o)—

2 పైన తెల్పిన చట్టంయొక్క సెక్షన్ 20 లోని సబ్-సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొంటు కమీషనర్ ఆఫ్ పేమెంట్స్ వారు క్లెయిమ్సు దాఖలు చేయడానికి 1986 సెప్టెంబరు 15 వ గడువు తేదీగా నిర్ణయించి వున్నారు ఈ తేదీ వారు లేదా అంతకుముందుకు గాని ట్రాన్స్‌ఫార్మర్ మరియు స్విచ్‌కేర్ లిమిటైడ్‌పై క్యాటగిరి I మరియు క్యాటగిరి II ల క్రింద ఇది వరకే క్లెయిములు దాఖలు ఎర్పిపన్నవారు తమ క్లెయిముల తాలూకు నిదర్శనమును కమీషనర్ ఆఫ్ పేమెంట్స్ ఫర్ ట్రాన్స్‌ఫార్మర్ & స్విచ్‌గేర్ లిమిటెడ్ 19, మొదటి అంతస్తు గ్రీమ్స్‌రోడ్, మద్రాసు — 600 006 నకు ఏ పనిరోజునైనా ఉ 9-30 గంటల నుండి సా 5-30 గం॥ మధ్య దాఖలుపర్చవలెను. క్యాటగిరి I మరియు క్యాటగిరి II లోని ఏ క్లెయిముదారుడైన 1986 సెప్టెంబరు 15 తేదీ వారు లేక అంతకుముందుగా క్లెయిము తాలూకు నిదర్శనమును దాఖలు పర్చనిచో వారి పేరు ఎదరు చట్టంలోని సెక్షన్ 20 తాలూకు సబ్ సెక్షన్ (3) క్రింద కమీషనర్ ఆఫ్ పేమెంట్స్‌చే ఇవ్వబడు చెల్లింపులనుండి తీసివేయబడును.

3. 1986 జూలై 29 వ తేదీ నా ద్వారా జారీచేయబడింది.

(సం) ఎస్. కె. ప్రసాద్
కమీషనర్ ఆఫ్ పేమెంట్స్
ఫర్ ట్రాన్స్‌ఫార్మర్ & స్విచ్‌గేర్ లిమిటెడ్
(ఫోన్ నెం. 381377 — ఢిల్లీ)

మద్రాసు
1986 జూలై 29

davp 563 (167) 86

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radha Krishna, Phones: 236992, 235867.

ఆంధ్రప్రదేశ్ కేడర్ ఐ. ఎ. ఎస్. ప్రొబేషనీలు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావును ఆయన నివాసంలో కలుసుకొని మాట్లాడుతున్న దృశ్యం,

అధ్యాపకులకు ప్రమోషన్లు, వేతనాల స్కేళ్ళపై మెహరోత్రా కమిటీ సిపార్సులు

న్యూఢిల్లీ, ఆగస్టు 17:

ఉపాధ్యాయులకు పైంస్కేలు ప్రమోషన్ పథకం స్థానే సామర్థ్యం ఆధారంగా రెండు స్థాయిలలో ప్రమోషన్ యిచ్చే పథకాన్ని మెహరోత్రా కమిటీ సిపార్సు చేసింది. కమిటీ నివేదిక యిటీవలే విశ్వవిద్యాలయాల గ్రాంట్లు సంఘానికి సమర్పించబడింది. 60 ఏండ్లు నిండినవారికి తిరిగి నియామకాలు యివ్వరాదు విరమింపేయాలని సూచించింది. ఢిల్లీ విశ్వవిద్యాలయ అధ్యాపక ప్రతినిధి వర్గం యూనివర్సిటీ-కళాశాల అధ్యాపకుల జాతీయ సమాఖ్య శ్రీ ఎం. పి. సింగ్ నాయకత్వాన గ్రాంట్లు సంఘం చెయిర్మన్ శ్రీ యశ్‌పాల్‌ను, శ్రీ మెహరోత్రాను కలుసుకొన్నది. నాలుగవ వేతన సంఘం సిఫార్సుల వలనే ఉపాధ్యాయుల వేతన స్కేళ్ళ స్థాయిని పెంచవలసిందిగా తమ కమిటీ సిపార్సు చేసిందని శ్రీ మెహరోత్రా వారికి తెలియ జేశాడు.

అధ్యాపకులు రైట్ టు రిటయర్స్ వ్యాయామ విద్య రైట్ టు రిటర్స్ వీరి వేతనాల స్కేళ్ళను సమాన స్థాయిలో వుంచాలని. ఒర్జిత కాలంలోగా ప్రమోషన్ పొందే పథకాన్ని రద్దు పరచాలని కోరింది,

ప్రొఫెసర్ల క్రొత్త గ్రేడ్ ఏర్పాటుకు వీలు కలుగుతుంది. పైగా యీ గ్రేడ్‌లో స్కేలు సివిల్ సర్వీసులో అత్యున్నత స్థాయికి అందుకుంటుంది. అధ్యాపకులకు వైద్య భీమా పథకాన్ని కూడా కమిటీ సిఫార్సు చేసినట్లు తెలిసింది.

కొన్ని కళాశాలకు స్వయం ప్రతిపత్తి కల్పించబడుతుంది. అని స్వయంగా డిగ్రీలు యిస్తాయి. రీడర్లు. ప్రొఫెసర్ల పుద్యోగాలు బహిరంగ ఎంపిక ద్వారా భర్తీచేయ బడుతాయి.

ఏడవ ప్రణాళికలో 500 కళాశాలలను యిందుకు ఎంపిక చేస్తారు. ఈ పథకం ద్వారా రెండు రకాల కళాశాలలు అవుతాయి. రెండు రకాల అధ్యాపకులు వుంటారని ఢిల్లీ అధ్యాపక వర్గం తెలిపింది. తాము సూచించిన సిఫార్సులు విరసించింది.

విశ్వవిద్యాలయ అధ్యాపకులకు సిఫార్సు చేసిన వేతనం స్కేలు చివరి దాకా అందుకోవడానికి లెక్చరర్లకు 28 ఏండ్లు పట్టుతుంది. రీడర్లకు 16 ఏండ్లు, ప్రొఫెసర్లకు 12 ఏండ్లు పట్టగలదు. లెక్చరరు పుద్యోగానికి కనీస విద్యార్హత పోస్టు గ్రాడ్యుయేట్ అయివుండడమే. ఎం.ఫిల్. వుంటే ప్రారంభవేతనం ఎక్కువగా వుంటుంది. అలాగే పి.హెచ్. డి.లకు కూడా యిస్తారు.

ఈ నెల 18న ఢిల్లీ విశ్వవిద్యాలయ అధ్యాపక సంఘం కార్యవర్గం సమావేశమై సిఫార్సులను చర్చిస్తుంది.

సిఫార్సులు బహిర్గతం చేయాలని జాతీయ సమాఖ్య కోరింది పార్లమెంటు సమావేశాలు ముగిశాక అధికారికంగా వెల్లడించగలమని గ్రాంట్ల సంఘం తెలిపింది.

స్వయం ప్రతిపత్తి కళాశాల ఏర్పాటుకు సమాఖ్య వ్యతిరేకత వ్యక్తం చేసింది.

నల్గొండ జిల్లాలో మెట్ట సాగు అభివృద్ధికి గ్రామాల దత్తత

నల్గొండ, ఆగస్టు 17

నల్గొండ జిల్లాలో మెట్ట వ్యవసాయం అభివృద్ధి చేయడానికి ప్రతి రెవెన్యూ మండలంలోను రెండు గ్రామాలను వ్యవసాయశాఖ దత్తత తీసుకొంటుందని జిల్లా వ్యవసాయశాఖ జాయింటు డైరెక్టర్ శ్రీ నర్సిరెడ్డి తెలిపాడు. ఈ గ్రామాలలో మెట్ట వ్యవసాయంలో అధునిక పద్ధతులను రైతులకు బోధించి, సబ్సిడీతో అధిక ఉత్పత్తి విత్తనాలు, ఎరువులు, మందులు సరఫరా చేస్తామని అన్నాడు. ఈ కార్యక్రమానికి రూ. 18 లక్షలు సబ్సిడీగా కర్చు చేస్తామని తెలిపాడు. జిల్లాలో దుర్భిక్షానికి గురైన 48 మండలాలలో ఎరువుల సరఫరాకు సబ్సిడీగా రు.18లక్షల 50 వేలు వ్యయం చేశామని అన్నాడు: మూనె విత్తనాల సద్వినియోగ అభివృద్ధికి 250 హెక్టార్ల ప్రాంతంలో ప్రదర్శన క్షేత్రాలను ఏర్పాటుచేశామని. జిల్లాలో వేరుశనగ పంట అభివృద్ధికి రు. రెండున్నర లక్షలు వ్యయం చేశామని శ్రీ రెడ్డి తెలిపాడు, రబీ పంట తరుణంలో వేరుశనగ పంట అభివృద్ధికి అయిదు పెద్ద ప్రదర్శన క్షేత్రాలను ఏర్పాటు చేస్తామన్నాడు.

ఇరిష్ సీజనులో రు. రెండున్నర లక్షల వ్యయంతో నువ్వులు, ఆముదం, సన్‌ఫ్లవర్ పంటల అభివృద్ధికి ప్రదర్శన క్షేత్రాలు ఏర్పాటు చేస్తామన్నాడు. కందులు, పెసలు పంటల అభివృద్ధి క్షేత్రాలకు రు. ఒకటిన్నర లక్షలు సబ్సిడీతో నాలుగు ప్రదర్శన క్షేత్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. (కం)

అన్నిరకాల పన్ను మదింపులకు ఒకే అకవుంటింగ్ సంవత్సరం

న్యూఢిల్లీ, ఆగస్టు 17:

అన్ని రకాల పన్ను మదింపులకు ఒకే విధమయిన అకౌంటింగ్ సంవత్సరం వర్తించాలని, ఆదాయపు పన్ను చట్టం క్రింద వాణిజ్య సంస్థలకు రిజిస్ట్రేషన్ మంజూరు నిలిపివేయాలని, చెల్లింపు చోటనే పన్ను మునహాయించే వ్యవస్థను విస్తృత పరచాలని ప్రభుత్వం ఒక పత్రంలో సూచించింది.

పార్లమెంటుకు సమర్పించిన ప్రత్యేక పన్నుల క్రమబద్ధం సూక్ష్మీకరణలపై చర్చా పత్రంలో ప్రభుత్వం పై కూడా ప్రతిపాదనలు చేసింది.

లోక్‌సభ ఎదుట ఆ పత్రాన్ని ఆర్థిక మంత్రి శ్రీ సింగ్ వుంచాడు. సంపద పన్ను చట్టాన్ని సవరించాలని యీపత్రం సూచిస్తున్నది. ప్రాతిపదికస్థాయి మినహాయింపు పరిమితిని రు. 200వేల నుంచి రు. 5 లక్షలకు పెంచడం యీ సవరణ లక్ష్యం.

మదింపుదారులు యికనుంచి పన్ను చెల్లించడమేగాక వడ్డీకూడా చెల్లించాలి. ఆ విధమనే ఆదాయపుపన్ను చొరాలను సమర్పించాలి. సంస్థయజమాని కేవలం జీతం పైనవిధించే పన్ను మాత్రమేగాకుండా ఇతర ఆదాయాలపై పన్నుకూడా జీతంనుంచి మినహాయించవచ్చు. అయితే ముందుగా ఆ విధంగా పుద్యోగి కోరాల్సి వుంటుంది.

వడ్డీరేటు నెలకు 2శాతానికి పెంచడం ద్వారా పన్ను చెల్లింపులో అలస్యాన్ని నివారించాలని సూచించబడింది.

వ్యవసాయభూమి బదలాయింపుద్వారా చెరించాల్సి వచ్చే పెట్టుబడిపై లాభాన్ని పన్నునుంచి మునహాయించడం జరుగుతుంది. అదేవిధంగా పారిశ్రామిక సంస్థలను దద్దిపార్శ్వాలనుంచి యితర చోట్లకు మార్చినా కూడా మూలధనంపై లాభాలు పన్ను చెల్లించే అవసరం వుండదు.

ప్రభుత్వ రంగసంస్థ లేదా కార్పొరేషన్‌కు చెల్లింపు జరిగే పక్షంలో సెక్యూరిటీలపై వడ్డీ విషయంలో పన్ను మొత్తం కోత పెట్టడం జరుగదు.

క్రొత్తగా నివాసగృహాన్ని కొనుగోలు చేసినపుడు ఋణం దానిపై వడ్డీ చెల్లించినపుడు ఆ మొత్తాలకు యీ మినహాయింపు సౌకర్యం వర్తింపజేస్తున్నారు. అయితే బాంకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీవితబీమా సంస్థ, యితర గుర్తింపబడిన ఋణ సహాయసంస్థల నుంచి తీసుకున్న అప్పులకే యిది వర్తిస్తుంది.

ఈ చర్య ద్వారా గృహనిర్మాణాలకు ప్రోత్సాహం లభిస్తుంది. ప్రస్తుత గరిష్ఠ పరిమితిని రు. 40 వేల నుంచి పెంచే విషయం పునః పరిశీలించాలని ప్రభుత్వం సంకల్పించింది. ప్రావిడెంటు ఫండు, జీవితబీమా, పొదుపు పత్రాలు మున్నగు వాటికి సంబంధించి వుంటేనే సెక్షన్ 80 సి క్రింద యీ సౌకర్యం లభిస్తుంది.

ఈ సెక్షన్ 80సి క్రింద మినహాయింపులను కంపనీ రంగానికి కూడా వర్తింప జేయడం గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

ఒకే అకౌంటింగ్ ఏడాది నిర్ణయించడం ద్వారా గత సంవత్సరం అనే పద్ధతికి స్వస్తి చెప్పడం జరుగుతుంది.

ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ కె. రామచంద్రరావును పరామర్శిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు.

రాజకీయ పదవులన్నిటిలో బి. సి. లకు 50శాతం రిజర్వేషన్లు:లచ్చన్న ప్రభృతుల డిమాండ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17

గ్రామపంచాయితీల నుంచి రాష్ట్ర శాసనసభ వరకు అన్ని రాజకీయ పదవులలో వెనుకబడిన తరగతుల వారికి 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని వెనుకబడిన తరగతుల నాయకులు శ్రీ గొట్టి లచ్చన్న, శ్రీ టి. బాలాగౌడ్, శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ డిమాండ్ చేశారు.

వెనుకబడిన తరగతుల వారికి ప్రస్తుతం మండల పదవులలో ప్రభుత్వం 20 శాతం మాత్రమే రిజర్వేషన్లను కల్పించింది.

సంఘం నాయకులలో ఒకరైన శ్రీ కె.వి. కేశవులు తమ సంఘం లక్ష్యాలను విలేఖరులకు వివరిస్తూ త్వరలో సంఘం నాయకులు జిల్లాలలో పర్యటించి జిల్లా కమిటీలను నియమిస్తారని తెలిపారు జిల్లా కమిటీలు మండల కమిటీలను ఏర్పాటు చేస్తాయని ఆయన చెప్పారు. వెనుకబడిన తరగతుల ప్రజల దగ్గరకు వెళ్ళి ఇవి మీ హక్కులు అని వారికి చెప్పి వారిని చైతన్యవంతులను చేసే కార్యక్రమం చేపడతామని ఆయన చెప్పారు.

రాష్ట్ర జనాభాలో వెనుకబడినవారు 52 శాతం అంటే 8 కోట్ల 50 లక్షల మంది ఉండగా వారిలో 2 శాతం మంది మాత్రం ఉద్యోగాలలో, విద్యారంగంలో ప్రయోజనం పొందుతున్నారని ఆయన తెలిపాడు.

మిగతావారి అభ్యున్నతికోసం 10ఏళ్ళ కాలంలో 4500కోట్లరూపాయలు వ్యయం చేయాలని ముళీధరరావు కమిషన్ సిఫార్సు చేసిందని దాని అమలుకోసం పోరాడడమే తమసంఘం ప్రధాన కర్తవ్యమని ఆయన చెప్పారు.

కేవలం రిజర్వేషన్ల సమస్యపైన తమ సంఘం దృష్టిని కేంద్రీకరిస్తున్నదని చెప్పడం సరైనదికాదని అన్నాడు.

నర్మదానది పొంగు

అహ్మదాబాద్, ఆగస్టు 17 -

నర్మదానది పరిమాదర్శాయిని మించి పొంగడంతో భరూచ్ జిల్లాలోని ఐదు తాలూకాలలో పాలా మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. భరూచ్ పట్టణంలోని పల్లపు ప్రాంతాలలోకి నీరు వచ్చింది.

भारतीय खाद्य निगम FOOD CORPORATION OF INDIA

మేలురకమైన గోధుమలు అమ్మబడును

భారత ఆహార సంస్థ ఒక టన్ను 2050/- రూ॥ చొప్పున (పప్పులు మినహాయించి) బస్తాలలో నింపి (గ్రాస్ వెయిట్‌మీద) విక్రయించుచున్నది.

కొనదలచినవారు సమీపమున వున్న భారత ఆహార సంస్థ జిల్లా కార్యాలయము లేక గిడ్డంగులందు సంప్రదింపవలసినది.

కనీసము పది టన్నులు లేక అంతకుమించి కొనుగోలు చేయవలయును. ధర ముందుగా చెల్లించవలయును.

మంత్రుల ఘెరావో

నల్గొండ, ఆగస్టు 17:

నవ సంఘర్షణ సమితి, నల్గొండ శాఖ కార్యకర్తలు స్వాతంత్ర్య దినోత్సవం నాడు నల్గొండలో మంత్రులను ఘెరావో చేశారు, పోలీసు పెరేడ్ మైదానంలో జండా ఆవిష్కరణ అనంతరం సభలో ప్రసంగించబోతున్న రోడ్డు భవనాల శాఖ మంత్రి శ్రీ కె. జానారెడ్డిని చుట్టుముట్టడానికి ప్రయత్నించిన. రిజర్వేషన్ల వ్యతిరేకులను నిరోధించడానికి పోలీసులు లాఠీ ఛార్జి చేశారు.

అనంతరం గెస్టుహౌసుకు వెళుతున్న మంత్రులు శ్రీ జానారెడ్డి, శ్రీ ఎం. వరసింహులు లను పోలీసు హెడ్ క్వార్టర్సు వద్ద నిలిపి ప్రదర్శకులు ఘెరావో చేశారు. మంత్రులిద్దరూ ప్రదర్శకులతో పాటు గెస్ట్ హౌస్‌కు నడిచి వెళ్ళి గంటసేపు వారితో చర్చలు జరిపారు.

సంతోష్‌నగర్ వద్ద 300 మంది అరెస్టు

హైదరాబాదు, ఆగస్టు 16:

సంతోష్‌నగర్ చౌరస్తా వద్ద రాస్తారోకో చేసిన 300 మంది నవ సంఘర్షణ సమితి కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి, భవానీ నగర్ పోలీస్ స్టేషనులో ఉంచారు. అరెస్టు అయినవారిలో 140 మంది స్త్రీలు ఉన్నారు. డి.ఎం.అర్.ఎల్., మిధానీ మొదలయిన కార్యాలయాలకు వెళ్ళే బస్సులను, ఇతర సిటీ బస్సులను కార్యకర్తలు నిలిపివేశారు.

టెలికం ఇంజనీర్ల నిరసన ప్రదర్శన

విజయవాడ, ఆగస్టు 17:

నాన్ఫ్రీ వేతన సవరణ సంఘం చేసిన సిఫార్సులకు నిరసనగా విజయవాడలో టెలికం జూనియర్ ఇంజనీర్లు వర్క్ టు రూల్ పద్ధతి పాటిస్తున్నారు. సర్కిల్ పరిధిలో జనరల్ ఆఫీసు ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి భోజన విరామ సమయ ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు.

తమ వేతనాలను 550-900 స్కేలుకు పెంచాలని డిమాండు చేస్తూ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు తాము యీ ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్నామని విజయవాడ టెలికం జూనియర్ ఇంజనీర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ జయంతకుమార్ తెలిపారు. తమ కోర్కెలు నెరవేరే వరకు ఆందోళన కొనసాగుతుందని ఆయన తెలిపారు.

DIRECTORATE GENERAL BORDER SECURITY FORCE
RECRUITMENT OF ASSISTANT COMMANDANTS

Advt. No. AC (DE)/1/86

Applications are invited from male Indian citizens for appointment to Group 'A' posts of Assistant Commandant in Border Security Force, Ministry of Home Affairs, Government of India. The posts are temporary but likely to be extended from time to time. Selected candidates will be liable for service anywhere in the Union of India or outside.

There are at present 90 vacancies including 15% reserved for SCs & 7½% for STs. If suitable candidates for the reserved vacancies are not found, these will be carried over to the next recruitment.

PAY : Rs. 700-40-900-EB-40-1100-50-1300. Other benefits, Dearness allowance, House Rent allowance, City Compensatory allowance and any other local allowance as admissible under the rules governing the grant of such allowances under the Central Government. (The pay scale is under revision).

AGE : Between 19 and 25 years as on 1-7-86. Upper age limit is relaxable for SC/ST candidates by 5 years. Relaxable also to Government servants proportionate to number of years of service rendered by them subject to maximum 5 years in accordance with the instructions issued by the Central Govt., the relevant portion of which is a under:— "..... the age relaxation will be admissible to such of the Government servants as are working in posts which are in the same line or allied cadres and where a relationship could be established that the service already rendered in a particular post will be useful for the efficient discharge of the duties of the post(s) recruitment to which has been advertised..... .

QUALIFICATION : Degree of a recognised University.

PHYSICAL STANDARD : Candidates should satisfy the minimum physical standards namely:—

(i) Height : 165 Cms.
(ii) Chest: 81 (unexpanded), 86 Cms. (expanded)
(iii) Weight : 50 Kgs.
(iv) Candidates must not have knock-knees or flat foot.

MEDICAL STANDARD :
Eye sight : The following standards are prescribed for distant and near vision with or without glasses :

Distant Vision		Near Vision	
Better eye (correct vision)	Worse eye	Better eye (correct vision)	Worse eye
6/6	6/12 or 6/9)	J.I.	J.II

Colour vision : Candidates for appointment to all group 'A' posts in Border Security Force are required to pass the colour vision test.

Blood pressure : The Board will use its discretion regarding blood pressure. A rough method of calculating normal maximum systolic pressure is as follows:—

(i) candidates in age group of 19-25 years the average is above 100 plus the age.

(ii) candidates over 25 years of age the general rule of 100 plus half the age.

NOTE : (1) The above regulations are published for the convenience of candidates and in order to enable them to ascertain the probability of their coming upto the required physical standard.

(2) To be passed as fit for appointment a candidates must be in good mental and bodily health and free from any physical defect likely to interfere with the efficient performance of the duties of this appointment.

(3) It should, however be clearly understood that the Government of India reserve to themselves, absolute discretion to reject or accept any candidate after considering the report of the Medical Board.

SELECTION FOR TESTS AND INTERVIEW : Candidates satisfying the minimum conditions will be called for Preliminary Test for physical fitness - basic intelligence tests etc. and those who qualify at the Preliminary Tests will be called for Final Tests/Interview. Candidates will have to appear at their own expense for these tests/interview. The candidates belonging to Scheduled Castes/Scheduled Tribes who are not already in service of the Central/State Government, Corporation, Public Sector Undertakings/Local Govt. Institutions, when called for interview will be allowed a single second class railway fare chargeable by passenger train by the shortest route from the railway station nearest to their normal place of residence or from which they actually perform the journey whichever is nearer to the place of interview and back to the same station provided the distance travelled by rail each way exceeds seventy five Kilometres. For road journeys between stations not connected by rail the candidates will be allowed the actual fare or road milege at the lowest rate for Govt. servant as admissible under the Supplementary Rules whichever is less provided the distance covered by road is more than thirty two kilometres each way. The place and time of interview/test will be intimated to the candidates in due course. The Govt. of India shall not be liable for any claims arising out of any injury etc. suffered during the tests. The decision of the Board shall be final in all matters connected with the selection.

Applications (in the form prescribed below) should reach the Deputy Director (Pers), Directorate General BSF, 10, CGO Complex, Lodhi Road, New Delhi-110003 on or before 30th Sept 86 (30-9-1986). Covers containing application must be superscribed in bold letters as APPLICATION FOR THE POST OF ASSISTANT COMMANDANT IN BSF. Each application shall be accompanied by crossed Postal Order worth Rupees two in the case of candidates belonging to SCs/STs and Rupees ten in the case of others. These should be marked payable to the Deputy Director (Pers), Directorate General, BSF, at General Post Office, New Delhi-110001. Candidates already employed in Govt. Organisation should apply through their employers. Applications containing incomplete information will be summarilly rejected. No correspondence or inquiries from the applicants will be entertained.

APPLICATION FORM FOR THE POST OF ASSISTANT COMMANDANT IN BORDER SECURITY FORCE (MINISTRY OF HOME AFFAIRS, GOVT.)

(The form should be filled in be the candidate in his own handwriting, should be completed in all respects and should be accompanied by certified copies of testimonials. A copy of recent passport size photograph should also accompany the application. Incomplete applications will not be entertained. Answers must be given in words and not by dashes and dots).

Recent Passport Size Photograph

1. Full Name in block capitals :
2. Father's name and profession :
3. Permanent address in full :
House No./Name
Village —
PO —
Distt —
State —
Pin Code —
4. Present address in full (candidates must make arrangements to see that communications sent to them at this address are redirected, if necessary)
5. Nationality (State whether by birth or by domicile)
6. Do you belong to Scheduled Caste/Scheduled Tribe? If so, attach a certificate from a Revenue Officer not below the rank of a Tehsildar/Mamladar.
7. Date of birth according to Christian era. In figures — In words— (Attach a certified copy of your Matriculation/Higher Secondary or School Leaving Certificate in support of your age)
8. Details of examinations passed starting from Matriculation/School Leaving Certificate onwards.

Name of School/ College with Address	Examination passed	Division/ class obtained	Percentage of marks obtained

9. Did you achieve any distinction in athletic or sports? If so, give details.
10. Have you been a member of the National Cadet Corps? If so, give details of NCC training and experience you have had and certificate passed. Copies to be attached.
11. (a) Are you married?
(b) If your answer to (a) is yes, state whether you have more than one wife living. (If so, do you understand that if successful, you will not be appointed unless the Govt. of India satisfied that there are special grounds of doing so)
12. State, if you are employed
(a) Name & address of the employer/Department/Office where employed.
(b) Date of regular appointment & Whether holding permanent/temporary post.
(c) Designation/rank held
(d) Whether no objection certificate from the employer attached, if not reasons thereof.
13. Details of Crossed Indian Postal order :
(i) Number & date — (ii) Amount

N.B. : The candidates shall produce the original certificates at the time of tests/interview. Non production shall be a disqualification.

DECLARATION

I hereby declare that entries in this form as above are true and correct to the best of my knowledge and belief.

Station : _____
Date : _____
Signature of applicant

Note : If any one who does not fulfil the minimum physical, educational and other qualifications chooses to apply, he runs the risk of incurring wasteful expenditure for which the Government of India or the Selection Board accepts no responsibility.

davp 561(385)86

విజయవంతమైన 14 వ సంయుక్త వారం

రోజు 3 ఆటలు

సంధ్య 35mm ఎ/సి-హైదరాబాద్ 2.00 6.00 9.00 | ప్రశాంత్ ఎ/సి సికింద్రాబాద్ 2.00 6.00 9.00

కోణార్క్ 70mm ఎ/సి (దిల్‌సుఖ్‌నగర్) 2.45 6.45 9.45

శకుంతల కోఠి | రాజరాజేంద్ర విజాయవాడ | వెంకటేశ్వర మిర్యాలగూడ

సీతారామ వరంగల్ | శ్రీనివాస జగిత్యాల | లక్ష్మి నల్గొండ

సర్దార్ ఖమ్మం (ఉదయం ఆటలు) | రాఘవ మహాల్ ఖమ్మం

అడ్వాన్సు బుకింగ్ : రోజు ఉ॥ 11 గం॥ నుండి మ॥ 1 గం॥ వరకు & సా॥ 4 గం॥ నుండి 5 గం॥ వరకు కలదు. — శ్రీ సాయికృష్ణ ఫిలింస్

నేడే చూడండి! నేడే చూడండి!

విజయవంతమైన 7 వ వారం

తారకరామ హైదరాబాద్ 2 30 6-15 9-30 | మనోహర్ సికింద్రాబాద్ 2-15 6-30 9-30

రామయ్య చిత్రమందిర్ వరంగల్ | కిన్నెరసాని ఖమ్మం

నటరాజ్ విజాయవాడ | శ్రీవెంకటేశ్వరడీలక్స్ కరీంనగర్

స్వర్ణ కళామందిర్ జనగాం

అడ్వాన్సు బుకింగ్ : తారకరామ థియేటర్లలో ప్రతి ఆటకు ఒకగంట ముందు ఇవ్వబడును. — రామకృష్ణ రిలీజ్

విజయవంతమైన 15 వ సంయుక్తవారం!

రోజూ 3 ఆటలు 2-30 6-15 9-15

హెచ్చరిక: ఈ చిత్రమునకు సంబంధించిన పూర్తి వీడియో హక్కులన్నియు నిర్మాతవే. ఈ చిత్రమును ఎవరైనా ఎక్కడైన వీడియోలో ప్రదర్శించిన ఎడల వారు సెక్షన్ 52 A 64 ప్రకారం క్రిమినల్‌గా శిక్షార్హులు.

వెంకటేశ 70ఎంఎం ఎ/సి (హైదరాబాద్) | అంజలి సికింద్రాబాద్

కాకతీయ 35mm వరంగల్ | అశోక్ నిజామాబాద్ | సర్దార్ ఖమ్మం

నటరాజ్ కరీంనగర్ | శకుంతల మిర్యాలగూడ

అడ్వాన్సు బుకింగ్: వెంకటేశ 70ఎంఎం థియేటర్‌లో రోజు ఉ॥ 11గం. నుండి మ॥ 1 గం. వరకు & 4 గం. నుండి 5 గం. వరకు కలదు. — శ్రీ లక్ష్మీచిత్ర

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఎర్రకోటవద్ద సైనికదళాల గౌరవ వందనం స్వీకరిస్తున్న ప్రధాని శ్రీ రాజీవ్.

కళాసుబ్బారావుపై నిదుల దుర్వినియోగం కేసు ఉపసంహరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17:

నగరంలోని శ్రీ త్యాగరాజ గానసభ నిదుల దుర్వినియోగం ఆరోపణపై తనపై పోలీసులు పెట్టిన కేసును తీసివేశారని, తాను నిర్దోషినని విచారణలో తేలిందని, ఈ మేరకు పోలీసులు ధ్రువపత్రం ఇచ్చారని, శ్రీ కళా సుబ్బారావు శనివారం సాయంత్రం ఇక్కడ పత్రికా గోష్ఠిలో తెల్పారు. కేసు ఉపసంహరిస్తూ పోలీసులు ఇచ్చిన ధ్రువపత్రాన్ని ఆయన విలేఖరులకు చూపారు.

నగరంలో శ్రీ త్యాగరాజ గానసభకు కొత్త భవనం సమకూర్చడానికి శ్రీ సుబ్బారావు అవిరళ కృషి చేశారు. 1984లో అధికారంలోకి వచ్చిన సభ పాలక వర్గంలో కొందరు శ్రీ సుబ్బారావును అప్రతిష్టపాలు చేయడానికి అపవాద నేరం మోపారు.

నిదుల దుర్వినియోగం ఆరోపణపై గత ఏప్రిల్ 17న శ్రీ కళా సుబ్బారావును పోలీసులు అరెస్టు చేసి 24 గంటలు స్టేషన్‌లో నిర్బంధించారు. తమకు అందిన ఫిర్యాదుపై విశాదవిజాలు తెలుసుకోకుండానే పోలీసులు తమను అరెస్టు చేశారని శ్రీ సుబ్బారావు విలేఖరులకు చెప్పాడు.

పోలీసులు కేసు ఉపసంహరించిన విషయాన్ని హైకోర్టుకు తెలియచేస్తామని శ్రీ సుబ్బారావు అన్నాడు.

శ్రీ త్యాగరాజ గానసభ ప్రస్తుతం వున్న స్థితి పట్ల శ్రీ సుబ్బారావు అందోళన వ్యక్తంచేశారు. తాము పెంచి పెద్ద చేసి, నగర ప్రజానీకం అభిమానాన్ని చూరగొన్న శ్రీ త్యాగరాజ గానసభలో గత ఫిబ్రవరి నుండి ఎటువంటి కార్యకలాపాలు జరగడంలేదనీ సంస్థలో పునరుత్తేజ కలిగించడానికి కళాభిమానులతో కలిసి కృషి చేయగలమని ఆయన అన్నారు.

సభకార్యదర్శిగా శ్రీ ఎస్. ఎస్. వరప్రహ్మూర్తి సభ ప్రస్తుత దుస్థితికి బాధ్యుడని శ్రీ సుబ్బారావు ఆరోపించారు. ఆరాధనోత్సవాలలో పాల్గొన్న సంగీత విద్వాంసులకు డబ్బు చెల్లించలేదని, ప్రజలకు కళాకారులకు సంస్థ ఇవ్వరుగు రూ. 1.25 లక్షలు బాకీవుందని ఆయన అన్నారు. జగద్గురు శంకరాచార్య (శృంగేరి) పీఠానికి నర్సరావుపేటలో భవనంకోసం ఏర్పాటు చేసిన వినోద ప్రదర్శనకు టికెట్లు విక్రయించిన మూడు వేల రూపాయలు కూడా కార్యదర్శి దుర్వినియోగం చేసినట్లు శ్రీ సుబ్బారావు వివరించాడు.

సంస్థ ఏటా ప్రచురించే సావనీరుకు 140 పేజీలతో ప్రచురించి, ప్రతికి రూ. 75 వంతున శ్రీ వరప్రహ్మ మూర్తి ప్రెస్‌కు చెల్లించారని. అవలు ఆయన ఖర్చుచేసిన ప్రెస్ (మురళీ ప్రింటర్స్) జంటనగరాలల్లో ఎక్కడా లేనట్లు తెలిందని శ్రీ సుబ్బారావు పేర్కొన్నాడు.

గానసభ ప్రస్తుత పాలకవర్గ గడువు తీవ్ర తీరిపోయిందని ప్రస్తుత అధ్యక్షుడు శ్రీవి. వి. శాస్త్రి మరాం మద్రాసుకు మార్చారని కార్యదర్శి శ్రీ వరప్రహ్మూర్తిని మేనేజింగ్ కమిటి పదవినుండి వైదొలగవలసిందిగా ఏకగ్రీవంగా తీర్మానం చేసిందని శ్రీ సుబ్బారావు తెల్పారు. సంస్థ సంయుక్త కార్యదర్శి శ్రీ జి. శ్రీనివాస్‌ను సంస్థ బాధ్యతలు స్వీకరించవలసిందిగా మేనేజింగ్ కమిటి కోరిందని, అయితే శ్రీ వరప్రహ్మూర్తి బాధ్యతలను సంయుక్త కార్యదర్శికి అప్పగించడంలేదని శ్రీ సుబ్బారావు తెల్పారు.

సభ నిర్వహణకు రిసీవర్‌ను నియమించాలని లేదా అయిదుగురు ఉన్నతాధికారులతో ఏడాదిపాటు సభను నిర్వహించి తదుపరి ఎన్నికలు జరపాలని, బోగస్ సభ్యత్వాన్ని తొలగించటానికి ఇదొక్కటే మార్గమని శ్రీ సుబ్బారావు వివరించాడు.

నేడేచూడండి నేడేచూడండి

రోజు 3 ఆటలు

గమనిక :- గీత, నవరంగ్, మేనక, వెంకటాద్రి, సురేష్, సత్యం 70 ఎంఎం థియేటర్లలో 20 వ తేదీ వరకు రోజు 4 ఆటలు. సుదర్శన్ 35 ఎంఎం, థియేటర్లలో 21 వ తేదీ గురువారం వరకు రోజు 4 ఆటలు.

సుదర్శన్ 35mm ఎ/సి హైదరాబాద్ 11-15 2-30 6-00 9-00 | అంజలి సికింద్రాబాద్ రోజూ ఉదయం ఆటలు ఉ. 10-30 గం.లకు

షాలిమార్ ఎ/సి (కింగ్‌కోఠి) ఉ. 11-15 గం.లకు

కుమార్ 70mm ఎ/సి (కాచిగూడా) రోజు 2 ఆటలు ఉ. 10-30 గం. & 1-30 గం. | నవరంగ్ ఎ/సి (జాంబాగ్) 11-45 2-45 6-45 9-45

మీరా డీలక్స్ ఎ/సి (హైదరాబాద్) 2-00 6-00 9-00 | సత్యం 70mm (అమీర్‌పేట) 11-45 2-45 6-45 9-45

శోభన (బాలానగర్) 2-00 6-00 9-00 | రాధిక (కాప్రా) 2-30 6-30 9-30

మేనక (లాల్‌దర్వాజ) 11-00 2-00 6-00 9-00

సురేష్ 70mm ఎ/సి (సీతాఫల్‌మండి) 11-45 2-45 6-45 9-45 | వెంకటాద్రి (దిల్‌సుఖ్‌నగర్) 11-45 2-45 6-45 9-45

గీత ఎ/సి (రామచంద్రాపురం) 12-30 3-30 7-15 10-15

కాకతీయ 70mm (వరంగల్) | శ్రీదేవి (హనుమకొండ) | సుందర్ (ఖమ్మం)

నటరాజ్ (మిర్యాలగూడ) | రామా (మిర్యాలగూడ)

అన్నపూర్ణ (ఖమ్మం) | సునీల్ ఎ/సి (వరంగల్) (ఉదయం ఆటలు)

అడ్వాన్సుబుకింగ్ :- సుదర్శన్ 35 ఎంఎం లో రోజు ఉ. 11 గం.ల నుండి మ. 12 గం.ల వరకు & సా. 4 నుండి 5 గం.ల వరకున్నూ కుమార్ నందు ఉ. 11 గం.ల నుండి మ. 1 గం. మరియు సా. 4 గం.ల 5 గం.ల వరకు గలదు. — వైశాం: సురేష్ ఫిలింస్ డిస్ట్రిబ్యూటర్స్

ఇద్దరు భారతీయ మహిళలకు కెల్లాగ్ ఫెలోషిప్

"ఆరోగ్య పరిరక్షణ" అనే అంశంపై అధ్యయనం చేసి, దానిని అభివృద్ధి పరిచేందుకై ఇద్దరు భారతీయులకు ఈస్ట్ లాన్సింగ్‌లోని మిచిగాన్ యూనివర్సిటీ మూడేళ్ల "కెల్లాగ్ ఫెలోషిప్"లు ఇచ్చింది.

సామాజిక ఆస్పత్రులలో మరింత మెరుగైన ప్రాథమిక ఆరోగ్య పరిరక్షణను పెంపొందించేందుకై ఇండియన్ హాస్పిటల్ అసోసియేషన్ కార్యదర్శి కుమారి ప్రమీలఫేకి "గ్రాంటు" లభించింది. కాగా "ఫెలోషిప్" పొందిన రెండవ వ్యక్తి డాక్టర్ మీరాశివ తమ "గ్రాంటు"ను ఔషధాల సత్రమ వినియోగం అనే అంశంపై అధ్యయనానికి ఉపయోగిస్తాడు. ఆమె భారతీయ స్వచ్ఛంద ఆరోగ్య సంఘానికి చెందినవారు.

డబ్ల్యు. కె. కెల్లాగ్ ఫౌండేషన్ వారి 42 లక్షం డాలర్ల జాతీ గ్రాంటు వల్ల 18 దేశాలకు చెందిన 30 మంది 'ఆరోగ్య పరిరక్షణ' రంగ ప్రముఖులు ప్రయోజనం పొందుతున్నారు, వీరు అంతర్జాతీయ స్థాయి కార్యక్రమంలో సభ్యులుగా వుండి వ్యయ ప్రభావితమైన, సమీకృత సామాజిక ఆరోగ్య సేవల సమూలనను రూపొందించడం ద్వారా తమ అగ్రశ్రేణి నైపుణ్యాన్ని మరింతగా పురోగమింపజేసుకుంటారని ఆశిస్తున్నారు.

"ఫెలోషిప్స్"కు ఎంపికైన 21 మంది పురుషులు, 9మంది మహిళలు ప్రాథమిక ఆరోగ్యపరిరక్షణ,ఆరోగ్య సేవల నిర్వహణకు సంబంధించిన తమ ప్రాజెక్టుల నిర్వహణకై మూడేళ్ళ పాటు ఏడాదికి 25,000 డాలర్ల మేరకు 'గ్రాంటు' పొందుతారు. ఆరోగ్య విషయాలకు సంబంధించిన ప్రపంచ ప్రముఖులు, 'ఫెలో'లు పాల్గొనే ఒక అంతర్జాతీయ కార్యక్రమానికికూడా వీరు హాజరవుతారు.

ఫెలోషిప్ లక్ష్యాలు ప్రాతిపదికగా చేపికలు, ప్రదర్శనలు అభివృద్ధి పరచడం ద్వారా "ఫెలో"ం కార్యక్రమాలకు నూతన దృక్కోణం కల్పించేందుకు 'ఫెలో'లు పనిచేసే సంస్థల యాజమాన్యాలు ఏడాదికి 10,000 డాలర్లనుంచి 25,000 డాలర్ల వరకు గ్రాంటులు పొందడానికి అర్హులుగా వుంటారు.

'అంతర్జాతీయ స్థాయి ఆరోగ్య విషయాలకు సంబంధించినంత వరకు ఇటువంటిది ఇంతకుముందెన్నడూ జరగలేదు" అని ఈ "ఫెలోషిప్" కార్యక్రమం డైరెక్టరు, మిచిగాన్ స్టేట్ యూనివర్సిటీ "పామి పీ ప్రాక్టీస్" విభాగం నిర్వాహకురాలు రాయ్ జె. బెర్గర్ అన్నారు. 'ఫెలోలు తమ వ్యక్తిగత, సమిష్టి యత్నాల ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్య పరిరక్షణ వ్యాప్తనను, దాని ప్రాధాన్యతను మెరుగుపరిచడంపై గొప్ప ప్రభావాన్ని చూపుతారు' అని బెర్గర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. తమ పరిజ్ఞానాన్ని ఆరోగ్య సమస్యల వల్ల అవగాహనను విస్తృత పరుచుకోవడానికి, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడానికి ఈ కార్యక్రమం 'ఫెలో'లకు ఒక అవకాశం కల్పిస్తుందని కూడా బెర్గర్ చెప్పారు.

కెల్లాగ్ ఫౌండేషన్ బోర్డు అధ్యక్షులు డాక్టర్ రస్సెల్ జి మూడీ మాట్లాడుతూ ఆరోగ్య సేవలు వైద్య పరిరక్షణ అభివృద్ధికి ప్రపంచంలో పెక్కు దేశాలు ప్రాధాన్యమిస్తున్నాయని, మెరుగైన కొత్త ఎద్దతులను కనిపెట్టి, పరీక్షించి, అమలు జరిపితే అన్ని ప్రాంతాల ప్రజలు ప్రయోజనం పొందుతారని అన్నారు

'ప్రజలు తమకు తాము సహాయం చేసుకోవడంలో తోడ్పడేందుకు 1930 లో ఏర్పడిన కెల్లాగ్ ఫౌండేషన్ వ్యవసాయం, విద్య, ఆరోగ్య రంగాలలో వివిధ కార్యక్రమాలకై 84 కోట్ల 30 లక్షల డాలర్లకు పైగా అందజేసింది.

బట్టలు కుట్టించుకుని డబ్బులివ్వలేదు

జోగిపేట, ఆగస్టు 17:

మెదక్ జిల్లా జోగిపేటపంచాయితీసమితి పాఠశాలల విద్యార్థులకు శ్రీ. శిశు సంక్షేమ కాఖవారు దుస్తులు తయారు చేయించి, యింతవరకూ దుస్తులు తయారుచేసిన వారికి సొమ్ము చెల్లించలేదని అందోళన. జోగిపేట ఉపసర్పంచ్ శ్రీ ఎస్.పాపయ్య ఆరోపించారు.

శ్రీ. శిశు సంక్షేమ కాఖవాడు అందోళ గ్రామస్తులచే దుస్తులు కుట్టించి నెలగడిచినా సొమ్ము రాలేదని ఆయన ఒక ప్రకటనలో విమర్శించారు.

సమితిలోని శ్రీ. శిశు సంక్షేమ ఉద్యోగి రాజమణిని ప్రశ్నించగా "ఆ విషయం నాకు తెలియదు, ముఖ్యమంత్రిని అడగండి" అని సమాధానం ఇచ్చారని ఆయన తెలిపారు. సమితి అధికారుల పనితీరు, నిర్లక్ష్యంపట్ల ఆయన తీవ్ర నిరసన వెలిబుచ్చారు.

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన కోడిగ్రుడ్ల పంపిణీ పథకంలో కొందరు స్వార్థపరులు ప్రభుత్వాన్ని ప్రజలను దగాచేసి వేలాది రూపాయలు స్వాహా చేస్తున్నారని ఆయన ఆరోపించారు

సంబంధిత అధికారులపై తగిన చర్య తీసుకుని, దుస్తులు తయారు చేసిన వారికి వెంటనే సొమ్ము చెల్లించాలని, కోడిగ్రుడ్ల పంపిణీ పథకాన్ని సక్రమంగా అమలుచేయాలని శ్రీ పాపయ్య తన ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



28 మంది సీనియర్ పోలీసు సూపరింటెండెంట్లు, సెలక్షన్ గ్రేడ్ ఎస్. పిలు ముఖ్యమంత్రి శ్రీ రామారావును కలుసుకున్నప్పటి దృశ్యం. వీరు పోలీస్ అకాడమీలో సీనియర్ మేనేజ్‌మెంట్ శిక్షణపొందిన రెండవ బృందం సభ్యులు.

లాంచి ప్రమాదంలో 298 మంది రక్షణ

ఢాకా ఆగస్టు 17 :

బరీ గంగా నదిలో తల్లక్రిందులైన లాంచి నుండి యిద్దరిని తప్ప మిగిలిన 298 మందిని కాపాడారని మునిగిపోయిన లాంచిని బయటకు తీశారని అధికారులు తెలిపారు.

ఈ ప్రమాదంలో ఒక వృద్ధురాలు, ఒక శిశువు మరణించినట్లు అధికారులు నిర్ధారించారు. లాంచిలో ఎక్కువ కావటం వలన బయలుదేరగానే యీ లాంచి మునిగిపోవటం ప్రారంభించింది.



వాడవలసిన మోతాదులు	కి.గ్రా/ఎకరం
వరి	
మూల ఎరువు ఫ్యాక్టం ఫాస్ 20-20-0-15	100
టాప్‌డ్రెస్	34
పై ఎరువు ఫ్యాక్ యూరియా	44
లేక ఫ్యాక్ అమ్మోనియం సల్ఫేట్	100
చెరకు	
మూల ఎరువు ఫ్యాక్టం ఫాస్ 20-20-0-15	120
టాప్‌డ్రెస్	80
పై ఎరువు ఫ్యాక్ యూరియా	190
లేక ఫ్యాక్ అమ్మోనియం సల్ఫేట్	420
మిరప	
మూల ఎరువు ఫ్యాక్టం ఫాస్ 20-20-0-15	50
టాప్‌డ్రెస్	20
పై ఎరువు ఫ్యాక్ యూరియా	50
లేక ఫ్యాక్ అమ్మోనియం సల్ఫేట్	200
పత్తి	
మూల ఎరువు ఫ్యాక్టం ఫాస్ 20-20-0-15	80
టాప్‌డ్రెస్	28
పై ఎరువు ఫ్యాక్ యూరియా	40
లేక ఫ్యాక్ అమ్మోనియం సల్ఫేట్	80

FACT

ఆంధ్రప్రదేశ్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
(రాష్ట్ర ప్రభుత్వ సంస్థ) ఉద్యోగనగర్ 683-501 కేరళ.

ASP FACT 79/R2